RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి




ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :135 సోమవారం, సెప్టెంబర్ 01, 2025, పేజీలు -20 వెల :5/-

# బిసిల్లో అపోహలు సృష్టించే విధంగా మాట్లాడొద్దు



హైదరాబాద్: బలహీనవర్గాలకు అనుమానం కలిగేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దు అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మొత్తం వివరాలు సేకరించేందుకు బిసి కమిషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ పురపాలక చట్టం 2019 నిబంధనలపై చర్చపై సందర్భంగా పురపాలక, పంచాయితీరాజ్ చట్ట సవరణ బిల్లు ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభలో సిఎం మాట్లాడుతూ..బిసిల్లో అపోహలు సృష్టించే విధంగా బిఆర్ఎస్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ మాట్లాడుతున్నారని, బిఆర్ఎస్ గంగుల కమలాకర్ కు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలియజేశారు. బిసి బిల్లుపై గంగులకు సంపూర్ణ అవగాహన ఉందని భావిస్తున్నానని, వాళ్ల పార్టీ ఆదేశాలకు అనుగుణంగా గంగుల కమలాకర్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. బలహీనవర్గాలకు అనుమానం కలిగేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని రేవంత్ సూచించారు. బిసిల్లో అపోహలు సృష్టించే విధంగా గంగుల మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే ఆర్డినెన్స్ తీసుకొచ్చి గవర్నర్ కు పంపామని, గంగుల కమలాకర్ అభినందిస్తారని తనకు తెలుసు కానీ ఆయన వెనకున్న వాళ్లు ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ఆరునూరైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సూచించారని, బిసి కమిషన్ కు ఇచ్చిన జివొ అయినా డెడికేటెడ్ కమిషన్ కు ఇచ్చిన జివొ అయినా చిత్తశుద్ధి తో వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. ఐదుసార్లు ప్రధాని నరేంద్ర మోడికి లేఖ రాశానని, అపాయింట్ మెంట్ ఇవ్వలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు జంతర్ మంతర్ లో దీక్ష పెట్టామని, జంతర్ మంతర్ లో దీక్షకు దాదాపు వందమంది పార్లమెంటు సభ్యులు మద్దతు పలికారని అన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్లకు రాజ్యసభ లో ఉన్న బిఆర్ఎస్ ఎంపిలు ఏం మాట్లాడలేదని, బలహీన వర్గాల వైపు మాట్లాడుతున్న గంగుల కమలాకర్ కూడా ఏం మాట్లాడరని రేవంత్ దుయ్యబట్టారు.

## కెసిఆర్‌కు నిజాం కంటే శ్రీమంతుడు కావాలని దురాశ కలిగిందా?

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శాసనసభలో ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఉత్తమ్ ప్రసంగం తర్వాత బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఈ అంశంపై మాట్లాడారు. ప్రభుత్వం అన్ని అబద్ధాలు ప్రచారం చేస్తోందని హరీశ్ మండిపడ్డారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై ప్రసంగించారు. 2015 మార్చిలో కేంద్రమంత్రి ఉమాభారతి రాష్ట్రానికి లేఖ రాశారని.. హైడ్రాలజీ క్లియరెన్స్ ఉందని.. 205 టిఎంసిలు అందుబాటు ఉందని లేఖలో పేర్కొన్నారని సిఎం తెలిపారు."ప్రాణహిత-చేవెళ్ల కట్టుకోవచ్చని 2015లోనే ఉమాభారతి లేఖ రాశారు. దురాశ, దోపిడీతో మళ్లీ విచారణ చేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం కోరింది. మొత్తం వ్యవస్థలను హరీశ్ రావు తప్పుదోవ పట్టించారని కమిషన్ చెప్పింది. తప్పుడు సమాచారాన్ని పదేపదే హరీశ్‌రావు

→ 2లో

# రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది



హైదరాబాద్: భారత ప్రధాని నరేంద్ర మోడి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిసైడ్ చేస్తే బిసి రిజర్వేషన్ల బిల్లు పాస్ అవుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఇక్కడ ఎంత మొత్తుకున్నా ఏం కాదని అన్నారు. బిసి రిజర్వేషన్లపై కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిసి రిజర్వేషన్లపై సిఎం రేవంత్ రెడ్డి నాలుగు సార్లు మాట మార్చారని మండిపడ్డారు. మార్చిలో బిల్లుకు, ఈ బిల్లుకు తేడా ఏంటో చెప్పాలని నిలదీశారు. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్ లో ఉందని తెలియజేశారు. 52 సార్లు ఢిల్లీకి పోయిన సిఎం ఏం చేశారు? అని రేవంత్ ఎందుకు మోడీని కలవలేదని ప్రశ్నించారు. మోడి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, బిసి రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్ష చేయాలని కెటిఆర్ పేర్కొన్నారు.

## బిసి బిల్లులకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుంది

వివరాలు2లో



మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి, పొన్నం

# రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేత

- ♦స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేస్తున్న పంచాయతీరాజ్ చట్టం 2018
- ♦సెక్షన్ 285(ఏ) సవరణ
- ♦ఇందుకోసం అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు
- ♦స్థానిక సమరంలో బిసిలకు 42శాతం కోటా
- ♦విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలకు రిజర్వేషన్ల పెంపు వర్తింపు
- ♦పల్లె పోరుకు సిద్ధం.. ఎన్నికల సంఘానికి లేఖ
- ♦భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రహదారులకు కేంద్రం నుంచి ఆర్థిక సహాయం
- ♦మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇన్‌ఛార్జిల నియామకం
- ♦నేడు అసెంబ్లీకి రిజర్వేషన్ బిల్లు

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయ్యింది. స్థానిక ఎన్నికల నిర్వహణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు సెప్టెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయనుంది. ఈ నేపథ్యంలోనే రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని కేబినెట్ నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285(ఏ) సవరణకు కేబినెట్ ఆమో దం తె లిపింది. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తె చ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ త ర్వాత ప్రత్యేక జీఓ తీసుకొచ్చి కులగణన ఆధారం గా తెలంగాణలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అదేవిధంగా విద్య, ఉపాధి, ఉద్యోగం, స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రత్యేక జీఓ తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయించింది. సిఎం రేవంత్ అధ్యక్షతన తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగిన కేబినెట్ భేటీలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు ఇటీవల వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపై కేబినెట్‌లో చర్చించారు. పంటలు, రోడ్లు ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికసాయం కోరుతూ కేబినెట్ తీర్మా నం చేసింది. గోశాలల పాలసీ విధి, విధానాలపై కేబినెట్‌లో చర్చించడంతో పాటు గోశాలలకు సం బంధించి బోర్డును కూడా ఏర్పాటు చేయాలని కేబినెట్ తీర్మానించింది. దీంతోపాటు మత్స్య సహకా ర సంఘాలకు పర్సనల్ ఇన్‌చార్జీలను నియమించడంతో పాటు నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

- మిగతా2లో

## 14 ఏళ్ల తర్వాత ఆగస్టులోనే అత్యధిక వర్షపాతం

పంజాబ్‌లో దశాబ్దాల తర్వాత వరదలు

వాయవ్య భారతంలో హవా

దేశవ్యాప్తంగా వర్షాల స్థితి

మీకు ఇప్పటివరకు దేశంలో కురిసిన భారీ వర్షాల రికార్డ్ గురించి తెలుసా? ఆగస్టు నెలలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వర్షాలు కురిశాయి. ముఖ్యంగా వాయవ్య భారతదేశంలో 2001 తర్వాత ఇంత భారీ వర్షపాతం నమోదు కావడం ఇదే మొదటిసారి. భారత వాతావరణ శాఖ చెప్పిన డేటా ప్రకారం, ఈ ఆగస్టులో 265 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 34.5% ఎక్కువ. అంటే, గత 14 ఏళ్లలో ఆగస్టు నెలలో ఇదే అత్యధిక వర్షపాతం . 1901 నుంచి ఈ లెక్కలను చూస్తే, ఇది 13వ అత్యధిక వర్షపాతం కావడం విశేషం.

- మిగతా2లో




## చైనా అధ్యక్షుడుకు ప్రధాని మోదీ ఆహ్వానం

టియాంజిన్(చైనా), ఆగస్టు 31: చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను భారత్‌కు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానించారు. 2026లో జరుగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి రావాలని జిన్‌పింగ్‌ను మన ప్రధాని కోరారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను భారతదేశాన్ని సందర్శించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానించారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇవాళ (ఆదివారం) ఒక ప్రకటనలో తెలిపింది. ఇవాళ టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిన్‌పింగ్, మోదీ మధ్య సమావేశం తర్వాత మన ప్రధాని ఆహ్వానం పలికారని ఎంఈఏ పేర్కొంది.

- మిగతా2లో



## అసెంబ్లీలో పొన్నం vs గంగుల

-బీసీలపై మంత్రి పొన్నంకు అవగాహన లేదన్న బిఆర్ఎస్ సభ్యుడు గంగుల

-ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటన్న మంత్రి పొన్నం

-సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య వాగ్వాదం

హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ సమావేశాల రెండో రోజు ఆదివారం పురపాలక చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బీసీలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అవగాహన బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ అవగాహన లేదని వ్యాఖ్యానించడంతో సభలో ఒక్కసారిగా మంత్రులు, సభ్యులు తీవ్రంగా స్పందించారు.ద

- మిగతా2లో

## లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ముందుకు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. "కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్లు ఖర్చు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ దెబ్బతింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయి. రూ.21 వేల కోట్లతో కట్టినవన్నీ 20 నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. ప్రాణహిత-చేవెళ్లకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు.ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హెూదా ఇవ్వాలని గతంలో మూడు లేఖలు రాశారు.

→ 2లో

## దేవాదుల ఎత్తిపోతల వరంగల్ జిల్లా వరప్రదాయిని



హైదరాబాద్:దేవాదుల ఎత్తిపోతల ఉమ్మడి వరంగల్ జిల్లాకి వరప్రదాయిని అని స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. దేవాదుల ఎత్తిపోతలతో సుమారు ఆరు లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తుందన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఎప్పుడో పూర్తి కావాలని, గత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వలన పనులు పూర్తికాలేదని తెలిపారు.

2లో

## భద్రాద్రి కొత్తగూడెంకు ప్రమాద హెచ్చరిక జారీ






## శిక్షలు తప్పించుకోడానికి హరీష్ రావు డ్రామాలు మంత్రి కోమటిరెడ్డి కౌంటర్

హైదరాబాద్, ఆగస్టు31,: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో శిక్ష తప్పించుకోవాలని మాజీ మంత్రి హరీష్‌రావు చూస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. బ్యారేజీల గురించి సభలో హరీష్‌రావు మాట్లాడాలని సూచించారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై ఇవాళ(ఆదివారం) తెలంగాణ అసెంబ్లీలో లఘుచర్చలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. కమీషన్ల కోసమే కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం కట్టిందని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడ కట్టాలో.. ఎలా కట్టాలో వారికి తెలీదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం హడావుడిగా కట్టింది కాబట్టే కూలిపోయిందని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని.. ఆమె కాళ్లు మొక్కి కేసీఆర్ వచ్చారని గుర్తుచేశారు. గతంలో అసెంబ్లీలో సోనియా వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ చెప్పారని తెలిపారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## శిక్షలు తప్పించుకోడానికి హరీష్ రావు డ్రామాలు..

-మొదటి పేజీ తరువాయి : ప్రధాన ప్రతిపక్షనేత సభకు రాకుండా ప్రజలను అవమానిస్తున్నారని ఫైర్ అయ్యారు. మేడిగడ్డ బ్యారేజ్ కూలడానికి తామే కారణమని అసెంబ్లీకి వచ్చి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని హితవు పలికారు. బీసీ రిజర్వేషన్లపై, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరుగుతుంటే కేసీఆర్ సభకు ఎందుకు రారని ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్‌రావు కోర్టు కేసుల గురించి సభలో మాట్లాడటం సరికాదని చెప్పుకొచ్చారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడ్డ దానిపై అసెంబ్లీలో చర్చ జరుగుతోందని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ సబ్జెక్ట్‌పై హరీష్‌రావు మాట్లాడాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి కేసీఆర్ వచ్చి ఉంటే మరో లక్ష కోట్లు దోచుకునేవారని ఆక్షేపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు తప్పుచేశారు కాబట్టే హరీష్‌రావు ఇవన్నీ మాట్లాడుతున్నారని.. మాది తప్పయిందని ఒప్పుకోవాలని హితవు పలికారు. కేసీఆర్‌కు ఎదురుచెప్పే ధైర్యం ఎవరికీ లేకపోవడంతో ఇలా జరిగిందని చెప్పాలని అన్నారు. రేపు కాళేశ్వరంలోని మూడు బ్యారేజీలు కూలితే ఏం చేయాలని నిలదీశారు. కోర్టు కేసుల గురించి అయితే తర్వాత మాట్లాడదామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. పీసీ ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ కమిషన్ అంటారా..?: మంత్రి శ్రీధర్ బాబు మాజీ మంత్రి హరీష్‌రావు సభ సమయాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ఎన్ని గంటలైనా మాట్లాడే, సభను నడిపే శక్తి యుక్తి తమకూ ఉందని ఉద్ఘాటించారు. హరీష్‌రావు వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై సబ్జెక్ట్ ఉంటే మాట్లాడొచ్చని.. లేదంటే తమ వాళ్లు మాట్లాడతారని హితవు పలికారు. టెక్నికల్ అంశాలపై కోర్టుకు వెళ్లారని.. దాన్ని కోర్టు తేలుస్తుందని తెలిపారు. 1952 కమిషన్ ఎంక్వైరీ యాక్ట్ ప్రకారం తాము కాళేశ్వరంపై కమిషన్ వేశామని వెల్లడించారు. ఏఐసీసీ సీనియర్ సభ్యులే ప్రస్తుతం మీ కేసు వాదిస్తున్నారని.. అది వారి వృత్తి అని గుర్తుచేశారు. అలాంటిది పీసీ ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ కమిషన్ అంటారా? అని ఫైర్ అయ్యారు. తాము ప్రజాస్వామికంగా ముందుకు వెళుతున్నామని నొక్కిచెప్పారు. తాము కక్ష సాధింపు చేయాలి అనుకుంటే అధికారంలోకి వచ్చిన వెంటనే మొదలయ్యేవని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెంకు ప్రమాద హెచ్చరిక జారీ..

-మొదటి పేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వర్షాలకు వాగులు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు గోదావరి, మూసి నదులు ఉగ్రరూపం దాల్చాయి. నదులకు ఇంకా వరద ప్రవాహం తీవ్రంగా కొనసాగుతోంది. కాగా, రాష్ట్రానికి ఇంకా వర్ష సూచన ఉండటంతో.. పలు జిల్లాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అటవీ ప్రాంతాల ప్రజలు కాలువలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. భద్రాచలం వద్ద గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా పెరుగుతున్న కారణంగా రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అయితే.. 43 అడుగుల నీటిమట్టం వద్ద మొదటి హెచ్చరిక జారీ చేయగా.. ఇప్పుడు నీటిమట్టం 48 అడుగులకు చేరుకోవడంతో రెండవ హెచ్చరిక ప్రకటించారు. దీంతో జిల్లా యంత్రాంగం అలర్ట్ అయ్యింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## దేవాదుల ఎత్తిపోతల వరంగల్ జిల్లా వరప్రదాయిని

-మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దేవాదుల ఎత్తిపోతల ఉమ్మడి వరంగల్ జిల్లాకి వరప్రదాయిని అని స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. దేవాదుల ఎత్తిపోతలతో సుమారు ఆరు లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తుందన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఎప్పుడో పూర్తి కావాలని, గత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వలన పనులు పూర్తికాలేదని తెలిపారు. దేవాదుల కింద ఉన్న ప్రధాన పంట కాలువలు పూర్తి కాకపోవడం వల్ల చివరి భూములకు సాగు నీరు అందించలేకపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇచ్చిన ప్రాధాన్యత ఏ ప్రాజెక్టుకు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని దేవాదుల ఎత్తిపోతుల పథకానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. స్టేషన్ ఘనపూర్ నుంచి నవాబ్ పేట్ వరకు ప్రధాన కాలువతో పాటు ఉప కాలువల లైనింగ్ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 140 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. దేవాదుల మూడవ దశ, ప్యాకేజ్ ఆరు పనులు అర్ధాంతరంగా గత ప్రభుత్వం ఆపివేసిందని దీంతో పలు గ్రామాల్లో సాగునీరుకు ఇబ్బందులు ఎరైయ్యాయన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం, రూ.1,010 కోట్ల రూపాయలు పనుల కోసం కేటాయించిందని ఆయన తెలిపారు. ఎత్తైన ప్రదేశాలకు నీరు అందడంలేదని, గత ప్రభుత్వం రూ. 104 కోట్లు కేటాయించినా పనులు జరగలేదని, ఇప్పుడు ప్రభుత్వం వీటికి ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. దేవాదుల వాటి అనుబంధ కాలువల పనులు పూర్తి చేయటానికి ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## 18 అడుగులు పెరిగిన మొక్క జొన్న మొక్క

నాగర్ కర్నూలు, ఆగస్టు 29:




సాధారణంగా మొక్క జొన్న మొక్క అయిదారడుగులు మాత్రమే పెరుగుతుంది. కానీ ఈ జొన్న మొక్క మాత్రం 18 అడుగులు ఎత్తు పెరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లోని చుక్కాయిపల్లి కాలనీలో రిటైర్డ్ టీచర్ రాజేందర్ ఇంటి ఆవరణలో ఈ మొక్క జొన్న మొక్క పెరిగింది. ఆయన ఇంటి ఆవరణలో రెండు నెలల క్రితం మొక్క జొన్నలను చెరిగారు. ఆ సమయంలో మొక్క జొన్న గింజలు కింద పడి.. ఇలా మొక్క జొన్న మొక్క మొలకెత్తిందని తెలిపారు. మామూలుగా పంట పొలాలలో ఇంత పెద్దగా మొక్క జొన్న మొక్క పెరగడం చూడలేదని చెప్పారు. ఇప్పటికే ఈ మొక్క 18 అడుగులు పెరిగిందని.. ఇది ఇంకా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ మొక్క జొన్న మొక్క 18 అడుగులు పెరగడంపై కొల్లాపూర్ వ్యవసాయ అధికారి హుస్సేనయ్య స్పందించారు. సారవంతమైన మట్టితో పాటు ఈ మొక్క ఒంటరిగా ఉండడం కూడా ఒక కారణమని తెలిపారు. అంతేకాకుండా.. భూమిలోని పోషకాలు పుష్కలంగా తీసుకోవడంతో ఇంతలా పెరిగిందన్నారు. ఈ మొక్క మరింత పెరగవచ్చునని ఆయన తెలిపారు.

# కెసిఆర్‌కు నిజాం కంటే శ్రీమంతుడు కావాలని దురాశ కలిగిందా?

-మొదటిపేజీ తరువాయిమహారాష్ట్రతో జరిగిన చర్చ ప్రాజెక్టు ఎత్తు గురించే అని సిఎం స్పష్టం చేశారు. "ముంపు ప్రాంతం తగ్గుతుందనే ఎత్తు తగ్గించుకోవాలని మహారాష్ట్ర కోరింది. మేడిగడ్డ వద్దే కట్టాలని అప్పటికే కెసిఆర్, హరీశ్‌రావు నిర్ణయం తీసుకున్నారు. 2005లోనే ప్రాణహిత–చేవెళ్లను తుమ్మిడిహట్టి వద్ద కట్టాలని బిఆర్ఎస్ నేతలు కోరారు. కెసిఆర్‌కు నిజాం కంటే శ్రీమంతుడు కావాలనే దురాశా కలిగిందా? మేడిగడ్డ వద్దే ప్రాజెక్టు కట్టాలని సిఎం చెప్పారని కమిటీ సభ్యులు చెప్పారు. మీరు నియమించుకున్న ఇంజినీర్లు కూడా మేడిగడ్డ వద్ద కట్టవద్దన్నారు. రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ ఇచ్చిన నివేదికను కావాలనే తొక్కిపెట్టారు. అన్ని అంశాలను చీఫ్ ఇంజినీర్ హరిరామ్ స్పష్టంగా చెప్పారు" అని సిఎం పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చి రూ.లక్ష కోట్లు దోపిడి చేశారని సిఎం అన్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టుపై సిడబ్ల్యూసి రాష్ట్రానికి అనేక లేఖలు రాసింది. ప్రతిపాదిత ప్రాజెక్టును మరోసారి చెక్ చేయాలని సిడబ్ల్యూసి చెప్పింది. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు వద్దని సిడబ్ల్యూసి చెప్పినా మరి ఎందుకు కట్టారు?" అని సిఎం గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# బిసి బిల్లులకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుంది

హైదరాబాద్ : పంచాయితీరాజ్ చట్ట సవరణ బిల్లును బిఆర్ఎస్ స్వాగతిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. బిఆర్ఎస్ కు ఇప్పుడు మూడు ప్రొటో కాల్ పొజిషన్లు ఉన్నాయని అన్నారు. తెలంగాణ పురపాలక చట్టం 2019 నిబంధనలపై చర్చపై సందర్భంగా పురపాలక, పంచాయితీరాజ్ చట్ట సవరణ బిల్లును శాసన సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా శాసనసభలో కెటిఆర్ మాట్లాడుతూ.. బిసి బిల్లులకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని, బిసిల కోసం గతంలో మాజీ సిఎం కెసిఆర్ అనేక పోరాటాలు చేశారని తెలియజేశారు. ఒబిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని కెసిఆర్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ను కోరారని, తెలంగాణ మొట్టమొదటి స్పీకర్ గా బలహీనవర్గాల బిడ్డ మధుసూదనాచారిని నియమించామని అన్నారు. తెలంగాణ మొట్టమొదటి మండలి ఛైర్మన్ గా బలహీనవర్గాలకు చెందిన స్వామిగౌడ్ ను నియమించామని కెటిఆర్ పేర్కొన్నారు. అడ్వకేట్ జనరల్ కూడా బిసిలను బిఆర్ఎస్ నియమించిందని, బలహీనవర్గాలకు చెందిన బిఎస్ ప్రసాద్ ను అడ్వేకేట్ జనరల్ గా కెసిఆర్ నియమించారని చెప్పారు. 2021 జనగణనతో పాటు కులగణన చేయాలని బిఆర్ఎస్ కోరిందని, కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కంటే ముందే మాట్లాడింది కెసిఆర్ ప్రభుత్వమేనని కెటిఆర్ అన్నారు. అసెంబ్లీ, మండలి, పార్లమెంటులో ఒబిసి రిజర్వేషన్లు తీసుకరావాలని అప్పట్లోనే తీర్మానించామని, రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ వేస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2010 లో తీర్పు ఇచ్చిందని కెటిఆర్ స్పష్టం చేశారు.

# రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేత

-మొదటిపేజీ తరువాయి అమీర్‌అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్‌కు అవకాశం అంతేకాకుండా మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను కేబినెట్ ఖరారు చేసింది. ఈ సారి అమీర్‌అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్‌కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో బిసి రిజర్వేషన్ బిల్లు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు మరో నెల రోజుల్లో జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కు పంపింది. ప్రస్తుతం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉంది. ముస్లిం కోటా పేరుతో బిజెపి బిల్లును అడ్డుకుంటుండడంతో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. స్థానిక ఎన్నికలకు ఈసీ రెడీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసింది. ప్రభుత్వం నుంచి అందిన సంకేతాలతో గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ జాబితాల సవరణ, తుది జాబితా ప్రచురణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నోటిఫికేషన్ జారీ చేశారు. సెప్టెంబర్ 17వ తేదీకి సుప్రీంకోర్టు విచారణ వాయిదా ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ గతంలో బిఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ (సిఏ) దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్‌గా కోదండరాం, ఆమీర్‌అలీఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13వ తేదీన స్టే విధించింది. 2024 ఆగస్టు 14వ తేదీన తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యా నించింది. అయితే, ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. ఈ క్రమంలోనే మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను తెలంగాణ కేబినెట్ సిఫారసు చేయడంతో పాటు ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈసారి అమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్‌కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది.

## 14 ఏళ్ల తర్వాత ఆగస్టులోనే అత్యధిక వర్షపాతం..ఈ ప్రాంతాల్లో భారీగా నమోదు..

-మొదటిపేజీ తరువాయి

**వాయవ్య భారతంలో హవా** ఈ సీజన్‌లో జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలూ వాయవ్య భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి. జూన్‌లో 111 మి.మీ వర్షం (42% ఎక్కువ), జూలైలో 237.4 మి.మీ (13% ఎక్కువ) నమోదైంది. ఇక ఆగస్టులో 265 మి.మీతో సాధారణం 197.1 మి.మీ కంటే చాలా ఎక్కువ. మొత్తంగా జూన్ 1 నుంచి ఆగస్టు 31 వరకు 614.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం 484.9 మి.మీ కంటే 27% ఎక్కువ. ఈ భారీ వర్షాలకు కారణం? యాక్టివ్ మాన్సూన్ పరిస్థితులు వర్షాలను మరింత పెంచాయని చెబుతోంది.

**పంజాబ్‌లో దశాబ్దాల తర్వాత వరదలు** ఈ భారీ వర్షాలు ఓవైపు ప్రకృతి అందాలను తెచ్చినా, మరోవైపు మాత్రం కొన్ని ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించాయి. పంజాబ్‌లో దశాబ్దాల తర్వాత ఇంత భారీ వరదలు వచ్చాయి. నదులు ఉప్పొంగి, కాలువలు పొంగిపొర్లడంతో వేల హెక్టార్ల వ్యవసాయ భూములు నీట మునిగాయి. లక్షలాది మంది స్థానికులు నిరాశ్రయులయ్యారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కశ్మీర్‌లో కూడా క్లౌడ్‌బర్స్టులు ఫ్లాష్ ఫ్లడ్స్ కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ఈ విపత్తులు ఆ ప్రాంతాల్లో జనజీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. దక్షిణ భారతంలోనూ ఇక దక్షిణ భారతదేశం విషయానికొస్తే ఆగస్టులో 250.6 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 31% ఎక్కువ. 2001 నుంచి ఇది మూడో అత్యధిక వర్షపాతం. 1901 నుంచి ఎనిమిదో అత్యధికం. జూన్ నుంచి ఆగస్టు వరకు మొత్తం 607.7 మి.మీ వర్షం కురిసింది. ఇది సాధారణం 556.2 మి.మీ కంటే 9.3% ఎక్కువ. దక్షిణాదిలో కూడా వర్షాలు బాగానే కురిశాయి. కానీ వాయవ్య భారతదేశంతో పోలిస్తే విపత్తులు తక్కువ.

# చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ప్రధాని మోదీ ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి: భారత్ – చైనా అభివృద్ధి భాగస్వాములని, ప్రత్యర్థులు కాదని, వారి మధ్య ఉన్న విభేదాలు వివాదాలుగా మారకూడదని ప్రధాని మోదీ, జిన్‌పింగ్ పునరుద్ఘాటించారని కూడా ఎంఈఏ వెల్లడించింది. భారత, చైనా దేశాల మధ్య స్థిరమైన సంబంధం ఉండాలని ఇరువురు నేతలు నొక్కిచెప్పారని విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. రెండు దేశాల అభివృద్ధి ప్రపంచానికి అవసరమని నొక్కి చెప్పింది. గతేడాది తూర్పు లడఖ్ నుంచి దళాలను విజయవంతంగా ఉపసంహరించుకోవడంతో ఇద్దరు నాయకులు సంతృప్తి చెందారని పేర్కొంది. భారత్, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రత్యక్ష విమానాలు, కైలాష్ మానసరోవర్ యాత్రను తిరిగి ప్రారంభించడం చాలా కీలకమని ఇద్దరు నాయకులు అభిప్రాయపడ్డారు. భారత–చైనా సంబంధాన్ని మూడో దేశం దృష్టితో చూడకూడదని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చైనాకు స్పష్టం చేశారు.

# బీసీ రిజర్వేషన్లు.. అసెంబ్లీలో పొన్నం vs గంగుల

-మొదటిపేజీ తరువాయి:

ఈ సందర్భంగా జరిగిన చర్చలో మున్సిపల్ పరిధిలో ఉన్న స్థానిక సంస్థలన్నింటిలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తాము గట్టిగా సంకల్పించామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని గత ప్రభుత్వం చేయలేని పని తమ ప్రభుత్వం చేసిందని పొన్నం స్పష్టం చేశారు. అనంతరం జోక్యం చేసుకున్న గంగుల మాట్లాడుతూ బీసీలపై పొన్నం ప్రభాకర్‌కు వాస్తవం తెలీదని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర వివరణ ఇస్తే బాగుంటుందని కోరారు. ఈ దశలో గంగుల వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుబడుతూ బీసీల్లో అనుమానాలు కలిగేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని కోరారు. కేసీఆర్ కుటుంబం ఎవరినీ కలవని కుటుంబమని విమర్శించారు.

**బీసీ బిల్లును స్వాగతిస్తున్నాం..**

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బీసీ బిల్లును తాను సంపూర్ణంగా స్వాగతిస్తున్నానని, అయితే శాస్త్రీయ పద్ధతిలో చేయాలని మాత్రమే కోరుతున్నామని బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ వ్యాఖ్యనించారు. వెనుకబడిన కులాలను మోసం చేయవద్దని ఆనాడే చెప్పామని, తమ సూచనలు పరిగణనలోకి తీసుకుంటే ఎలాంటి చిక్కులు ఉండవని చెప్పామన్నారు. జీవో ఇవ్వకుండా గడచిన 22 నెలలు ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. సుమారు ఆరు కమిటీలు వేశారని, 2024 మార్చిలో బీసీ కమిషన్ ద్వారా జీవో తీసుకొచ్చారని చెబుతూ తదనంతరం బీసీ కమిషన్ మాయమైందని గంగుల అన్నారు. తర్వాత జీవో నెం.18 తీసుకొచ్చారని, ప్లానింగ్ డిపార్టుమెంట్ ద్వారా సర్వే చేస్తామన్నారని గుర్తు చేశారు. అనంతరం కలుగజేసుకున్న మంత్రి పొన్నం గంగుల కామెంట్లకు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. తనకు ఏమీ తెలీదని అనటం బిఆర్ఎస్ సభ్యుడు గంగుల అవివేకమని అన్నారు. ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటని పేర్కొన్నారు. గంగుల తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకుని గంగుల కామెంట్లను వెనక్కి తీసుకోవాలని కోరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా జోక్యం చేసుకుని సీనియర్ సభ్యుడిగా మంత్రిని ఆ విధంగా మాట్లాడడం సరికాదని, మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తప్పుపట్టారని అన్నారు. వెంటనే మీరు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నట్లు చెప్పాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభ్యుడు గంగుల ప్రభాకర్‌ను ఉద్దేశించి అన్నారు. ఇందుకు గంగుల స్పందిస్తూ తాను తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేయాలని కోరుతున్నానని అన్నారు. బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఇలాగే జివోలు ఇవ్వడం వల్ల రిజర్వేషన్ల అంశం న్యాయపరంగా నిలువ లేదని, అందుకే పార్లమెంటులో బిల్లు ఆమోదించి తద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రిజర్వేషన్లు అమలు చేయడానికి సంపూర్ణంగా వీలుంటుందని తెలిపారు. ఇదే విషయం చెప్పాను తప్ప తాను గానీ, తమ పార్టీ గానీ బిసి రిజర్వేషన్లను వ్యతిరేకించడం లేదని, అందరికన్నా తానే ఎక్కువగా సంతోషిస్తానని చెప్పారు. దీంతో సభలో కాసేపు వాగ్వాదం అనంతరం ఈ అంశంపై చర్చ ముగించారు.

# లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు

-మొదటిపేజీ తరువాయి:

ప్రాణహిత–చేవెళ్లకు తొలుత రూ.11,600 కోట్లు కావాలని కమిటీ చెప్పింది" అని అన్నారు. అయితే ప్రాణహిత–చేవెళ్ల డిజైన్లను అప్పటి సిఎం కెసిఆర్ మార్చారని కమిటీ చెప్పిందని ఉత్తమ్ పేర్కొన్నారు. "మేడిగడ్డలో బ్యారేజ్ నిర్మించవద్దని నిపుణుల కమిటీ స్పష్టంగా చెప్పింది. మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారు. వ్యాప్కోస్ డిపిఆర్ ఇవ్వకముందే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జివో ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణ ఖర్చులను భారీగా పెంచేశారు. బ్యారేజ్‌లకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారింది. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు రూ.38 వేల కోట్లతో పూర్తవ్వాల్సి ఉంది. దాన్ని రూ.లక్షా 47 వేల కోట్లకు పెంచారు" అని ఉత్తమ్ వివరించారు. 2019 నుంచి 2023 వరకు లిఫ్ట్ చేసినవి 162 టిఎంసిలు మాత్రమే అని ఉత్తమ్ తెలిపారు. "కాళేశ్వరం నుంచి ఏడాదికి 20.2 టిఎంసిలు మాత్రమే లిఫ్ట్ చేశారు. 34 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు నీరు ఇస్తామని చెప్పారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు. స్వాతంత్ర్యం వచ్చాక ఇలాంటి విపత్తు ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగినప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఎన్‌డిఎస్‌ఎఫ్‌పై బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బిల్లు తెచ్చినప్పుడు బిఆర్ఎస్ మద్దతిచ్చింది. డ్యామ్‌కు, బ్యారేజ్‌కు తేడా లేకుండా పనులు చేశారని ఎన్‌డిఎస్ఎ నివేదికలో ఉంది. మేడిగడ్డలో పూర్తి నీరు నిల్వ చేసి కూలిపోయేందుకు కారణమయ్యారు" అని ఉత్తమ్ అన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భారీగా నిషేధిత గడ్డి మందు పట్టి వేత

**వాంకిడి, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలో సంఖ్య 363 జాతీయ రహదారి గుండా అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గడ్డి మందును శనివారం రాత్రి వాంకిడి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సమయ స్ఫూర్తి తో పట్టుకున్నారు. ఎస్సై దుర్గం మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రభుత్వ నిషేధిత గడ్డి మందు మహారాష్ట్ర నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద



వాహనాలు తనిఖీ నిర్వహించారు. మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ వైపు అనుమానాస్పదంగా వస్తున్న కారును ఆపి సోదాలు చేయగా ప్రభుత్వం నిషేధిత 243 లీటర్ల తో పాటు 120 కిలోల పొడి గడ్డి మందు లభ్యమైంది. పట్టుబడ్డ గడ్డి మందు విలువ సుమారు రూ.1 లక్ష 48 వేల పై ఉంటుందని అంచనా వేశారు. ఈ క్రమంలో పోలీసులు వాహనాన్ని సీజ్ చేసి,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించి, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మాజీ కౌన్సిలర్ భీమ శ్రీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

**-బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,వనమా రాఘవేంద్రరావు**

**కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 31 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. మాజీ కౌన్సిలర్ భీమ శ్రీధర్ జన్మదిన సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ వనమా రాఘవ



వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, అంబుల వేణు, అడ్వకేట్ సాదిక్ పాషా,బొమ్మిడి రమాకాంత్, బంధుగుల శ్రీధర్, బీ శీను, శివ ,తలుగు అశోక్, హైమత్, కరాటే శీను, నాగబాబు, దూదల కిరణ్, జావిద్, పిల్లి కుమార్, ఇర్ఫాన్, అమరేందర్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాలను సందర్శించిన: జంపన ప్రతాప్

**-రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంను సందర్శించి: రాఘవ రెడ్డి**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్31తెలంగాణ పత్రిక :**

గణేష్ నవరాత్రుల సందర్భంగా న్యూ బోయినపల్లి లోని వాయునగర్.చిన్నతోకట్ట, సంజీవయ్యనగర్ వీకర్ సెక్షన్,బాపూజీనగర్, స్వరాజనగర్,సీతారాంపురం బస్తీల్లో నెలకొని ఉన్న విగ్నేశ్వర మండపాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై



విగ్నేశ్వరుడికి పూజలు చేసారు.అదేవిధంగా రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం ను పలువురు సందర్శించి ఏకాదంతుడికి పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో



రాఘవ రెడ్డి,మోహన్ కుమార్, చంద్రమౌళి,శ్రీనివాస్ రెడ్డి,రవీందర్,ప్రవీణ్,పండారి,పవన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీజేపీ నాయకులు

**కూకట్‌పల్లి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)**

ప్రధానమంత్రి నరేంద్రమోడీపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ కూకట్‌పల్లిలో బీజేపీ నాయకులు ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వివేకానందనగర్ 122 డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కొరదాల నరేష్ పాల్గొని మాట్లాడుతూ, బీహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు దేశ ప్రధాని నరేంద్రమోడీ తల్లిని వినలేనటువంటి అసభ్య పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది కేవలం



ప్రధానమంత్రిని అవమానించడం మాత్రమే కాదని దేశంలోని మాతృమూర్తుల పట్ల కాంగ్రెస్ నాయకుల వైఖరి మార్చుకుంటే మంచిదన్నారు. రాహుల్ గాంధీ తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకై విశ్వగురు, ప్రధాని నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని నరేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రావు, భాస్కర్ గౌడ్, గోపాలరావు, మనోజ్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు రేపన్ రాజు, వేణు, నాగేందర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, లలితరెడ్డి, సి.మమత, రవీందర్, కనకయ్య, లక్ష్మణ్, మనోజ్, రాజు ముదిరాజ్, దేవా, బంటి, వరుణ్, శివకుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కారిడార్ ఏర్పాటు చేయాలి

**-చదువుకున్న యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.**

**తెలంగాణ పత్రిక(బోయినిపల్లి, ఆగస్టు,31)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత మిడ్ మానేరు ప్రాజెక్టు వల్ల ఇక్కడున్న దాదాపు మెజార్టీ గ్రామాలు భూములతో పాటు తమ సర్వస్వాన్ని కోల్పోయి పూర్తిగా ఉపాధి లేకుండా మిగిలిపోయారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ ఎక్కడ కూడా ఆచరణలో కనబడలేదు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ మేం ప్రభుత్వంలోకి వస్తే ముంపు గ్రామాల ప్రజలకు



కారిడార్ ఏర్పాటు చేసి ఇక్కడున్న వారికి ఉపాధి, అలాగే చదువుకున్న యువతీ, యువకులకు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావడానికి సమయం ఆసన్నమైంది. ఇప్పటి కూడా పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. ముప్పు గ్రామాల ప్రజలు పూర్తిస్థాయిలో పని దొరకకపోవడం వల్ల తీవ్రంగా ఆర్థిక పరంగా సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కాలయాపన చేయకుండా ఇచ్చిన హామీని నిలబెట్టుకొని,కారిడార్ ఏర్పాటు చేసి సాధ్యమైనంత త్వరలో వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని , లేనియెడల భవిష్యత్తులో ముంపు గ్రామాల ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించే పరిస్థితి ఉంటది కాబట్టి కారిడార్ ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామంచ అశోక్,వరద వల్లి, గ్రామస్తులు,వనపర్తి లచ్చయ్య, వల్లంపట్ల బాలయ్య, అంబటి చంద్రయ్య, మందాల రవి, గోట్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోర్ గద్దే చోర్ అంటూ గర్జిస్తున్నందుకే రాహుల్ గాంధీ పై అసత్య ఆరోపణలు

**-ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

**ముస్తాబాద్ ఆగస్టు 31(తెలంగాణ పత్రిక)**

ముస్తాబాద్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఓట్ చోర్ గద్దె చోర్ అనే నినాదంతో రాహుల్ గాంధీ బీహార్ లో పెద్ద ఎత్తున దేశ ప్రజల సహకారంతో యాత్ర చేపడుతుంటే ఆ యాత్రకు బ్రహ్మరథం పడుతూ యావత్ దేశం రాహుల్ గాంధీ బాటలో నడుస్తుందని దాన్ని ఆపడానికే అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బిజెపి నాయకులు ఇప్పటికైనా మారాలని దేశం యొక్క అభివృద్ధి గురించి ఆలోచించాలి కానీ వీళ్లు ఓట్ల



చోరీతో ఎలా గెలవాలనే ఆలోచన తప్ప మతాల మధ్య ఎలా చిచ్చు పెట్టాలి అని ఆలోచన తప్ప ఇంకేం లేదని మండిపడ్డారు.రాష్ట్రంలో యూరియా కొరత ఉంది అంటూ కేటీఆర్ చేస్తున్న నినాదాలు చూసి చిన్న పిల్లవాడు కూడా నవ్వుకుంటున్నాడు ఎందుకంటే యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంది లెక్కలతో సహా వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన కూడా కేటీఆర్ కు ఇంగిత జ్ఞానం లేకుండా రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడడం నిజంగా సిగ్గుచేటు అన్నారు.తలకాయ లేని కేటీఆర్ మాటలు పట్టుకోకండి రైతులారా రానున్న రెండు మూడు రోజుల్లో రాష్ట్రానికి యూరియా వస్తుంది అలాగే మన మండలానికి ఐదు లోడ్ ల యూరియా రాబోతుంది ఎవ్వరు అధైర్య పడవద్దు ప్రతి ఒక్కరికి యూరియా అందిస్తున్నాం అలాగే కేంద్రం నుండి మనకు రావాల్సిన యూరియా కోటాను కూడా రప్పిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు,మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# వెలగని విద్యుత్ దీపాలు

**భిక్నూర్, ఆగస్ట్ 31 ( తెలంగాణ పత్రిక )**



భిక్కనూరు పట్టణ కేంద్రంలో పట్టణ అభివృద్ధి లో భాగంగా భారీ ఎత్తున ఖర్చు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ అది మున్నాళ్ళే ముచ్చటే అవుతుంది నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది సిద్దరమేశ్వర కమాన్ వద్ద ఏర్పాటు చేసినటువంటి ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ దాదాపు నెల నుండి పనిచేయడం లేదు వాటిని పట్టించుకునే నాధుడే లేడు. సిద్ధ రామేశ్వర ఆలయానికి శ్రావణమాసంలో భక్తుల తాకిడి పెద్ద మొత్తంలో పెరిగింది తదనంతరం భక్తులు చాలామంది వస్తున్నారు రాత్రిపూట వచ్చే వాళ్ళకి లైట్స్ లేకపోవడంతో రూట్ తెలియక ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకులు వివిధ షాపులు కొత్తగా ఏర్పడి సిద్ధ రామేశ్వర కమాన్ నిత్యం జనాలతో రద్దీగా ఉంటుంది లైట్స్ లేకపోవడంతో చిమ్మ చీకటి అలుముకుంది. అధికారులు తొందరగా స్పందించి స్ట్రీట్ లైట్స్ ని పునరుద్ధరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సినీ నిర్మాత అల్లు అరవింద్ ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**దేవరుప్పుల, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):**

సినీ నిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ గత మూడు రోజుల క్రితం కన్నుమూయగా ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హైదరాబాదులోని అల్లు అరవింద్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా కనక రత్నమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అరవింద్ తోపాటు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. కనక రత్నమ్మ మృతి చెందడానికి అనారోగ్య పరిస్థితులు తదితర కారణాలను దయాకర్ రావు అడిగి తెలుసుకున్నారు.

# నరసింహ స్వామి అవతారంలో భక్తులను అలరించిన వరసిద్ధి వినాయకుడు

**పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక**



రామచంద్రాపురం డివిజన్ అశోక్‌నగర్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల నాలుగో రోజు సందర్భంగా స్వామివారు నరసింహస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. నరసింహస్వామి అవతారంలో ఉన్న వినాయకుడిని దర్శించుకోవాలని పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

# రుద్రాక్షేశ్వరుడి అలంకారంలో శ్రీ సిద్ధి గణపతి స్వామి

**పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక**



పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలోని శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని రుద్రాక్షేశ్వరుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామి దివ్యదర్శనం పొందారు. ఆలయ ప్రాంగణం భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది. ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా భక్తులు ఆనందభరితులయ్యారు.ు

# పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన ఉప్పల ఏకాంత్ గౌడ్

**కూకట్‌పల్లి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)**



అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని జయానగర్ కాలనీలో కుమార్ యాదవ్, విష్ణుమూర్తిగౌడ్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని విగ్నేశ్వరున్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్ దర్శించుకుని స్వామివారికి పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏకాంత్ గౌడ్ ప్రారంభించారు. వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆయన చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతోపాటు పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భానుయాదవ్, గణేష్ గౌడ్, కాలనీవాసులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

-ఇచ్చోడ సీఐ బండారి రాజు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఆగష్టు 31 :-



ఇచ్చోడ సర్కిల్ పరిధిలోని గుడిహత్నూర్,ఇచ్చోడ , నేరడిగొండ, సిరికొండ మండలాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడుటకు పోలీస్ విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఉత్సవాల సమయంలో: డీజే సౌండ్ సిస్టమ్ , కలర్స్, కలర్ పేపర్స్, లేజర్ లైట్లు / మెర్క్యూరీ లైట్లు వంటి వాటి వినియోగం నిషేధించబడింది. ఈ నియమాలను ఉల్లంఘించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలు సక్రమంగా సహకరించి, గణేష్ ఉత్సవాలను భక్తి, ఆనందం, శాంతి, భద్రతలతో జరుపుకోవాలని మనవి.

## గణేష్ మండపాల వద్ద మహా అన్నదాన కార్యక్రమం

వాంకిడి,ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):-



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని పలు గణేష్ మండపాల్లో ఆదివారం నాడు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రంలోని ఇందిర నగర్ లో శ్రీ సాయి గణేష్ మండలి ఆధ్వర్యం లో ఉదయం 9 గంటలకు మరియు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మజిత్ కాలనీ లో వినాయక మండపం వద్ద నిర్వహకులు అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు మజిత్ వాడ లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం లో గ్రామ మాజీ సర్పంచ్ బండె తుకారం మరియు భక్తులు పాల్గొని గణపతికి దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుకారాం మాట్లాడుతూ .. భక్తులు వినాయక విగ్రహాలను ప్రతిష్టించి గరికతో పూజిస్తారు, ఎందుకంటే వినాయకుడు అడ్డంకులను తొలగించే వాడు మరియు మేధోపరమైన ఆలోచనలు, కొత్త ప్రారంభాలకు దేవుడని ఆయన తెలిపారు. అనంతరం దేవుని ప్రసాదాన్ని భక్తులందరికీ అందించారు. మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు, మహిళలు మరియు యువతి, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు

-అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ



( తెలంగాణ పత్రిక ఆగస్టు 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం గ్రామంలో హరినాధ బాబా సెంటరూ నందు బాబా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ఆదివారం ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయుఆరోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని శ్రీ మహా గణపతినీ ప్రార్థించారు అనంతరం వారి చేతుల మీదుగా అన్నదాన నైవేద్యాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ గుగ్గిల అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ పొట్ల ప్రవీణ్ సిరి గద్దె ఉపేందర్ కొలిచలం వెంకటేశ్వర్లు బాబా యూత్ కమిటీ సభ్యులు హరినాథ్ గోకినపల్లి పిచ్చయ్య లింగపల్లి వీరన్న కాతానికి కిరణ్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ద

## బోయినిపల్లిలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



తెలంగాణ పత్రిక,(బోయినిపల్లి, ఆగస్టు,31)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని బోయినిపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద స్కూల్ అడ్డా యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం మహిళలు కుంకుమ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, గణనాధుని ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథులు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మండప నిర్వాహకులు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరంగా ఈ వినాయక విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నామని, ప్రతి సంవత్సరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు.

## రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం - నిరసనగా దిష్టిబొమ్మ దహనం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 31:



ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను స్థానిక నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు.దఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మాతృమూర్తిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి, రాజకీయ సంస్కృతికి తగదని రాహుల్ గాంధీపై మండిపడ్డారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, యువ మోర్చా ఉపాధ్యక్షులు జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్ గౌడ్, భరత్ కుమార్, శారద, లక్ష్మణ్, శ్రీధర్, వీరాచారి, శ్రీనివాస్ పటేల్, సతీష్, శ్యామల, సంతోష్ రెడ్డి, గట్టు సంతోష్ గోండతో పాటు మార్వాడి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర భావితరాలకు సన్మార్గం

-చిన్నపిల్లల్లో భక్తి భావ్యం పెంపొందించడానికి సీరత్ ఏ ముస్తఫా.

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)



మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర భావితరాలకు సన్మార్గంలో నడవడానికి దోహదపడుతుందని,పిల్లల్లో చిన్ననాటి నుండే భక్తి భావ్యం పెంపొందించడానికి సీరత్ ఏ ముస్తఫా క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆదివారం స్థానిక మూన్ ఫంక్షన్ హాల్ లో అహిలే సున్నత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీరత్ ఏ ముస్తఫా క్విజ్ కాంపిటీషన్ పరీక్షలు జరిగాయి. ఈ క్విజ్ కాంపిటీషన్ పరీక్షల్లో దాదాపు 300 కు పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనీ పరీక్షలు రాశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జామా మసీద్ ఇమామ్ మౌలానా అజీముద్దీన్ అహ్మద్ హాజరై మాట్లాడుతూ,సీరత్ ఏ ముస్తఫా క్విజ్ పోటీలు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితం, ఆయన బోధనలు, ఇస్లామిక్ చరిత్రపై జ్ఞానాన్ని పెంపొందించడానికి నిర్వహించబడతాయనీ అన్నారు. ప్రతి సంవత్సరం అహిలె సున్నత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ క్విజ్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మౌలానా ముజాహిద్ రజా,మౌలానా అబ్దుల్ ముఖిత్ రజా,ఫజీల్ రజా,సాహిల్ రజా,సైఫ్ రజా, సల్మాన్,ఉస్మాన్ అలి,మహమ్మద్ సాజిద్ అహిలే సున్నత్ ఫౌండేషన్ సభ్యులు,ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## భాషిత జూనియర్ కళాశాలలో వైభవంగా స్వాగతోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):




"తన కిన్నెర మ్రోగితే అందరూ ఏకాగ్రతతో వింటారు%% కానీ విద్యార్థులు కృషి చేస్తే సమాజం మొత్తం వినేలా గొప్ప విజయాలు సాధించగలరు" అని ప్రముఖ ప్రజా గాయకుడు కిన్నెర మొగులయ్య అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్‌లోని భాషిత జూనియర్ కళాశాలలో నిర్వహించిన స్వాగతోత్సవంలో ఆయన పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం అందించారు. "ఈ కళాశాల గుమ్మం దాటిన ప్రతి ఒక్కరు వైద్య, ఇంజినీరింగ్ వంటి ఉన్నత విద్యల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మొగులయ్య శ్రమే శిఖరాన్ని ఎక్కించే పాదమని, కష్టపడితే రేపటి రోజుల్లో మీరు దేశానికి ఆభరణాలు అవుతారు" అని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణామూర్తి, చైర్మన్ డాక్టర్ బి. నరసింహారావు, డైరెక్టర్ డాక్టర్ హేమలత, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ శేఖర్ లు విద్యార్థులకు మద్దతుగా నిలుస్తున్నారని పేర్కొంటూ – "గురువులు మీ భవిష్యత్తు తీర్చిదిద్దే శిల్పులన్నారు. వారి మార్గదర్శకత్వంలో మీరు ఐఐటీ, నీట్ లాంటి పోటీ పరీక్షల్లో సత్తా చాటాలి" అని ఆయన ప్రోత్సహించారు. "మీ తల్లిదండ్రులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మర్చిపోవద్దన్నారు. గురువులను గౌరవించడం, క్రమశిక్షణతో మాత్రమే చదివితే జీవితంలో గెలుపు మీ సొంతం అవుతుందని," అని కిన్నెర మొగులయ్య విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటగిరిలో మెగా వైద్య శిబిరం

-తెల్ల రవన్న యువసేన ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 31.





కోటగిరి మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘంలో మెగావైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు బోధనకు చెందిన అమృత ట్రూ లైసెన్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని కోటగిరి మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు తెల్ల రవన్న యువసేన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరంలో ఆర్థోపెడిక్ పీడియాట్రిక్ జనరల్ ఫిజీషియన్ కంటి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఎం వి ఎస్ సుధాకర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ షేక్ షావలి పీడియాట్రిక్ వైద్యులు డాక్టర్ విఘ్నేశ్వర్ వైద్య పరీక్షలు నిర్వహించారు లైన్స్ కమిటీ ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు వైద్య శిబిరంలో సుమారు 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు టిఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్ మోరే కిషన్ సమీర్ శ్యాంసుందర్ గౌడ్ శంకర్ గౌడ్ నజీర్ కప్ప సంతోష్ అరుణ్ గౌడ్ చిన్న అరవింద్ గౌతమ్ గంగా ప్రసాద్ గౌడ్ యోగేష్ మహేష్ రెడ్డి రుద్రాంగి సందీప్ డాన్ రాజు మేత్రి గంగాధర్ రహీం గూడు దామరంచ సంతోష్ వర్షిత్ బుట్టి సాయి తేజ బర్ల అర్పిత్ వడ్ల ఉమాకాంత్ వల్లభాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు హనుమంతరావు పటేల్ పెద్ద కాపు శ్రీకాంత్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు సాయిలు కాముట్ల సాయిలు మస్కుల గంగారం పుష్కల సాయిలు మాస్కుల సాయిలు దత్తు మల్కయ్య ఉశం వడ్డెయ్య శ్రీగంధం గంగారం శ్రీగంధం చిన్న గంగారం కొప్పుల సాయిలు కొప్పుల పోశెట్టి పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీపైసలు ఎక్కడ..?

-ప్రజలను మోసం చేస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం

-భూక్య జంపన్న

ములుగు, మంగపేట,ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య జంపన్న మండిపడ్డారు. ఆదివారం మీడియా సమావేశంలోమాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.జంపన్న మాట్లాడుతూ %-% "ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, నేటి వరకు ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు. ముఖ్యంగా గ్యాస్ సబ్సిడీ విషయంలో ప్రజల్ని బహిరంగంగా మోసం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, నేడు ఆ మాటలను మరుగున పడేశారు. ప్రజలకు హామీ ఇచ్చిన సబ్సిడీ రూపాయి కూడా ఇప్పటివరకు ఖాతాల్లో జమ కాలేదు. దీంతో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి" అని అన్నారు."గ్యాస్ ధరలు భారీగా పెరిగి, గృహిణులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పేదల జీవనోపాధి కష్టాల్లో కూరుకుపోయినా, అధికారంలో ఉన్నవారికి మాత్రం లగ్జరీలు, వాగ్దానాలతో మభ్యపెట్టడం మాత్రమే ముఖ్యమైంది. ఇదేనా ప్రజా పాలన..? ఇలాంటి మోసపూరిత పాలనను బి ఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది" అని భూక్య జంపన్న హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి, నేడు ఆచరణలో విఫలమవ్వడం వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ ప్రభుత్వం మీద విశ్వాసం కోల్పోయిన ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు" అని అన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నేరడిగొండ మండలం బోరిగం గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన రైతు జాదవ్ కళ్యాణ్ విగ్నేష్ సాగు చేస్తున్న పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు నాశనం చేసిన ఘటనపై NHRC అదిలాబాద్ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఆగష్టు 31 :-

రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ భూములపై ఇప్పటివరకు సరైన సర్వే జరగలేదు. దీనిపై ఆర్డీఓ ఆర్జీ కూడా పెట్టుకున్నారు. అయినప్పటికీ ఎవరికి తెలియని సమయంలో వెళ్లి రైతు పంట పొలంలోకి ప్రవేశించి పత్తి పంటను పూర్తిగా నాశనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ మాట్లాడుతూ –"ఎన్నో రోజులుగా అడవిలో చెట్లు కొట్టుకుపోతున్నా అధికారులు నిశ్శబ్దంగా చూస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. కానీ గిరిజన రైతుల పంట విషయానికి వస్తే మాత్రం కక్ష కట్టి వెంటనే పంటను నాశనం చేస్తున్నారు. ఇది రైతుల జీవనోపాధి పట్ల నేరుగా దాడి చేసినట్టే" అని



తీవ్రంగా విమర్శించారు. వేరే వ్యక్తుల పొలాలను వదిలి కేవలం గిరిజన రైతుల పంటపైనే దాడి చేయడం సహించరానిది అన్నారు. వెంటనే అఫ్రో రేవతి మరియు డిఅఫ్ఆర్ఓ లఖన్ పై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు. "లేనిపక్షంలో గిరిజన, ఆదివాసి సంఘాలను కదిలించి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహించక తప్పదు" అని రాథోడ్ సందీప్ హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గిరిజన రైతులకు న్యాయం చేయాలని ఆయన గట్టిగా కోరారు.

# రైతన్న కంటతడి ఆగేనా?

-రైతు దుఃఖాన్ని ఆపేదెవరు

-వెంటనే ప్రభుత్వం రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది

కామారెడ్డి, ఆగస్ట్ 31 ( తెలంగాణ పత్రిక ):

కామారెడ్డి పట్టణ చుట్టుపక్క గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు గ్రామాల్లో అపార నష్టం వాటిల్లింది. జిల్లావ్యాప్తంగా భారీ వర్షం రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. శనివారం తెలంగాణ పత్రిక రిపోర్టర్ వర్షానికి నష్టపోయిన పంటను పరిశీలించింది. వర్షానికి చెరువులు కుంటలు తెగి అల్లకల్లోలం సృష్టించిన విషయం తెలిసిందే. వరద తాకిడికి కామారెడ్డిలో రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది.



నీట మునిగిన పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఏ రైతును పలకరించిన కన్నీటి గాదలే కుంభవృష్టి వర్షం రైతులను నట్టేట ముంచి కంటతడి పెట్టిన దృశ్యాలు కలవర పెడుతున్నాయి. జోరుగా కురిసిన వర్షాలతో రైతులను నట్టేట ముంచడంతో ప్రభుత్వ సహాయం కోసం



రైతులే ఎదురు చూస్తున్నారు. తెలంగాణ పత్రిక మిగతా పేపర్ల విలేకరుల బృందం వర్షానికి పాడైపోయిన పంటలను చూశారు మాటల కందని బాధను ఆ రైతన్నలు ఇప్పుడు అనుభవిస్తున్నారు. కౌలుకి పొలాలు తీసుకున్న రైతన్నల బాధ వర్ణనాతీతం. త్వరితగతిన చర్యలు చేపట్టి ప్రభుత్వం ఆపన్న హస్తం అందించాలని ప్రతి రైతు వీడు కొంటున్నాడు.

## న్యూబోయిన్ పల్లిలోముంబై లాల్ బాగ్ విఘ్నేశ్వరుని దర్శించుకున్న పోలీసు కమిషనర్ సివి ఆనంద్







-పాల్గొన్న పలువురు పోలీసు ఉన్నత అధికారులు..

-పోలీసు అధికారులను సన్మానించిన జంపన ప్రతాప్ దంపతులు...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్31తెలంగాణ పత్రిక :

న్యూ బోయిన్ పల్లిలో గత కొన్నేళ్లుగా రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని నగర పోలీస్ కమిషనర్

సి.వి ఆనంద్ అన్నారు. ఈ సందర్భంగా న్యూ బోయినపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముంబై లాల్ బాగ్ విఘ్నేశ్వరుని శనివారం నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ యువసేన నిర్వాహకులు, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్, సి.విఆనంద్ ను జంపన విద్యావతి డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ ను, తో పాటు ఇతర ఉన్నత పోలీస్ అధికారులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ సి.వి ఆనంద్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నగరంలోని ఏర్పాట్లు చేసినందున, వినాయక మండపం నిర్వాహకులు, రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర మండల డిసిపి సాధన రష్మీ పెరుమాళ్, అదనపు డిసిపి పగడాల అశోక్, ట్రాఫిక్ అదనపు డీసీపీ వేణుగోపాల్ రెడ్డి, బేగంపేట్ ఏసీపీ పి.గోపాల కృష్ణమూర్తి, గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, బోయిన్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. తిరుపతి రాజు, ఇతర పోలీసు అధికారులు, జంపన విద్యావతి, ప్రభు కుమార్ గౌడ్, రాము గౌడు, జంపన రవి తదితరులు పాల్గొన్నారు..

## అధికారుల నిర్లక్ష్యంవల్ల ఆగిపోయి ఉన్న పోడు పట్టాలు తక్షణమే ఇవ్వాలి

-డిమాండ్ చేసిన, 19వ డివిజన్ సిపిఐ నాయకులు, బానోతి శ్రీనివాస్ నాయక్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చిట్టి రామవరం తండాకు చెందిన అర్హులైన నిరుపేద కుటుంబాలకు తక్షణమే పోడు పట్టాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని 19వ డివిజన్ సిపిఐ నాయకులు బానోతు శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. గత తెలంగాణ ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆనాడు ఆగిపోయిన పోడు పట్టాలను చిట్టి రామవరం ప్రాంత గిరిజన లంబాడి దారులకు పోడు పట్టాలు ఇచ్చి గిరిజన రైతులను ఆదుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. గరిపేట గ్రామపంచాయతీ గ్రామ పరిధిలోని అంబేద్కర్ నగర్ బీట్ లోని ఫారెస్ట్ భూమి కంపార్ట్మెంట్ నెం. 1 సర్వే నంబర్ 20 లో గల ఆర్ ఓ ఎఫ్ ఆర్, ఫారెస్ట్ పోడు భూములను గత 1980 నుండి 45 సంవత్సరాలుగా మా పూర్వీకుల కాలం నుండే పోడు



వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ ఉండగా గత ప్రభుత్వం పోడు రైతులందరికి పోడు పట్టా ఇస్తానని వందలో 50% కూడా పోడు పట్టాలు ఇవ్వకుండా కొంతమందికే పట్టాలు ఇచ్చింది ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం మాత్రం పోడు పట్టాల ఊసే తీయడం లేదు సిపిఐ పార్టీ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పోడు సాగులో గిరిజన ఆరాధ్య అమ్మవార్లను మా కుల దేవతలు శీతల భవాని ని పూజించడం జరిగింది పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండగా 54 ఎకరాలలో కేవలం 18 ఎకరాలు మాత్రమే ఇచ్చి మా తాత ముత్తాతల నుంచి వచ్చిన మా భూముల నుండి మమ్మల్ని దూరం చేస్తున్నారని చిట్టి రామవరం రైతులు బాధపడుతున్నారు ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు తెలంగాణ ప్రభుత్వం ,షెడ్యూల్ తెగలు ఇతర పరంపరాగాత అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 మరియు నిబంధనలు 2012, అటవీ మా భూమి మొత్తం 54 ఎకరాలు ఉండగా అందులో నుంచి 18 ఎకరాలు మాత్రమే పట్టాలు ఇచ్చారు మిగిలిన భూమినీ గిరిజన రైతులకు ఇవ్వకుండా అధికారులు అడ్డుపడుతున్నారని పోడు రైతులను మాయ మాటలు చెప్పి కొత్త మంది కే పట్టాలు ఇచ్చినారు. మిగతా పోడు రైతులకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అన్యాయమైన పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి రామవరం తండా పోడు రైతులు ప్రజలు, నాయకులు మూడు రమేష్ నాయక్, గూగులోత్ బుజ్జి, భానోత్ కిషన్, బానోత్ రాము, తదితరులు పాల్గొన్నారు....

## నూతన ఎంపీడీఓ గా భాద్యతలు చేపట్టిన శ్రీ. బి. రంజిత్ కుమార్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 30:

శ్రీ. బి. రంజిత్ కుమార్ పదోన్నతి లో భాగంగా ఏన్కూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి( ఎంపీడీవో), ఏన్కూర్ గా శనివారం భాద్యతలు చేపట్టారు, వీరు గతంలో వేంసూరు మండలంలో ఎంపీఓ గా పనిచేశారు వీరికి రిడిప్లాయిమెంట్ గా వీరికి పదోన్నతి పొందారు. ఈ కార్యక్రమం లో అందరూ పంచాయితీ కార్యదర్శులు, సూపరింటెండెంట్ కృష్ణ,కంప్యూటర్ ఆపరేటర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ములకలపల్లి మండలకేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు అవసరం -ఎమ్మెల్యే జారె

-క్రీడలమంత్రిని కోరిన ఎమ్మెల్యే

(తెలంగాణ పత్రిక ఆగస్టు 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ రోజు హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర క్రీడాశాఖ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి.ని వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ములకలపల్లి మండలకేంద్రంలో మండల యువత సౌకర్యార్థం గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేలా స్థానిక క్రీడలకు ప్రోత్సాహం కలిగేలా నూతనంగా మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు...

## గణేష్ నవరాత్రుల మహొత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించిన

-కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. బాబు క్యాంపు ఏరియాలోని. కొలువైన గణపతి నవరాత్రుల సందర్భంగా. ఆ గణనాధుడికి ప్రత్యేకంగా పూజల నిర్వహించి. ఈ నియోజకవర్గ ప్రజలు. పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ దేవాది దేవుని. సన్నిధిలో వేడుకున్నాను. ఈ యొక్క పూజా కార్యక్రమం లో పాల్గొన్న. పుచ్చకాయల సాంబశివరావు. కురుమెల్ల శంకర్. ఆలయ నిర్వాహకులు. సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ పోలీస్ ల ఆధ్వర్యంలో రింగ్ రోడ్ నందు ఏర్పడిన గుంటలు పూడ్చి వేత

-మానవత్వం చాటుకున్న ఎస్ఐ వెంకటకృష్ణ



తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 31

తల్లాడ పట్టణ కేంద్రంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నందు ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు ఏర్పడడం వల్ల వాహనదారులు మరియు రోడ్డు మీద తిరిగే ప్రజలు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు దానిని గమనించి ఆ గుంతలను తల్లాడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్ వెంకట్ కృష్ణ తన ఆధ్వర్యంలో గ్రావెల్స్ తో గుంతలను పూడ్చి వేయడం జరిగింది. నిరంతరం భారీ వాహనాలు తల్లాడ రింగ్ రోడ్డు ప్రాంతం నుంచి వెళుతూ ఉంటాయి కాబట్టి వాహనదారులు ఎలాంటి ఇబ్బంది పడకుండాఎలాంటి ప్రమాదాలు జరగకుండా గుంతలు పూడ్చి వేయడం జరిగింది. ఇలాంటి మంచి పని చేసిన పోలీస్ శాఖ వారికి తల్లాడ మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం

– ఏఈ వేణుగోపాల్

పినపాక, ఆగష్టు 31(తెలంగాణ పత్రిక)



విద్యుత్ ప్రమాదాలు జరిగే తీరుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని,ప్రమాదాలు జరగకుండా అధికారులు సూచించిన సూచనలు వినియోగదారులు పాటించాలని విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ తెలియజేశారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద మాట్లాడారు. ఇంటికి వైరింగ్ చేసేటప్పుడు నాణ్యమైన వైరు వాడాలని సూచించారు. గణపతి మండపాల వద్ద సైతం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని సూచించారు. సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి బిల్లులు సేకరిస్తున్నారని తెలిపారు.

## వినాయక నవరాత్రుల్లో అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పనగేష్

పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక



రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీ, కాకతీయ నగర్ కాలనీ, రామచంద్రారెడ్డి నగర్ కాలనీ, భెల్ స్నేహ లేక్ వ్యూ అపార్ట్మెంట్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో రామచంద్రాపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు పాల్గొన్నారు. అలాగే పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్‌లోని మాక్ సొసైటీ, బాంబే కాలనీల్లో జరిగిన వినాయక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో భాగమయ్యారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## బోధన్ తెలంగాణ జేఏసీ నాయకుల డిమాండ్



తెలంగాణ పత్రిక. ఆగస్టు 31.

బోధన్ జేఏసీ. అధ్యక్షులు గోపాల్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.

మంజీరా గోదావరి వరద నష్టానికి శ్రీరామ్ సాగర్ అధికారుల నిర్లక్ష్యమే కారణం ఆ అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలి. బోధన్ ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే బోధన్ మండలంలోని హంగార్గా గ్రామం పంట పొలాలు నీట మునగడానికి కారణం ఎస్సీ జగదీశ్వర్ ఈఈ చక్రపాణి లు. పలు వరదలకు కారణమని బోధన్ జేఏసీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి అన్నారు బోధన్ పట్టణంలోని మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు వరదల్లో ప్రాణనష్టం జరగకుండా రెవిన్యూ పోలీస్ యంత్రం చొరవ చూపింది కానీ ఇరిగేషన్ శాఖ వారు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించారు. ఇప్పటికైనా నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్ట పరిహారం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని నిర్లక్ష్యం చేయకూడదని బోధన్ ఇరిగేషన్ శాఖ అధికారులపై ఎస్సారేస్పీ ఎస్సీ ఈఈ లపై చర్యలు తీసుకోవాలని స్థానిక రెవెన్యూ అధికారి సబ్ కలెక్టర్కు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ. జేఏసీ నాయకులు. గోపాల్ రెడ్డి సీతారాం మహేందర్ రెడ్డి మల్లేష్ తదితరులు పాల్గొన్నారుద.

## ప్రగాఢ సానుభూతి తెలిపిన
## మాజీ చైర్పర్సన్ మమతా రెడ్డి



పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణంలో 12వ వార్డు మాజీ కౌన్సిలర్ నాంసాని సరేష్ బాబు తండ్రి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.మోహన్ దినకర్మ కి వెళ్లి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి.

## జాతీయ పతాకం ఆవిష్కరణ

మందమర్రి టౌన్ ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )



అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మందమర్రిలో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది.ప్రతి నెల చివరి ఆదివారం రోజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందని కాంగ్రెస్ సేవాదళ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు హఫీజ్ ఉర్ రెహమాన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. జాతీయత భావాన్ని పెంపొందించేందుకు చేస్తున్న కృషిలో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు.కుల మతాలకు అతీతంగా కలిసి ఉండేందుకు ఈ పతాక ఆవిష్కరణ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్తుకు సుదర్శన్ రావు,సేవాదళ్ మందమర్రి టౌన్ అధ్యక్షులు సొత్తుకు ఉదయ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ ఆలం శంకర్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మాయా తిరుపతి యాదవ్,మైనార్టీ టౌన్ అధ్యక్షులు జమీల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సుకూర్,కాంగ్రెస్ నాయకులు బండి శంకర్ గౌడ్,విజయ్,వీరన్న, రాయబారపు కిరణ్. మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ విఘ్నేశ్వర భక్తి మండలి ఆధ్వర్యంలో సామూహిక హోమాలు

-మహన్నదానానికి పోటెత్తిన భక్తజనం

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 31 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర భక్త మండలి ఆధ్వర్యంలో ఆదివారం 40 భక్త జంటలకు సామూహిక హోమాలను ఘనంగా నిర్వహించారు.
అనంతరం రకరకాల నైవేద్యాలు తయారుచేసి, గణేష్ మండపం ముందు మహన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

తల్లాడ, తెలంగాణ పత్రిక ఆగస్ట్ 31



తల్లాడ మండలం కుర్నవల్లిలో తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నష్టపోయిన పంటలను పరిశీలించటం జరిగింది ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పెసర పంట పూర్తిగా దెబ్బతిన్నదని ఎకరానికి నాలుగు ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చి ప్రస్తుత అవసరాలకు ఉపయోగపడే పంట పెసర పంట పెట్టుబడిలన్నీ పూర్తి అయి పంట చేతికొచ్చే చివరి దశలో వర్షాలకు తుడిచిపెట్టుకుపోయిందని ఇతర పత్తి వరి పాక్షికంగా నష్టం జరిగిందని మిర్చి నారు దెబ్బతిన్నాయని పూర్తిగా నష్టపోయిన పెసరను మరియు ఇసుక మేటలు పెట్టిన నష్టపోయిన వరదలకు గురైన ఇతర పంటలను వ్యవసాయ శాఖ ద్వారా పంట నష్టాన్ని అంచనావేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని పెసర పంటకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పంటల బీమా పథకం నామమాత్రంగా ఉందని గత నాలుగేళ్ల నుంచి నష్టాల్లో ఉన్న రైతాంగానికి మరింత నష్టాన్ని ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితుల ఫలితంగా చూడవలసి వచ్చిందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల భీమా పథకం రైతులకు ఉపయోగం లేకపోగా భీమా కంపెనీలకు ఆదాయ వనరుగా ఉందని అన్నారు ప్రభుత్వాలు రైతుల నుంచి దోపిడీ చేసే కంపెనీలకు మద్దతుగా ఉన్నాయని అన్నారు వెంటనే నష్టపోయిన రైతాంగాలకు ఉచితంగా విత్తనాలు ఎరువులు ప్రభుత్వం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐలూరి సత్యనారాయణ రెడ్డి సేలం శ్రీనివాసరెడ్డి ఐలూరు అప్పిరెడ్డి గూడూరు రామిరెడ్డి ఐలూరి రామ కోటమ్మ ఐలూరి వెంకట కోటిరెడ్డి ఎక్కిరాల శ్రీనివాసరావు తేళ్లూరి దావీదు ఐలూరి లక్ష్మారెడ్డి ఇనపనూరి కుటుంబరావు ఐలూరి వెంకట్ రావమ్మ ఐలూరి పుల్లారెడ్డి ఐలూరి బిక్షం రెడ్డి సేలం కృష్ణారెడ్డి శాకం రెడ్డి కృష్ణారెడ్డి ఐలూరి పెద్ద అప్పి రెడ్డి కొండపల్లి శేషగిరి పామర్తి సత్యం పడిగపాటి వెంకటరెడ్డి బొగ్గుల లింగారెడ్డి సేలం సత్యనారాయణ రెడ్డి కట్టా దర్గయ్య కర్నాటి వెంకటరెడ్డి షేక్ రఫీ షేక్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# మాల ఉద్యోగులు మోసపోకండి ఎస్సి వర్గీకరణ రద్దు కోసం ఉద్యమిద్దాం

-రోస్టర్ రద్దు కొరకని అనడం కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఉద్యోగుల కుట్ర

-డాక్టర్ పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):



ఖమ్మం నగరం: మాల మహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం ఖమ్మం లోని ఓ ప్రైవేటు స్థలంలో జరిగినది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి హాజరై ముందుగా మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా చింతమల్ల సుందర్ రావు, నియమించి ప్రసంగించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనాభా లెక్కల ప్రకారం కాకుండా మాదిగలకు అనుకూల వర్గీకరణ చేస్తె మాల ఉద్యోగులు వర్గీకరణ రద్దు అనకుండా రోస్టర్ ను మాత్రమే సరిచేయాలనడం ఉద్యమాన్ని తప్పుతోవ పట్టించడం అవుతుంది అన్నారు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా వర్గీకరణ తీర్పు సుప్రీంకోర్టు ఇస్తే నోరుమెదపని వాళ్ళు జాతికి ఏం న్యాయం చేస్తారో అని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి గల్లా పట్టి వర్గీకరణ చట్ట విరుద్ధంగా ఎందుకు చేశావని అడగాలని ఉద్యోగులను కోరారు, రోస్టర్ కూడా రద్దు చేస్తే వర్గీకరణ సంగతి ఏమిటన్నాడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ నేతలు నాటకం ఆడిస్తున్నట్టు ఆడుతున్నారని మండి పడ్డారు, కొంత ఉద్యోగులు పదవి విరమణ చేసి ఉద్యమాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారని డాక్టర్ పసుల రాంమూర్తి అన్నారు, ఈ కార్యక్రమంలో నీరుడు రాంబాబు, గుమ్మడి కనకరాజు, దార సంజీవ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గోపి రెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదానం

-గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సేవలు అభినందనీయం

కోదాడ : ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)



గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు ఆదివారం కోదాడ పట్టణ గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి, ఎర్రవరం దేవాలయ చైర్మన్ నలజాల జగన్నాథం లు పాల్గొని మాట్లాడుతూ. గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ వారి సేవలు అభినందనీయమని ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ఎటువంటి లోటు లేకుండా గణేశుని ఆశీస్సులతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశుని ఆశీస్సులతో భక్తులందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు రావెళ్ళ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు ఎర్ర సాని మహేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డ వెంకటరెడ్డి, గాయం బ్రహ్మానందరెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణాచారి తదితరులు భక్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ గ్రామాలపై చిన్న చూపు ఎందుకు

- కనీసం రహదారి సౌకర్యం కూడా కల్పించరా
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న

పినపాక,, ఆగష్టు 31,(తెలంగాణ పత్రిక)





స్వాతంత్రం రాకముందు ఏర్పడిన గ్రామాలకు సైతం ఇప్పటివరకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయలేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండిపడ్డారు. ఆదివారం సిపిఎం బృందంతో కలిసి పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల సాయి నగర్ గ్రామానికి సందర్శించారు. 70 సంవత్సరాల క్రితం సాయి నగర్ ఊరు నిర్మించిన కనీసం ఈ ఊరికి రోడ్డు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు పేదవారే ఉన్నారని అందుకే అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇటువైపు చూడడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వారికి అండగా ఉండి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ మండపంలో మహా కుంకుమ పూజ కార్యక్రమం

వేములవాడ,ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.





వేములవాడ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద బద్ది పోచమ్మ వీధి శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా కుంకుమపూజ కార్యక్రమం లో 80 మంది మహిళా మణులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించ బడినది ఇట్టి కార్యక్రమంలో వేద బ్రాహ్మణోత్తములతో పాటు ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ , వేములవాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మధు రాజేందర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం గౌరవాధ్యక్షులు యెల్ల పోశెట్టి, శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు ప్రధాన కార్యదర్శి కుస హరీష్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ బెంద్రం తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ కూర దేవయ్య కోశాధికారి నక్క వేణు వంటల నిర్వహణ ప్రధాన ఆర్గనైజర్ బొడ్ల రాము సహా ఆర్గనైజర్ కాసారపు లక్ష్మణ్ ఉత్సవ కమిటీ 20 మంది సభ్యులతో వ్యాపారుల సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు వ్యాపారుల సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా గణేష్ విగ్రహాన్ని నెలకొల్పి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పొద్దున సాయంత్రం పూజా కార్యక్రమం ఏర్పాటు చేయనిది మరియు అన్నదాన కార్యక్రమం అల్పాహార కార్యక్రమం దీనికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
సోమవారం,
సెప్టెంబర్ 01 2025
కరీంనగర్


# అమ్మోరు తోట కాలనీలో అన్నదాన కార్యక్రమం

-గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహణ
-ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు
-భగవంతుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

యాచారం ఆగష్టు 31 (తెలంగాణ పత్రిక ):-
ప్రజలందరూ దైవ సన్మార్గంలో నడిచినట్లయితే శాంతి ముక్తి మార్గం లభిస్తుందని గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నారు.యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు చాలా ఘనంగా నిర్వహిస్తుంటారు.నవరాత్రుల ఉత్సవాల భాగంగా ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద గుండె ప్రసన్న రాఘవేందర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం అన్నదానం చేశారు.గుండె ప్రసన్న రాఘవేందర్ అన్నదాన కార్యక్రమం పూజా కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,మూడేడ్ల వెంకటరెడ్డికి శాలుతో కాలనీ వాసులు సత్కరించారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అదేవిధంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు.యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకో వడం సంతోషంగా ఉందన్నారు.కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని,గ్రామాలలో స్నేహ పూర్వక



వాతావరణం నెలకొంటుందన్నారు.వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక కళ్యాణార్థం,క్షేమం కోసం పూజలు,అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం,షాహిద్,భూపతి రామకృష్ణ,పెరుమల్ల విక్రమ్,వంశీ,శెట్టిమళ్ళ శ్రీకాంత్,శ్రీనాథ్,పంబాల మధుకర్,శివాజీ,తెలగమళ్ళ రాజేందర్,ప్రశాంత్,కర్ణాకర్,శివ,అఖిల్(మిట్టు),గుండె మధు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్ట్ లు కృషి చేయాలి

-సామాజిక వేత్త డాక్టర్ నీలం సంపత్
-సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర మరువలేనిది.

లక్షెట్టిపేట, ఆగష్టు 31(తెలంగాణ పత్రిక ):
సమాజంలో పాత్రికేయవృత్తి కత్తి మీద సాము లాంటిదని ప్రముఖ సామాజిక వేత్త, రోడ్డు భద్రత సలహాదారు, ప్రముఖ పత్రికల ఎడిటోరియల్ వ్యాసకర్త డాక్టర్ నీలం సంపత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో ‘ సమాజంలో మీడియా పాత్ర’ అనే అంశంపై జర్నలిస్ట్ లకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెతికి,ఆలోచించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని వివరించారు.జర్నలిస్ట్ లు భయం లేకుండా ఎలాంటి సంకోచం లేకుండా వార్తలు రాయాలని





సూచించారు. వృత్తి ధర్మాన్ని నిర్వహించే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. పాలకులను, ప్రతిపక్షాలను ప్రజల మేలు కోసమే పని చేసేలా జర్నలిస్ట్ ల వార్తలు ఉండాలన్నారు. బెదిరింపులకు భయపడకుండా ప్రజల కోసం మీడియా నిలబడాలన్నారు. ఎన్నో మంది ఎన్నో రకాలుగా త్యాగం చేస్తేనే నేడు మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని పలు ఉదాహరణలతో వివరించారు. మీడియా అనేది సామాజిక బాధ్యతలో భాగమని, సమాజాభివృద్ధి కోసం మీడియాకు భారత



రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ ప్రత్యేక స్థానాన్ని కల్పించారని గుర్తు చేశారు.అంతకుముందు డాక్టర్ నీలం సంపత్ ను జర్నలిస్ట్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శి చీకటి తిరుపతి,ట్రెజరర్ సందీప్ కుమార్, పాత్రికేయులు లక్ష్మీ రాజం,అత్తె సుధాకర్, నంది తిరుపతి,గణవేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వి ఆర్ కె పురం వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఆగష్టు 31
ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం (చొక్కాల) గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం భక్తులకు స్వామివారి పూజా కార్యక్రమం తదుపరి తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం కార్యక్రమం చేపట్టి భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ మాజీ సర్పంచ్ పునెం శ్రీదేవి, గ్రామ పెద్దలు సనగొండ వెంకన్న,



విబిఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, వినాయక విగ్రహ ఆలయ కమిటీ సభ్యులు సనుగొండ వెంకటేష్, కొప్పుల నరసింహారావు, బద్ది ఆదినారాయణ, నరసింహారావు, అశోక్, సనగొండ దివాకర్, బొగట కళ్యాణ్, రానిబోయిన సాంబశివరావు, గారాపురాజు, సనగొండ రమేష్, బొల్లె జగన్, గగ్గూరి జయరాం, సనగొండ సాయికుమార్, గారాపు సాయికుమార్, బద్ది శ్రావణ్, సనుగొండ చంద్రశేఖర్, బద్ది శరన్, సనుగొండ కిషోర్ తోట తేజ, బొల్లె శరణ్, రానిబోయిన దినేష్,దర్ర తరుణ్, గగ్గూరి కిట్టు, జానీ, ఆకాష్, చందు, గణేష్, శివశంకర్, జనార్ధన్, ఉపేంద్ర, మహేష్, వంశి, శివ కృష్ణ, నవీన్, కామేష్, శ్రావణ్, విజయ్ కుమార్, ప్రశాంత్, మధు, రాకేష్. సారయ్య. రాంప్రసాద్,%+% కార్తీక్, లక్ష్మీనారాయణ, లక్కీ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ్ రంగయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి

-కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి -



కోదాడ : ఆగష్టు 31 ( తెలంగాణ పత్రిక )
శ్రీరామ్ రంగయ్య దశదిన ఖర్మ లో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతా రామిరెడ్డి, వారితోపాటు జాబి శెట్టి నాగ ప్రసాద్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి చిన్న కోటయ్య, గ్రామ శాఖా ఉపాధ్యక్షులు, దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, ఎస్.కె ఖాదర్, వెంకన్న, మట్టపల్లి లక్షయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 8నుండి అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

మంగపేట ఆగస్టు,31(తెలంగాణ పత్రిక)
ములుగు జిల్లా మంగపేట మండలంలో రాష్ట్రకమిటీ జిల్లాకమిటీ అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆదేశాల మేరకు మంగపేట మండల లో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, ప్రధాన



కార్యదర్శిలు జానపట్ల జయరాజు, మాట్లాడుతూ 25 గ్రామపంచాయతీలలో అంబేద్కర్ యువజన సంఘ0 నూతన గ్రామ కమిటీలు ఈనెల 8వ తారీఖు నుండి ఎస్సి ఎస్టీ బీసీ ఓసి మైనార్టీలను కలుపుకొని గ్రామ గ్రామాన నూతన అంబేద్కర్ గ్రామ కమిటీలు వేయడం జరుగుతుంది.అని తెలిపినారు ఇట్టి కార్యక్రమానికి మండల కమిటీ కార్యదర్శిలు ప్రచార కార్యదర్శులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ముఖ్య సలహాదారులు మరియు సంఘం సీనియర్ నాయాకులు అంబెద్కర్ అబ్యుదయ వాదులు అందరు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలుపుతున్నాము.

# బోధన్ జేసేసి అధ్యక్షులు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం

తెలంగాణ దినపత్రిక:: ఆగస్టు 31
బోధన్ ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే మండలంలోని హంగర్గ గ్రామం,పంట పొలాలు పూర్తిగా నీట మునగడనికి కారణం ఇరిగేషన్ అధికారులు ఎస్సి,ఈఈ లు నిర్లక్ష్యంగా వ్యవహరించడానే పలు గ్రామాల్లో వరదలకు కారణమని బోధన్ జేసేసి అధ్యక్షులు గోపాల్ రెడ్డి అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి జేసేసి అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాట్లాడారు.వరదల్లో ప్రాణనష్టం జరగకుండా రెవెన్యూ,పోలీస్ యంత్రాంగం చొరవచూపించింది కని ఇరిగేషన్ శాఖ మాత్రం బాధ్యత రహితంగా వ్యవహరించిందన్నారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల రూపాయల నష్టపరిహారం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన బోధన్ ఇరిగేషన్ శాఖ అధికారులైన ఎస్సారెసి ఎస్సి,ఈఈ లపై చర్యలు తీసుకోవాలని స్థానిక రెవెన్యూ అధికారి సబ్ కలెక్టర్ కు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ జెఎసి నాయకులు మల్లేష్,మహేందర్ రెడ్డి,సీతారాం తదితరులు పాల్గొన్నారు.



## దేవరుప్పుల ఆర్టీసీ -బీసీ కాలనీలో అన్నదానం



దేవరుప్పుల, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):
దేవ రుప్పుల మండల కేంద్రంలోని ఆర్టీసీ, బీసీ కాలనీలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి మండపం వద్ద ఆదివారం మహాన్న అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీకి చెందిన గిలకత్తుల రాకేష్ అన్నదానానికి కావాల్సిన ఖర్చును సమకూర్చి దాతగా నిలిచారు. ఈ సందర్భంగా రాకేష్ ను కాలనీవాసులు అన్నదాత సుఖీభవ అంటూ అభినందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గొడిశాల శ్రీనివాస్, పాలకుర్తి వెంకన్న, రెడ్డి రాజుల కిష్టయ్య, అఖిల్ రెడ్డి, నవీన్, మోక్షజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కుర్తి గ్రామంలో వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన నిమ్స్ హాస్పిటల్ లైజనింగ్ అధికారి డాక్టర్ మార్త రమేష్



పరకాల నియోజకవర్గం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక
ఎలకుర్తి హవేలి గ్రామంలోని మైల మండలం వద్ద ప్రతిష్టించిన విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి వద్ద శాశ్వత విగ్రహ దాత అయినటువంటి నిమ్స్ హాస్పటల్ లైజని%శీ%గ్ అధికారి డాక్టర్ మార్త రమేష్ మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ సభ్యులు శాలువతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ వినాయకుడు వద్ద ప్రత్యేక పూజలు చేసినటువంటి కండువాలను ప్రతి ఒక్కరికి అందజేశారు..

## గణేష్ నవరాత్రి వేడుకల్లో మహా అన్నదానం

-దాతలు సహకారం అభినందినీయం

కోదాడ :ఆగష్టు 31(తెలంగాణ పత్రిక)
ఉత్తమ్ పద్మావతి నగర్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ గణేష్ నవరాత్రుల 5వ రోజు సందర్భంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమానికి దాతలుగా మేడవరపు అశోక్ రావు రాధిక దంపతులు, వారి కుమారుడు ఆదిత్య



సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మావతి నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితికి స్థానిక ప్రజలు సహకారం మరువలేనిదని ఈ కార్యక్రమాన్ని ప్రతి యేటా చేస్తున్నామని భవిష్యత్తులో సైతం అందరి సహకారంతో కొనసాగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాత మెడవరపు అశోక్ రావు దంపతులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కొంపల్లి మంగయ్య, శ్రీనివాస్ గౌడ్, వంగవీటి సురేష్, కొంబు శ్రీను, కొంపల్లి మంగయ్య, బాల్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సర్వయ్య, పాపారావు తదితరులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## వీణవంక లో గణేష్ మండపాల వద్ద మహా అన్నదానాలు



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 31 ( తెలంగాణ పత్రిక).
వీణవంక మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ పక్క గల్లీలోని తాళ్ల పెల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం అన్నదానం గౌడ వాడలోని వినాయక మండపం దగ్గర ఈ మహ అన్న ప్రసాదం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై, రకరకాల అన్న ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తాళ్ల పెల్లి కుమారస్వామి,నాగరాజ్, శివ, సతీష్,తిరుపతి, రాజు,శ్రీనివాస్, సాయి,మహేష్, అనిల్, ఐలయ్య, సునీల్, రాకేష్,అఖిల్, బుర్ర సాగర్, గట్టు అనిల్, బొమ్మ శంకర్, చింతల వర్షిత్ కుమార్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


# సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**-ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పులిజ్వల సందీప్ పిలుపు...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రెండున్నర లక్షల ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాల ఆకాంక్ష సి పి ఎస్ విధానం రద్దుకై ఏకైక ఎజెండాగా ఆవిర్భవించిన మన టి జి సి పి ఎస్ ఈ యు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీ అందరి సంపూర్ణ సహకారంతో దశాబ్ద కాల పోరాట ఫలితంగా గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్న విషయం మీ అందరికీ తెలిసిందే.ఉద్యోగ విరమణ అనంతరం వృద్దాప్యంలో ఉద్యోగి ఆత్మగౌరవంతో జీవించాలి అంటే అతనికి ఆర్థిక భద్రత కావాలి. ఉద్యోగి ఆత్మగౌరవాన్ని కాపాడే పాత పెన్షన్ సాధనకై.సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవసభ కు ఉద్యోగ,ఉపాధ్యాయులందరు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గని విజయవంతం చేయగలరు.అని సంఘం రాష్ట్ర నాయకులు సందీప్ కోరారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పలు వార్డులలో పాల్గొన్న

**-టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్**

నర్సంపేట ఆగస్టు 31 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణానికి 19వ (సరోజినీ దేవి రోడ్డు)వార్డు, 14వ వార్డు,20వ వార్డు, 23వ వార్డు,24వ వార్డు దగ్గర వినాయక మండపల వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా విచ్చేసిన పిసిసి సభ్యులు పెండెం రామానంద్ గణనాధున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, దేవేండ్ల రాంబాబు,గుంటి ప్రకాష్, బాణాల శ్రీను, కోల వెంకటేశ్వర్లు, కోల చరణ్, ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, యూత్ నాయకులు మైదం రాకేష్, పులుగుల మాధవరెడ్డి, వార్డు సభ్యులు, మహిళా నాయకులు ,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# వినాయక మండపాల దర్శనం - అన్నప్రసాద వితరణ ప్రారంభం

పటాన్చెరు నియోజకవర్గ ఆగస్టు 31 తెలంగాణ పత్రిక



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ తుమ్మల పాండురంగారెడ్డి గారు దర్శించుకున్నారు. అనంతరం ఆయన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కృష్ణ, మంజుల ప్రమోద్ రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, శేఖర్, లింగం గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపూర్‌లో వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



గంగాధర, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):

నాగిరెడ్డిపూర్ గ్రామంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో భక్తి, ఉత్సాహ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షులు ప్రశాంత్, పంజాల ఆంజనేయులు, పంజాల రమేష్, సిరికొండ మధు, మారుతి, మహిపాల్‌తో పాటు వినాయక యూత్ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు అన్నదానాన్ని అందించి, అందరితో కలిసి పండుగను జరుపుకున్నారు. వినాయక యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్సవాల్లో భాగంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా మారిందని, అన్నదాన కార్యక్రమం ద్వారా గ్రామంలో ఐకమత్యం పెంపొందుతోందని తెలిపారు. గ్రామ పెద్దలు కూడా పిల్లలతో పాటు భక్తి శ్రద్ధలతో పాల్గొనడం విశేషమని అభిప్రాయపడ్డారు.

# 2వ తారీకు అంబేద్కర్ సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

మంగపేట ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)



మంగపేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బాసారికాని హరికృష్ణ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ సంఘం మంగపేట మండలం వ్యవస్థాపకులు పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి సమ్మయ్య మరియు గంగర్ల రాజారత్నం పళ్ళికొండ యాదగిరి హాజరై మాట్లాడుతూ 29.08.2025 నాడు మంగపేట అంబేద్కర్ భవన్ లో రద్దు చేయబడిన అంబేద్కర్ సంఘం ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు నక్క బిక్షపతి ప్రస్తుత జిల్లా అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ఉన్న మంగపేట అంబేద్కర్ సంఘం మండలం కమిటీకి మరియు మండలంలోని గ్రామ కమిటీలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, సమావేశన్ని రెండు రోజులు వాయిదా వేయమని ప్రస్తుత మండలం గ్రామ కమిటీలు, సీనియర్ నాయకులు చెప్పిన వినకుండా ఏక పక్షం గా అంబేద్కర్ సిద్ధంతా లకు విరుద్ధంగా, నూతన మండల కమిటీని ప్రకటించడం జరిగింది.ప్రస్తుత మండల కమిటీ, గ్రామకమిటీలు తీవ్రంగా కండిస్తూ అంగీకరించడం లేదు. కాబట్టి వచ్చే నెల 02.09.2025 నాడు రిజిస్టర్డ్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ముఖ్య అతిథిగా, ములుగు జిల్లా సీనియ్ నాయకులు నాయకులు ఎస్టి, ఎస్ సి మనిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, మరియు మురుకుట్ల నరేందర్, మాజీ సభ్యులు రాజమల్లు సుకుమార్, అంబేద్కర్ సంఘం ములుగు జిల్లా కోశాధికారి కారి ఎడ్ల నరేష్ ఆధ్వర్యంలో మండలంలోని అంబేద్కర్, కొమురం భీమ్, పూలే వారసులు ఎస్సీ , ఎస్టి ,బీసీ , మైనారిటీ, మహిళా, విద్యార్థి, ఉద్యోగులు సబ్బండ వర్గాల సమక్షంలో మంగపేట అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరుగుతుంది. మండలం లోని అన్ని బహుజన వర్గాల ప్రజలు సమావేశనికి హాజరై విజయవంతం చేయగలరు.ఈ సమావేశం లో ఎంపెల్లి వీరాస్వామి,బసరికాని నాగరాజు మెడిద సతీష్, మైప లాలయ్య, పుల్లూరి తిరుపతి,బోడ పుల్లయ్య,బోడ బొర్రయ్య, కష్ప ముకుందాం,దాసరి ఎల్లయ్య బూర్గుల సతీష్,గాంధీర్ల నర్సింహారావు, దుర్గమ్మ యాదగిరి, గాజర్ల రాజు, గోలి శేఖర్, కిరణ్, చైతన్య, బూర్గుల మాధర్,పూస నందు, గోనె అంజయ్య, ముక్కెర రాజు, చిట మాట నాగరాజు బోడ జయరాజు, జాడి సంభాషవరావు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో వినాయకుని పూజల్లో పాల్గొన్న హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 31:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నారాయణరెడ్డి కాలనీ, రేసినా స్కై, బాచుపల్లి, మారుతి ఎలైట్‌లో ఏర్పాటు చేసిన పలు వినాయకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ – "వినాయకుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలన్నారు. కమిటీ సభ్యులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ నరసింహారెడ్డి, ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఏ.మధు రెడ్డి, సత్తిరెడ్డి, జైపాల్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, వర్మ రాజు, రమణారెడ్డి, విజయ్, వరుణ్ శర్మ, కృష్ణారెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రావు, మాలాద్రి, ప్రవీణ్, అప్పి రెడ్డి, ఫంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర బృందం గ్రామాల పర్యటన

భిక్నూర్, ఆగస్ట్ 31 ( తెలంగాణ పత్రిక )





భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారు మరియు వారితో పాటు రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుల బృందం గత నాలుగు రోజుల క్రితం కామారెడ్డి జిల్లాలో అధిక వర్షం కురవడంతో జిల్లాలోని అనేక గ్రామాలలో పెద్ద మొత్తంలో పంట నష్టం మరియు ఆస్తి నష్టం జరిగినది రాష్ట్ర కిసాన్ బృందం ఈరోజు కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూరు మండలంలో అంతంపల్లి, రామేశ్వరపల్లి, మరియు లక్ష్మీదేవి పల్లి గ్రామాలలో పర్యటించి పంట నష్టంను పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగినది ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారు జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడడం జరిగింది రైతులకు వంట నష్టంను ఎకరాకు 50 వేల చొప్పున పంట నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తరపున ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనైనది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని ఈ సందర్భంగా అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకమును ఈ రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన రైతులు పెద్ద మొత్తంలో నష్టపోయినారు అని అన్నారు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ నీలం చిన్న రాజులు గారు మాట్లాడుతూ ఈ జిల్లాలో రైతులకు మరియు కౌలు రైతుల వద్దకు వ్యవసాయ అధికారులను పంపించి జిల్లాలో నష్టపోయిన పంట నష్టాన్ని రైతు వారిగా అంచనా వేసి ఈ ప్రభుత్వానికి నివేదిక అందించాలని అలాగే నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వము నష్టపరిహారాన్ని చెల్లించాలని ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ రెడ్డి రాష్ట్ర నాయకులు రాజేందర్ రెడ్డి వాటి మీది గంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కాటిపల్లి భాస్కర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు మండల పార్టీ అధ్యక్షులు ఉప్పరి రమేష్ కిషన్ మూర్త మండల అధ్యక్షులు ఎస్ జైపాల్ రెడ్డి జిల్లా నాయకులు వి రవీందర్ రెడ్డి జి శ్రీనివాస్ రెడ్డి జి రాజు పి రవీందర్ రెడ్డి డి గంగారెడ్డి పి రాజయ్య జై లింగారెడ్డి ఎస్ సుధాకర్ రెడ్డి ఎస్ సంపత్ రెడ్డి తిరుమలేష్ వి సాయిరెడ్డి ఎన్ నరేందర్ రెడ్డి వి మల్లారెడ్డి బి విద్యాసాగర్ రెడ్డి పున్న భూపతి వెంకటరెడ్డి ఎస్ రాజిరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక బోధకులు, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**-సెప్టెంబర్ 1 నుండి 8 వరకు దరఖాస్తులకు అవకాశం.**

**-మండల ఎంపిక కమిటీల ద్వారా అభ్యర్థుల ఎంపిక.**

సంగారెడ్డి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లాలో ని ఎంపిక చేసిన 59 ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక బోధకులు, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్వ ప్రాథమిక బోధకులకు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన ఎర్లీ చైల్డ్ ఫుడ్ ఎడ్యుకేషన్ లేదా ప్రైమరీ టీచింగ్ అర్హత ఉండాలన్నారు. ఆయా పోస్టుల నియామకానికి ఏడవ తరగతి చదివి ఉండాలన్నారు. పూర్వ ప్రాథమిక బోధనలో అనుభవం ఉన్నవారికి, వితంతువులకు ఈ పోస్టుల నియామకంలో ప్రాధాన్యత ఇవ్వనందుకు తెలిపారు. ఈ పోస్టుల నియామకానికి గరిష్ట వయస్సు 44 సంవత్సరాల అని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి నిబంధనల మేరకు సడలింపు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు అదే గ్రామానికి చెందిన చెందినవారై ఉండాలన్నారు. మండల ఎంపిక కమిటీల ద్వారా వచ్చిన దరఖాస్తులను 9వ తేదీ సెప్టెంబర్ నుండి పదవ తేదీ సెప్టెంబర్ వరకు పరిశీలించి 11వ తేదీన మండల ఎంపిక కమిటీ ద్వారా ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా విద్యాధికారి కి పంపించాలని సూచించారు. బోధకులకు ఎనిమిది వేల రూపాయల గౌరవ వేతనం, ఆయా పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు 6 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు. పోస్టులు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టుకులకు ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి 10 నెలల పాటు మాత్రమే వేతనాలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణిత వ్యవధిలోగా ఆయా మండలాల విద్యాధికారుల కార్యాలయాలలో దరఖాస్తుల సమర్పించాలన్నారు.

# రాజేశ్వరపురం గ్రామంలో 40 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరిక

(తెలంగాణ పత్రిక ఆగస్టు 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఆదివారం రాజకీయ వాతావరణం మారింది. గ్రామానికి చెందిన 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి వీడ్కోలు పలికి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ చేరికలు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో, గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎర్రబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి ప్రజల కోసం రాత్రింబగళ్లు కష్టపడుతున్నారని తెలిపారు. పేదల కష్టాలు తీర్చడంలో, రైతుల సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గానికి ఆయన చేస్తున్న అభివృద్ధి, సేవలే ఈ రోజు గ్రామ ప్రజలను కాంగ్రెస్ వైపు నడిపించాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతి కుటుంబానికి పూర్తి గౌరవం, తగిన ప్రాధాన్యం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, నంబూరి రామారావు, పూర్ణ, వజ్జా శ్రీను, రమేష్, వీరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గంభీరావుపేటలో రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 31

రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో నిన్న రోజున కొంత మంది బిజెపి నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దహనం చేసిన సందర్భంగా అట్టి కార్యక్రమానికి నిరసనగా మండల కేంద్రంలో ఆదివారం రోజున రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతు

మా నాయకులు రాహుల్ గాంధీ ఓట్ చోర్ గద్దె చోర్ అనే నినాదంతో రాహుల్ గాంధీ బీహార్ లో పెద్ద ఎత్తున దేశ ప్రజల సహకారంతో యాత్ర చేపడుతుంటే ఆ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ యావత్ దేశం రాహుల్ గాంధీ బాటలో నడుస్తుంది కాబట్టి ఎలా అయినా యాత్రను ఆపాలి అని కుట్ర పన్ని మా నాయకుడు అనని మాటలను అన్నాడు అంటూ సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు పెడుతూ వారు పొందుతున్నారు బిజెపి నాయకులు ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలి దేశం యొక్క అభివృద్ధి గురించి ఆలోచించాలి కానీ బిజెపి ఓట్ల చోరీతో ఎలా గెలవాలనే మతాల మధ్య ఎలా



చిచ్చు పెట్టాలి అని ఆలోచన తప్ప ఇంకేం లేదు అని మండిపడ్డారు బీజేపీ బీఆర్ఎస్ బంధం మొన్నటికి మొన్న వరదల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడే క్రమంలో యావత్ జిల్లా యంత్రాంగం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పనిచేసినారు , కానీ ఎవరిని అభినందించలేదు బండి సంజయ్ కేటీఆర్ మాత్రం కలుసుకొని అభినందించుకున్నారు, మీ చీకటి ఒప్పందాలు బయటపడ్డాయి అలాగే రాష్ట్రంలో యూరియా కొరత ఉంది అంటూ కేటీఆర్ చేస్తున్న నినాదాలు చూసి చిన్న పిల్లవాడు కూడా నవ్వుకుంటున్నాడు ఎందుకంటే యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంది లెక్కలతో సహా మా వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన కూడా కేటీఆర్ కు తెలవకపోవడం రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడడం సిగ్గుచేటు రైతన్నలు మీరు కూడా



ఆలోచించండి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కేవలం వ్యవసాయంపైనే లక్ష కోట్ల వరకు ఖర్చుపెట్టిన ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా కావచ్చు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణాలు మాఫీ కావచ్చు సబ్సిడీ ల ద్వారా వ్యవసాయ పనిముట్లు కావచ్చు రైతు బీమా కావచ్చు ప్రతిదీ మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తూ రైతులను కడుపులో పెట్టి చూసుకుంటుంది మా కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ ప్రభాకర్,అంజిరెడ్డి, సోషల్ మీడియా శంకర్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్, వెంకన్న, మల్లయ్య, ప్రవీణ్ రాజు గౌడ్, నరసింహులు, నాంపల్లి, కుమార్ గణేష్ రాజిరెడ్డి ప్రవీణ్ ప్రసాద్ మహేష్ తో పాటు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా క్రైమ్, ఆగస్టు 31:

ఖమ్మం శివారులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చేయించుకొని తిరుగు ప్రయాణం అవుతున్న దంపతులను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో భార్య అక్కడికక్కడే మృతి చెందగా భర్త స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే%ా% ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన తులసిశెట్టి వెంకటేశ్వర్లు, అతని భార్య తులసిశెట్టి లక్ష్మి (45) మోటార్ బైక్‌పై ఖమ్మం శివారులోని ఎస్.ఆర్. గార్డెన్ సమీపం గుండా ప్రయాణిస్తుండగా, భద్రాచలం డిపోకు చెందిన టీజీ16జడ్0019 నంబరు గల ఎక్స్‌ప్రెస్ బస్సు వారిని ఓవర్‌టేక్ చేసే క్రమంలో



బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా, వెంకటేశ్వర్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య మృతదేహాన్ని చూసి భర్త రోధిస్తున్న తీరును గమనించిన చుట్టుపక్కలవారు హృదయవిదారకంగా కన్నీళ్లు పెట్టుకున్నారు. ఇక ఈ ప్రమాదంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారులపై ఆర్టీసీ బస్సులు అతి వేగంగా నడిపించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని, అధికార యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ప్రజలు డిమాండ్ చేశారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలుపెరుగుతున్న తరుణంలో వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు ప్రజలకు సూచించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## డెమొక్రటిక్ ఫెడరేషన్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సాయిని శ్రీకాంత్

భీమారం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక

భీమారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ ఆదివారం రోజు నిర్వహించిన మంచిర్యాల జిల్లా డీజే ఎఫ్ అధ్యక్ష ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి సిరిపురం మధుపైన 106 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. అనంతరం డి జె ఎఫ్ నూతన అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఆరోగ్యానికి సంబంధించి మరియు వారి పిల్లల విద్యకు సంబంధించి కృషి చేస్తానని వచ్చే



వారం పది రోజులలో 100 మంది జర్నలిస్టులకు పది లక్షల రూపాయల కవరేజ్ గల బీమా పాలసీ అందజేస్తానని పేర్కొన్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా డి జె ఎఫ్ నూతన కోశాధికారిగా భీమారం మండలానికి చెందిన జనం న్యూస్ రిపోర్టర్ భీమారం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కాజీపేట రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ అధ్యక్ష ఎన్నికలకు భీమారం ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు పోగుల మల్లేష్, ఉపాధ్యక్షుడు కాసిపేట రవి, కోశాధికారి నంది శివకుమార్, జాయింట్ సెక్రెటరీ నూతి నాగరాజు, కార్యవర్గ సభ్యులు నాంపల్లి చంద్రశేఖర్, మంత్రి గజానంద్, కాలువ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7న హైదరాబాదులో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

-కొత్తగూడెం పోస్టర్ ఆవిష్కరణలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. సీతారామయ్య

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు 26వేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే ఐ ఎఫ్ టి యు సదస్సును జయప్రదం చేయాలని,ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె సీతారామయ్యలి కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయంలో సదస్సు ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్మికులకు ఉద్యోగ, ఉపాధి భద్రత,పని స్థలాల్లో రక్షణ,సమానపనికి సమాన వేతనం,8గంటల పని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులతో పాటు ఆశ,అంగన్వాడి మిడ్ డే మీల్స్, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి



పాల్పడుతున్నారని ఆయన విమర్శించరు. ఈ సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సదస్సుకు వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మోత్కూరి మల్లికార్జున రావు,ఎన్ సంజీవ్,శరత్,అవినాష్, రాధ ,కృష్ణ,సంజీవరావు తదితరులు. పాల్గొన్నారు.

## వినాయకుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్ ఆగస్టు 31(తెలంగాణ పత్రిక)

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలో సేవ పద్మశాలి సంఘము లో ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సిద్ది వినాయక గణపతి పూజా మరియు అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ



కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు,ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహా రెడ్డి,మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెవుల మల్లేశం,మాజీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్,తుమ్మ రాజేందర్,మాజీ వార్డు మెంబర్ భాస్కర్ రెడ్డి,పద్మశాలి సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ హిందూ మహాసంఘ్ జిల్లా అధ్యక్షుల సమావేశం

సత్తుపల్లి, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విశ్వ హిందూ మహాసంఘ్ జిల్లా అధ్యక్షుల సమావేశం ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలో ఏర్పాటు



చేయడం జరిగింది. ఈ సమావేశంలో సెప్టెంబర్ 25 వ తేదీన హైదరాబాద్ లో గిరిజన శివ శక్తుల పూజారుల సమస్యల పరిష్కారానికి దేవాదాయ కమిషన్ ముందు శాంతియుత ర్యాలీ విషయాల మీద చర్చించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో విశ్వ హిందూ మహాసంఘ్ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు పూర్తి చేయాలని నేషనల్ కౌన్సిల్ మెంబెర్ మద్దిశెట్టి సామేలు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో రాజులపాటి ఐలయ్య, పొనక రాందాస్, పలగాని శ్రీనివాసరావు గౌడ్, సయ్యద్ ఖమ్రుద్దీన్ ఖాద్రీ, డా లక్ష్మణ్ రావు, అన్సారీ, కోరం పద్మ, జోగ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల్లో శంభీపూర్ క్రిష్ణ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 31:

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఆదివారం వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథులని దర్శించుకున్నారు. అనంతరం మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గండిమైసమ్మ గాయత్రి నగర్‌లో కాలనీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక నాయకులు మహేందర్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు.దఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ ప్రజలందరిపై గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అర్కల అనంత స్వామి, షమీర్పేట్ హనుమంత్ రావు, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ జీతయ్యతో పాటు అనేక మంది నాయకులు, కాలనీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన చావా శివరామకృష్ణ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన గడ్డి కొప్పుల నాగమ్మ అనారోగ్య కారణంతో ఆదివారం చనిపోగా వారి పార్థీప దేహాన్ని సందర్శించి పూలువేసి నివాళు లర్పించిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ గారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం



రాము మండల కాంగ్రెస్ నాయకులు గుగ్గిల అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ పోలే పొంగు నరసింహారావు చీమ లక్ష్మయ్య గడ్డి కొప్పుల రాము గడ్డి కొప్పుల బాబు ఎర్రగాని లాలయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న మట్టా దంపతులు

సత్తుపల్లి, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):

హైదరాబాద్ ఎర్రమంజిల్ జల సౌదాలో ( ఇరిగేషన్ అండ్ క్యాడ్ డిపార్ట్మెంట్ ) తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాలేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్ లో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ రాష్ట్ర మంత్రులు, సహచర శాసనసభ్యులతో కలిసి రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్ అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, దయానంద్ విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కని, మంత్రులు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గా, ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ని కలుసుకోవడం జరిగింది అదే విధంగా సహచర శాసనసభ్యులు యశస్విని రెడ్డి, రాందాస్ నాయక్, పలువురు ఎమ్మెల్యేలను కలుసుకోవడం జరిగింది.

## నేడు మన పాఠశాల మన ఆత్మ గౌరవం కార్యక్రమం ఎంపీ రఘునందన్ రావు



సంగారెడ్డి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:

సెప్టెంబర్ 1 వ తేదీ. సోమవారం నుంచి మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ రావు కార్యక్రమంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం'మన పాఠశాల మన ఆత్మగౌరవం'కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. సంగారెడ్డిలో తపస్సు యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. మన పాఠశాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,, నాయకులు మాధవరెడ్డి, అడివప్ప నాయకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## “సింహగర్జన” బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**కల్లూరు, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)**



వికలాంగుల పెన్షన్ 6000/, వృద్ధుల, వితంతువుల పెన్షన్ 4000/, తీవ్ర వైకల్యం కలిగిన వారికి 15000/ పెంచాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 10న హైదరాబాద్ లో జరగనున్న “సింహగర్జన” బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వికలాంగులు,వితంతువులు,వృద్ధులు వేలాదిగా తరలివచ్చి మందకృష్ణ మాదిగ ఉద్యమానికి మద్దతు తెలుపుదాం, మన హక్కులు సాధించుకుందాం అనే నినాదంతో తయారుచేసిన పోస్టర్ ను, సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు పట్టణంలో జరిగిన సన్నాహక సమావేశంలో మంద కృష్ణ చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు పుల్లారావు, సుబ్బారావు, వెంకటేశ్వరరావు, భీమరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి విరాళాలు



**తెలంగాణ పత్రిక**

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలంలోని జేపల్లి గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట అభివృద్ధికి రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలసింగ్ 25వేల,విరాళం, మాడుగుల మండలం సుద్దపల్లి మాజీ సర్పంచ్ నరసింహ ఒక లక్ష 11 వేలు, జేపల్లి గ్రామానికి చెందిన మల్లెపాకుల వెంకటయ్య 10 వేలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దేవాలయ అభివృద్ధికి స్టీలు, సిమెంట్ ను విరాళంగా ప్రకటించారు. విరాళాలు అందజేసిన వారికి దేవలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు యువకులు తదితరులు ఉన్నారు.

## కలగాల బాలకృష్ణ దంపతులకు వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన

**-బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ వనమా రాఘవేంద్రరావు**



**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని, వారి నివాసానికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలగాల బాలకృష్ణ దంపతులకు వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి నివాసానికి వెళ్లి బాలకృష్ణ దంపతులను శాలువాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ రావు, ఈ కార్యక్రమంలో కొచ్చర్ల రామకృష్ణ ( ఆర్కె ), దాసరి నాగేశ్వరావు,నారకట్ల శేఖర్ కంచర్ల రామారావు, దుర్గాప్రసాద్. మరియు,సీతారాంపట్నం సేవియర్స్ యూత్,నామా నవీన్,నామా వినోద్,రమేష్,నాగరాజు,సుమంత్ బండ తదితరులు పాల్గొన్నారు .

## రైతుల కోసం పాదయాత్ర

**( తెలంగాణ పత్రిక ఆగస్టు 31 హనుమకొండ రిపోర్టర్)**



మాజీ చీఫ్ బీఆ ర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా దాస్యం వినయ్ భాస్కర్ మరియు స్టేషన్ ఘనపూర్ మాజీ ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ప్రజలతో ఇద్దరు కలిసి పాదయాత్ర ఆదివారం ప్రారంభంచారు ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ రైతుల కోసం చేసే పాదయాత్ర ప్రజలకు మంచి జరగాలిఅన్నారు రాజయ్య మాట్లాడుతూ ఎరువులు విత్తనాలు సకాలంలో అందించకపోతే తెలంగాణ ఉద్యమం ఆగదు అన్నారు ప్రజలతో సిద్ధంగా ఉన్నాం ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారుద.

## సర్పాలు అడవిలో విడిచిపెట్టిన ప్రాణధార ట్రస్ట్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 31 తెలంగాణ పత్రిక**



కొత్తగూడెం : ఇళ్లల్లో పట్టిన పలు రకాల సర్పాలను ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ సభ్యులు ఆదివారం అడవిలో వదిలిపెట్టారు ఈ సందర్భంగా ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు కొత్తగూడెం కార్పొరేషన్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతం కావడంతో సర్పాల సమస్య ఎక్కువగా ఉంటుంది.నిత్యం పాములు ఇంట్లోకి వచ్చాయని హెల్ప్ లైన్ కు ఫోన్లు వస్తూ ఉన్నాయి అందులోనూ వర్షాకాలం నీటి ప్రవాహం వల్ల సర్పాలు ఆవాసాలు కోల్పోయి ఇళ్లలోకి చేరతాయి ఈ కాలంలో రాత్రులు నేలపై నిద్రించకూడదు ,ఇంటి కిటికీలు తలుపులకు సన్నటి జాలి అమర్చు కోవడం మంచిది. రాత్రుళ్ళు టార్చ్ లైట్ వెలుగు ఉండాలి అని సూచనలు చేశారు. ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ సభ్యులు మధు, మహేష్,దత్తు,ముజఫర్, సంగయ్య,ప్రవీణ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పట్టిన సర్పాలను అడవిలో వదిలారు.

# తెలంగాణలో స్థానిక సమరానికి సర్వం సిద్ధం.. రెండో వారంలోనే నోటిఫికేషన్!

**-మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకే ఎన్నికలు,**
**-బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం,**
**-సెప్టెంబరు 10 నాటికి తుది ఓటర్ల జాబితా ఖరారు,**
**-సెప్టెంబరు 30 లోపు ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశం,**
**-అసెంబ్లీలో బిల్లుల ఆమోదం.. త్వరలో జీవో జారీ,**

**కల్లూరు ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)**



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సెప్టెంబరు రెండో వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి అనంతరం పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది. ఇందుకు సంబంధించిన రెండు కీలక బిల్లులను అసెంబ్లీలో ఆమోదించిన తర్వాత, సోమ లేదా మంగళవారం నాటికి జీవో జారీ చేయనుంది. ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తే, బీసీ స్థానాల కేటాయింపునకు తమకు వారం రోజుల సమయం అవసరమని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలిసింది. సెప్టెంబరు 30 లోపు ఎన్నికల ప్రక్రియను ముగించాలని హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు, ఎన్నికల సంఘం కూడా తన పనిని ముమ్మరం చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితాను సెప్టెంబరు 10 నాటికి ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశారు. దీని ప్రకారం, సెప్టెంబరు 6న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించి, 8వ తేదీన రాజకీయ పార్టీలతో సమావేశమై అభ్యంతరాలను స్వీకరిస్తారు. అనంతరం అన్ని పరిశీలనల తర్వాత 10న తుది జాబితాను ప్రకటిస్తారు. రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల నిర్వహణ విషయంలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. అడ్వొకేట్ జనరల్‌తో చర్చించిన తర్వాతే 2018 పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేసినట్లు మంత్రులు వెల్లడించారు. ఒకవేళ ఎవరైనా కోర్టుకు వెళ్లినా, తీర్పునకు లోబడే నడుచుకుంటామని వారు స్పష్టం చేశారు. ఏడాదిన్నరగా పాలక మండళ్లు లేకపోవడంతో నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులను తిరిగి పొందేందుకు ఈ ఎన్నికలు కీలకం కానున్నాయి,రిపోర్టర్ చెవుల నరేష్ సత్తుపల్లి నియోజకవర్గం,

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కొడకండ్ల ఆగస్టు 31 ( తెలంగాణ పత్రిక):**



పాలకుర్తి – చెన్నూరు రిజర్వాయర్ కు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎంఆర్వో యశస్వినీ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డిల చిత్రపటాలకు మండల కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని రైతులకు చిరకాలంగా ఎదురుచూస్తున్న చెన్నూరు–పాలకుర్తి రిజర్వాయర్ ప్రాజెక్టుకు స్థానిక ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి కృషి వల్ల రాష్ట్రకేబినెట్ శనివారం అసెంబ్లీలో ?1,015 కోట్ల నిధులతో ఆమోదం తెలపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం నిరంతరం కృషి చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూన్నామన్నారు. నియోజకవర్గ ప్రజల తరపున పలుమార్లు అసెంబ్లీలో రైతుల సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ చెన్నూరు రిజర్వాయర్ అత్యవసరతను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళారన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఇంచార్జి గంజి ప్రసాద్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, టౌన్ అధ్యక్షుడు మసురం రవిందర్, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, మండల యూత్ అధ్యక్షుడు దూది మేట్ల యాకేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు బొమ్మెర బోయిన మహేందర్ ఏఎంసీ డైరెక్టర్ వలబోజు రమేష్, బానోత్ యాకుబ్, నా యాక్, మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు, వంశీ, సీనియర్ నాయకులు, రవిందర్, నాయిని కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మత్తులు

**-మెరుగుపడిన బస్సు సౌకర్యం**
**– ప్రజలలో ఆనందం**

**కొడిమ్యాల, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)**





కోరుట్ల నుండి కొడిమ్యాల మీదుగా కరీంనగర్ వెళ్లే బస్సు మార్గం వర్షాల కారణంగా రోడ్డుప్రమాదకరంగా మారడంతో ఇటీవల అధికారులు బస్సు సర్వీసులను నిలిపివేశారు.ఈ కారణంగా మేడిపల్లి, కథలాపూర్, కొడిమ్యాల మండలాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గమనించిన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు ఏలేటి నరసింహారెడ్డి, బీజేపీ నాయకుడు పులి తిరుపతితో కలిసి సుమారు రూ.50,000 వెయ్యిల స్వంతంగా ఖర్చుచేసి రెండు కిలోమీటర్ల మేర దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. దాదాపు 60 నుండి 70 ట్రాక్టర్ ట్రిప్పుల మొరాన్ని రోడ్డుపై వేసి, బ్లేడ్ బండితో చదును చేశారు.ఫలితంగా రహదారి స్థితి మెరుగుపడి బస్సు తిరిగి నడిచే పరిస్థితి ఏర్పడింది.శనివారం రోజున స్థానికులు డిపో మేనేజర్‌కు బస్సు సర్వీసుల పునరుద్ధరణ కోసం వినతిపత్రం సమర్పించగా,అధికారులు వెంటనే స్పందించి మంగళవారం నుండి బస్సు సర్వీసులను పునఃప్రారంభించారు.ఓవైపు రహదారి మరమ్మత్తులు, మరోవైపు బస్సు సౌకర్యం పునరుద్ధరణతో పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రజాసేవా కార్యక్రమాలకు పలు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

## ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**కొత్తగూడెం ఆర్సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం నియోజకవర్గాల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు – భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. కావున జిల్లా ప్రజలందరూ తమ నియోజకవర్గ పరిధి ప్రకారం సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించి, భూసమస్యల పరిష్కారానికి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రేవూరికి పుట్టినరోజు శుభాకాంక్షలు

**-జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి. ప్రభాకర్**

**పరకాల నియోజకవర్గం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక**



పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఆపద్బాంధవుడు ప్రజల మనిషి ఓపిక సహనం అందరిలో నాలుకల పేదవాళ్ల ఇళ్లలో దీపమై అవినీతిపరుల ఆట కట్టిస్తూ నీతికి నిజాయితీకి మంచి మనసున్న మా ఎమ్మెల్యే అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జరిచేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తూ పోటీపడి నియోజకవర్గానికి ప్రభుత్వం నుండి అత్యధిక నిధులను తెచ్చి గ్రామాలలో సిసి రోడ్లు మంచినీటి సౌకర్యం సైడ్ డ్రైనేజీలు ఇంకా మౌలిక సదుపాయాలను కల్పిస్తు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉండే విధంగా చేస్తున్నందుకు అదేవిధంగా నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు లు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎక్కువ మొత్తంలో తెచ్చి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొదటి స్థానంలో ఉన్నా నియోజకవర్గం పరకాల నియోజకవర్గంలో అందరికీ సమాన న్యాయం జరగాలని పైరవీలకు తావు లేకుండా అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉండే విధంగా పాటుపడుతున్న అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఉన్నత పదవులు పొందాలని సాక్షాత్తు కొమ్మాల లక్ష్మీనరసింహస్వామిని వేడుకోవడం జరిగింది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## పూర్వ విద్యార్థి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం

హుజురాబాద్, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ సి 1994- 95 బ్యాచ్ పూర విద్యార్థి బొడిగ తిరుపతిగౌడ్ కుమారుడు బోడిగే సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు సందీప్ కు ఇద్దరు చిన్నారులు ఉండడంతో వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులందరు పూనుకున్నారు. తలా కొంత వేసుకొని పూర్వ విద్యార్థులు (మిత్రులు) కొందరు ఆదివారం వారి ఇంటికి వెళ్లి పిల్లల పేరున ఆర్థిక సహాయం(?10వేలు) అందజేశారు. చిన్ననాటి మిత్రుని కుటుంబము కష్టాల్లో ఉందని తెలుసుకొని చేదోడు వాదోడుగా ఉండాలని మంచి ఆలోచనతో పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి మిత్రుని కుటుంబానికి అండగా నిలవడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోరే కుమార్, గోస్కుల చందు, అలిసిరీ శశిభూషణ్, చీకోటి వెంకటరమణ, పిన్ రెడ్డి రాజేందర్ రెడ్డి, పూర్వ విద్యార్థి బొడిగ తిరుపతిగౌడ్ అతని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పై రాజకీయ నాయకులతో సమీక్ష



మెదక్ జిల్లా చిన్న శంకరం పేట. ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీలతో గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో దామోదర్ తెలిపారు ఆయన మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు సెప్టెంబర్ 2న తుది జాబితాసమర్పిస్తామని తెలిపారు. క్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



మెదక్ జిల్లాచిన్నశంకరంపేట: ఆగస్ట్ 31 (తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను ఆదివారం మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలో మెదక్-చేగుంట ప్రధాన జాతీయ రహదారిపై భాజపా కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల అధికార యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో జరిగిన దురదృష్టకర సంఘటన భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడినందుకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసినట్లు మం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా నాయకులు జనగామ మల్లారెడ్డి, సురేష్ గౌడ్, మూర్తి శంకర్, నైనా పోయిన దశరథం, రోడ్ల నరేందర్ రెడ్డి, ఆకుల రాజు, మేడి శ్రీనివాస్, ఉపాసన మంజుల, దర్జీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.ం

# వివేకానంద నగర్ గణేష్ మండపంలో వినాయక హెూమం

- మహా అన్నదానంతో భక్తిశ్రద్ధా కార్యక్రమం
-బహుజనంగా పాల్గొన్న భక్తులు
-వినాయకునికి ఘనమైన పూజలు

కొడిమ్యాల, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):





గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలోని వివేకానంద నగర్ కాలనీలో గణేష్ మండపం వద్ద ఆదివారం రోజు వైభవంగా మహాగణపతి హెూమం మరియు మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడినాయి. ఉదయం 10 గంటలకు వేదమంత్రోచ్చారణ మధ్య అర్చకులు గణపతికి హెూమాన్ని నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని, గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు మండప ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వివేకానంద నగర్ యూత్ ఆధ్వర్యం వహించగా, మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, వ్యాపారవేత్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు. అన్నప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, “వినాయకుడు అడ్డంకులను తొలగించేవాడు. గరికతో గణేశునికి పూజించడం వెనుక ఆధ్యాత్మిక విశిష్టత ఉంది. ఆయన మేధస్సును పెంపొందించేవాడు, ప్రతి మంచి ప్రారంభానికి అధిదేవత” అని తెలిపారు. కార్యక్రమం ముగింపులో దేవుని ప్రసాదాన్ని అందరికీ పంపిణీ చేశారు. గణేశ్ ఉత్సవాలలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు భక్తులలో భక్తిశ్రద్ధను పెంపొందిస్తున్నాయని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని వివేకానంద నగర్ యూత్ సభ్యులు ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు.

## వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరో 4 మోకాలు మార్పిడి ఆపరేషన్లు

వేములవాడ,ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.



వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఈ రోజు మరో 4 మోకాలు మార్పిడి ఆపరేషన్లు వైద్యులు దిగ్విజయంగా పూర్తి చేశారు., ఇప్పటి వరకు 48 మోకాలు మార్పిడి ఆపరేషన్లు జరిగాయనీ, వేములవాడ ప్రాంత ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ఈ ఆపరేషన్ల కోసం వేములవాడకు వస్తున్నారనీ, దాదాపు 100 మంది ఈ ఆపరేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని ఇకనుండి క్రమం తప్పకుండా ప్రతివారం మోకాలు మార్పిడి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

# ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి

తెలంగాణ పత్రిక /ఆగస్టు 31/ అడవిదేవులపల్లి:



2004 తర్వాతనియామకమైన ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు కాంట్రీ బ్యూటరి పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేశ్ అన్నారు.ఆదివారం హాలియలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన ఈ విధానాన్ని ఉద్యోగులకు తీసుకురావడం దుదృష్టకరం అన్నారు.దీని వల్ల ఎంతో మంది సిపిఎస్ ఉద్యోగుల జీవితాలు రోడ్డున పడ్డాయి అన్నారు.ఉద్యోగుల బ్రతుకులు షేర్ మార్కెట్ పాలు చెసిన ఈ విధానాన్ని తక్షణమే ఎత్తి వేయాలని అన్నారు.సిపిఎస్ విధానానికి ప్రత్యామ్నాయంగా యుపిఎస్,జీపీఎస్ భిన్నమైన విధానాలు తీసుకు కు వస్తుంది అన్నారు.దీనికి పాత పెన్షన్ విధానం ఒక్కటే న్యాయం చేస్తుందని అన్నారు.30 ఏళ్ల పై గా ప్రభుత్వ సేవలు అందిస్తున్న ఉద్యోగుల కు పెన్షన్ హక్కు అన్నారు. పెండింగ్ బిల్లులను కొంత చెల్లించడం హర్షణీయం అన్నారు.కానీ మిగిలిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఎన్నికల ముందు ప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు పెండింగ్ డీఏ లు చెల్లించి పి ఆర్ సి ఇవ్వాలని అన్నారు..ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు తదితరులు, పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు గణపురం నిరంజన్,నరం దాస్ దుర్గా ప్రసాద్,మన్నెం వెంకటేశ్వర్లు, వెంకన్న యాదవ్ తీరం దాస్ రవి,రహీం,అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ చీఫ్ బీ ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 31 హనుమకొండ రిపోర్టర్ )



29వ డివిజన్ వరంగల్ రామన్నపేట లోని రామ్నాథ్ కాలనీ చెందిన సూరి హైమావతి విద్యుత్ షాక్ సర్క్యూట్ పూర్తిగా కాలిపోవడం అక్కడ ఉన్న స్థానికులు దాస్యం వినయ్ భాస్కర్ తెలపడంతో వారు వెంటనే వచ్చి వారి ఇంటిని పరిశీలించి తన వంతు ఆర్థిక 10వేలు తక్షణమే సహాయం చేశారు వీరి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి నష్టపరిహారం 2 లక్షలు సాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదా0త్ నాయకులు షిప్ రాము శేఖర్ జగన్ రమేష్ క్రాంతి చందు రాజు రెహమాన్ జావిద్ సారంగం సమ్మయ్య చందర్ నాగమణి తేసిన్ ప్రసాద్ రాకేష్ అరుణ్ పాల్గొన్నారు.

## బీసీ సంఘం నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు

మంచిర్యాల జిల్లా ఆర్ సి, తుడుం జితేందర్,
“తెలంగాణ పత్రిక” ఆగస్ట్ 31:



జన్నారం మండల కేంద్రంలో ఆదివారం అఖిలభారత బిసి సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య బీసీ సంఘం తరపున హైదరాబాద్ రవీంద్ర భారతిలో యుద్ధభేరి కార్యక్రమం సందర్భంగా జన్నారం మండల బీ సి సంఘం తరపున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలోని బీసీ కులాల వారికి స్థానిక సంస్థలు 42 శాతం రిజర్వేషన్లు విద్య ఉద్యోగాల్లో ప్రమోషన్లలో చట్టసభల్లో 50 శాతం 9వ షెడ్యూల్ లో చేర్చడం ద్వారా రిజర్వేషన్లు కల్పించాలని. వినాతి పత్రం ద్వారా జన్నారం మండలం బీ సి సంఘం అధ్యక్షుడు గూడా అశోక్. కోరారు. ఈ కార్యక్రమంలో బీ. సి. కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కార్ల నరసయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, జన్నారం మండల బిసి సంఘం ప్రధాన కార్యదర్శి సంద గోపాల్, బాదంపల్లి ఎంపీటీసీ కాసెట్టి రాజన్న, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్రపు పురుషోత్తం, పొనకల్ మాజీ ఎంపీటీసీ రాగుల శంకర్, జిల్లాల మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, సామాజికవేత్త శ్రీరాముల భూమా చారి, బీసీ సంఘం నాయకుడు మామిడి విజయ్. ఎం సత్యం, టూ వీలర్స్ మెకానిక్ సంఘం అధ్యక్షుడు బాలిన మధు, ఎం శ్రీనివాస్, గూడెల్లి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## “ సదాశివనగర్ నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక!

ఎల్లారెడ్డి, ఆగస్టు31(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ నూతన ప్రెస్ క్లబ్ ను ఆదివారం రైతువేదికలో మండల పత్రిక విలేకరుల సమక్షంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన వారిలో మండల అధ్యక్షుడిగా వడ్ల మురళి,ఉపాధ్యక్షుడిగా దొడ్లే కృష్ణారావు,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫిక్,కోశాధికారిగా మామిడ్ల లింగం,ప్రధాన సలహాదారుడు బొల్లిపల్లి నర్సాగౌడ్,కార్యవర్గ సభ్యులుగా భాస్కర్ రావు,ఆనంద్,ఆశన్న,విజయ్ కుమార్,వెంకట్ స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జర్నలిస్టుల సమిష్టిగా కలిసిమెలిసి ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దెందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి 60 వేలు సహాయం

-పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

తాండ్ర గ్రామానికి చెందిన లష్కర్ శ్రీను గత కొన్ని రోజులుగా క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ,అతనికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు,అతని పదవ తరగతి బ్యాచ్ మిత్రులు మృతి చెందిన శ్రీను కుటుంబానికి అండగా నిలిచారు,మిత్రులు ఆర్థిక సహాయంతో ముందుకు వచ్చి ఇద్దరు కూతుర్ల పేరు మీద 60 వేలు ఫిక్స్ డిపాజిట్ చేయటం జరిగింది. పిల్లలపై చదువులకు ఆర్థికంగా అండగా ఉంటామని మిత్రులు తెలిపారు ఈ కార్యక్రమంలో బండి సుదర్శన్, కె రవి, జూనియర్ అసిస్టెంట్ ఎ రాజు, గంగాపురం రాజు, తడక శేఖర్, రమణమ్మ, నాజియా, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో అభివృద్ధి పనులు శరవేగం

వేములవాడ, ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.



వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ పరిసరాల్లోని ఓపెన్ స్లాబ్ నిత్య కళ్యాణం, చండీ హెూమం, సత్యనారాయణ స్వామి వ్రతం వంటి పూజలు నిర్వహించేందుకు అవసరమైన మార్పులు చేపట్టారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి (ఈవో) ఎల్ రమాదేవి ఈ పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ, భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సూచనలు అందిస్తున్నారు. సంబంధిత అధికారులకు తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## నిరుపేద వ్యక్తికి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసిన వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 31)



మండల కేంద్రమైన రేగోలోని కళావతి అనే నిరుపేద వ్యక్తికి తన సొంత డబ్బుల ను ఒక నిరుపేద కుటుంబం బాగుపడడం కోసం వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో తన వంతు ఆర్థిక సాయం 20 వేల రూపాయలను నిరుపేద రాయులైన కళావతికి అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటు బాయ్, వాసవి క్లబ్ మండల అధ్యక్షులు వినయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ గున్న వెంకటేశం, వాసవి క్లబ్ ట్రెజర్ గున్న శివకుమార్ ,వట్పల్లి డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా, ఫాజిల్, రేగోడు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శంకరప్ప, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ రాధా కిషన్ గుప్తా, నాయకులు మల్లికార్జున్, నాగప్ప గారి దశరథం, ఔసలి శంకర్, తదితరులు పాల్గొన్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# హైదరాబాద్ లో గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)**

హైదరాబాద్, గాజుల రామారావు బజార్ లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ నివాసం వద్ద అపార్ట్మెంట్ లో అపార్ట్మెంట్ వాసులు అందరు కలిసి ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ఆదివారం ఉదయం కాలనీ ప్రజల తో కలిసి పూజా కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరు సుఖ సంతోషాల తో ఉండాలి అని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు డాక్టర్ మట్టా దంపతులు.

# ఇజ్రాయిల్ లో వైభవంగా వినాయకుని ఉత్సవాలు



**నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక)**

ఇజ్రాయిల్ లో తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు.. వినాయకుడిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.. భరతనాట్యం కూచిపూడి లాంటి సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఇజ్రాయిల్ కు చెందిన కళాకారులు ప్రదర్శించారు. కోలాటం భక్తి పాటలతో అక్కడి జనాలు ఆకట్టుకున్నారు. ఇతర హరే రామ హరే కృష్ణ వారు తెలంగాణకు చెందిన మహిళలు సైతం ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు.. గణపతి లడ్డూను వేలం పాటలో కమ్మర్ పల్లి కి చెందిన గుగ్గిళ్ళ దేవరాజ్ 52 వేల రూపాయలకు దక్కించుకున్నారు. పూజా కార్యక్రమంలో భారత రాయబార కార్యాలయ అధికారి శ్రీధర్ దంపతులు , ఇండియన్ కల్చరల్ సెంటర్ డైరెక్టర్ సయాని నారాయణ్ , అసోసియేషన్ అధ్యక్షులు సోమరవి ఉపాధ్యక్షులు రాకేష్ , కోశాధికారి చాట్ల సాయి కుమార్ , బోర్డు మెంబర్ బొమ్మకంటి మహేష్ గౌడ్ , నవీన్, ఎల్లె ప్రసాద్ ,మల్లెల గంగాధర్ సత్య ప్రసాద్ పి.చిన్నయ్య జగన్ నగేష్ శివ రావు రీగల్ దూడ రవి సాక్షి గంగాధర్ బాబూరావు సునీల్ కొమ్ముల శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ భక్తులకు అన్నదానం చేసిన కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి



**కూకట్‌పల్లి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)**

బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీనగర్, ఇంద్రనగర్ తదితర ప్రాంతాల్లో గణేష్ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలలోని వినాయకులను ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహా, శ్రీ శ్రీ నగర్ అధ్యక్షుడు దుర్గేష్, జనరల్ సెక్రెటరీ కిట్టు, ఇంద్రనగర్ మాజీ అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి, క్యాషియర్ రాజు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, మురళి యాదవ్, మాదరి శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై డి.హరిత

**-మహా అన్నదాన, విగ్రహ దాత మద్దినేని లోకేష్ చౌదరి**

**కల్లూరు ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక) :**



మండల పరిధి లింగాల గ్రామం ప్రముఖ బొడ్రాయి సెంటర్ లో గల బీసీ కాలనీలో వినాయక విగ్రహ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయకున్ని ఐదు రోజులు పూజించుకొని చివరి రోజు వినాయక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరు మహిళా ఎస్సై డి హరిత చేతులు మీదుగా ప్రారంభించారు అనంతరం ఆమెకు మద్దినేని లోకేష్ చౌదరి శాలువాలతో ఘనంగా సత్కరించారు అందులో భాగంగా సుమారుగా ఈ అన్నదాన కార్యక్రమం 500 మందికి ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరులు మద్దినేని లోకేష్ చౌదరి మీడియాతో అన్నారు ఈ మహా అన్నదాన కార్యక్రమంతో పాటు విగ్రహ దాత మద్దిలేని లోకేష్ చౌదరి అని కమిటీ సభ్యులు తెలిపారు అనంతరం మద్దినేని మీడియాతో మాట్లాడుతూ ఈ ఒక్క కార్యక్రమమే కాకుండా గ్రామంలోనే పలు చుట్టుప్రక్కల గ్రామాల వారికి కూడా అన్నదానానికి విరాళంగా బియ్యాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తన ఆనందాన్ని చాటుకున్నారు అట్టి విరాలు నేను ఇస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉందని లోకేష్ చౌదరి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి మంగపతి మద్దినేని లోకేష్ చౌదరి ఏనుగు సత్యం బాబు దేవరపల్లి భాస్కరరావు దేవరపల్లి నాగప్రసాద్ మద్దినేని గోపాలరావు ఏపూరి సాంబశివరావు మద్దినేని శ్రీనివాసరావు తక్కెళ్ళ పాటి ప్రసాదు మునిగంటి బాబు గణేష్ నవీన్ ప్రముఖ బిల్డింగ్ మేస్త్రి నరసింహారావు సిహెచ్ మోహన్ రావు పుల్లారావు రమేష్ వినాయక విగ్రహ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లంబాడి సామాజిక ప్రజలారా ఇప్పటికైనా మేలుకోండి

**-పార్టీల మరియు కుల సంఘాల అతీతంగా తరలిరండి.**

**-మన లంబాడి ద్రోహి తెల్లం వెంకట్రావు, సోయం బాబు రావుల దిష్టి బొమ్మలను ప్రతి తండా లో మండల కేంద్రాలలో లో, జిల్లా కేంద్రాలలో దహనం చేసే కార్యక్రమాన్ని.చేపట్టడి**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వం తెల్లం వెంకట్రావు, సోయం బాబూరావుల పై వేటు వేస్తారా లేదా రేపు జరగబోయే స్థానిక సంస్థల్లో మా సామాజిక ప్రజల నిర్ణయం ప్రకారం తగిన బుద్ధి చెప్పాలా,సీఎం, ఎంపీ , ఎమ్మెల్యే , మంత్రుల క్యాంప్ ఆఫీస్ లను ముట్టడించండి. వివిధ పార్టీ లో ఉన్నా మన సామాజిక వర్గ ఎమ్మెల్యే, ఎంపీ,లను అలాగే మన ఓట్లతో గెలిచిన ఇతర కులాల ఎమ్మెల్యే, ఎంపీ , మంత్రులను గ్రామాలలో, తండాలాలో పర్యటన చేసినప్పుడు అడ్డుకోండి.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో మన రిజర్వేషన్ గురించి గౌరవ ముఖ్యమంత్రి కి గౌరవ స్పీకర్ గారికి అసెంబ్లీ సాక్షిగా గళం విప్పి మాట్లాడే విధంగా మన ఓట్లతో గెలిచినా ఎమ్మెల్యే, మంత్రులను నిలదీయండి.మన రాష్ట్రము లో ఎవరైతే మన లంబాడి సామాజిక వర్గ ఓట్లతో సుమారు 60 నియోజకవర్గలలో గెలిచి, ఇందిరమ్మ రాజ్యం అంటే గిరిజన లంబాడి ప్రజలని అలాగే కెసిఆర్ ప్రభుత్వాని ఓటమి రుచి చూపించింది లంబాడి సామజిక ప్రజలని సీఎం,రేవంత్ రెడ్డి, ఎన్నో పర్యాయాలు మీడియా ముందు చెప్పడం జరిగింది . అలాంటప్పుడు ఈ కాంగ్రెస్ పార్టీలో ఉన్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు అసెంబ్లీ సాక్షిగా మన ఓట్లతో గెలిచినా ఇతర కులాల కేంద్ర రాష్ట్రల ప్రజా ప్రతినిధులను మరియు మన రిజర్వేషన్లతో గెలిచిన మన సామాజిక వర్గ ప్రజాప్రతినిధులను పీఎం,మోడీ,సీఎం,రేవంత్ రెడ్డి వివరించాలని కోరండి. .ఇప్పుడు మనం కాంగ్రెస్ పార్టీ, బిజెపి, బి ఆర్ ఎస్,కేంద్ర, రాష్ట్రాల ప్రజా ప్రతినిధులను నిలదీయకపోతే ఇప్పటికే సమాజంలో లంబాడి ప్రజలను దొంగల లెక్క చూస్తున్నారు మనమేదో వాళ్ళ యొక్క ఆస్తులు అంతస్తులు దోచుకున్నట్టు పదవులు లాగేసుకున్నట్టు అక్రమంగా రిజర్వేషన్ సంపాదించుకొని ఉద్యోగాలు సంపాదించుకున్నట్టు చూస్తున్నారు. అలాగే పొంగులేటి శీనన్న ప్రధాన అనుచరుడైన తెల్లం వెంకట్రావును, సోయం బాబురావును పార్టీ నుంచి సస్పెండ్ చేసి పార్టీ సభ్యత్వం రద్దు చేసే వరకు పోరాడుదాం. మనం సంపాదించిన సంపద, మనం పొందిన ఉద్యోగాలు, పదవులు అక్రమం కాదు సక్రమం అని సీఎం , మంత్రులు, ఎమ్మెల్యే, లు సభ వేదికగా చెప్పాలని నిలదీద్దాం, అడ్డుకుందాం పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" తెల్లం వెంకట్రావు భద్రాచలం నుండి బయటకు రాకుండా బుద్ధి చెప్పండి.

# కల్లుగీత కార్మికసంఘం మండలాధ్యక్షునిగా నర్మెట శేఖర్

**కొడకండ్ల ఆగస్టు 31( తెలంగాణ పత్రిక):**





కల్లుగీత కార్మికసంఘం మండలాధ్యక్షునిగా నర్మెట శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలకేంద్రంలోనీ గౌడ కమ్యూనిటీ భవనంలో కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ దేశగాని శ్రీశైలం అధ్యక్షతన ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించగా మండల అధ్యక్షులుగా నర్మెట శేఖర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శిగా పనస శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులుగా జలగం సోమన్న , దేశగాని సోమయ్య, ఉపాధ్యక్షులుగా దేశగాని సైదులు, నర్మెట శ్రీను, బొమ్మగాని వెంకన్న కార్యదర్శులుగా నూనెముంతల మనోహర్,గిరగాని యాకన్న, కోశాధికారిగా బిసు సమ్మయ్యలను తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్మెట శేఖర్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఐక్యంగా ఉండాలని, సుమారుగా రాష్ట్రం లో 75 లక్షల మంది గౌడ కులస్తులే ఉన్నారని, గౌడ కులస్తులు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం దిశగా పోరాడొచ్చని, సర్వాయి పాపన్న రక్తమే పోరాడే రక్తమని, ప్రాణాలకు తెగించి 30 అడుగుల తాటిచెట్టును రోజుకు రెండు సార్లు ఎక్కి, కత్తిమీద సాము అయినటువంటి వృత్తి మన గౌడవృత్తి చాలా గొప్పదని కొనియాడారు. గౌడ కులస్తులు బానిస బతుకులు కాదని ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని నడిపిస్తు పరిపాలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మొండ్రాయి , లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం, రామవరం ,పాకాల, కొడకండ్ల, రంగాపురం,నర్సింగాపురం ,ఏడునూతుల గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు , డైరెక్టర్ లు ,సభ్యులు, గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్న, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ , సీనియర్ జర్నలిస్ట్ బాల్నే వెంకన్న, గోపా అధ్యక్షులు కారుపోతుల దయానంద్ ,దూలం సతీష్ , పల్లె ఉప్పలయ్య,చంద్రమౌళిలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపంలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు

**-అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మన్ వలస నీలయ్య.**

**పెద్దపల్లి జిల్లా,ఆర్సిఆగస్టు31 (తెలంగాణ పత్రిక)**





సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో గల పూసాల గ్రామంలో భక్త మార్కండే దేవాలయంలో గణపతి నవరాత్రుల సందర్భంగా చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో వినాయక విగ్రహం వద్ద ఆదివారం మహిళలు కుంకుమ పూజ కార్యక్రమము అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గణనాథుని ఆశీస్సులు ఉండాలని మొక్కుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణేశుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు.చైర్మన్ మాట్లాడుతూ,గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరంగా విగ్రహాన్ని ప్రతి సంవత్సరము కొనసాగిస్తున్నాము.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్స భాస్కర్,ప్రధాన కార్యదర్శి పెగడ కిషన్,దేవాలయ కోశాధికారి నల్ల శంకర్,ఎలగం శ్రీనివాస్,బుర్ర సునీల్,కట్టగోని అజయ్ గౌడ్, పెగడ శ్రీనివాస్,బూర్ల శ్రీధర్,పెగడ శ్యాంసుందర్,జూలూరి శ్రీనివాస్, పెగడ చందు,కార్తీక్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్ఐకి ఘనసన్మానం

**-సీసీ కెమెరాల కోసం రూ.3000 విరాళం**

**కొడిమ్యాల ఆగస్టు 31. తెలంగాణ పత్రిక..**



జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల సురేష్ ఆధ్వర్యంలో ఈరోజు పద్మశాలి సేవా సంఘం భవనంలో కొడిమ్యాల ఎస్.ఐ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘం తరపున రూ.3000 లను సీసీ కెమెరాల కోసం విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు గంగాధర్, గోపి, మదయ, మురళి మోహన్, చంద్రమౌళి, దేవరాజం, గణేష్, లక్ష్మీరాజం, గంగాధర్ తదితర కుల బంధువులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఎస్ సి డి డి కస్తాల సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కరాటే వేణు మిత్ర బృందం

**తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 31:**

ఖమ్మం కలెక్టరేట్ షెడ్యూల్ కులాల అభివృద్ధి జిల్లా డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన కస్తాల సత్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పదవీకాలమంతా నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి సహచరుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆయనకు ఈ సందర్భంగా సహచరులు, మిత్రులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న కరాటే వేణు వారి మిత్రబృందం సత్యనారాయణ ని ప్రత్యేకంగా సన్మానించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మిత్రబృందం సభ్యులు మాట్లాడుతు సత్యనారాయణ సుదీర్ఘ సేవా



ప్రస్థానంలో అనేకమంది యువ అధికారులకు స్ఫూర్తిగా నిలిచారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, కఠినతను పాటించడంతో పాటు సహచరుల పట్ల సానుభూతి, మానవీయ విలువలను కాపాడుతూ అందరికి ఆదర్శంగా నిలిచారు" అని పేర్కొన్నారు. తన పదవీ జీవితం ముగిసిన సందర్భంగా సత్యనారాయణ గారు కూడా మాట్లాడారు. "ప్రతీ ఉద్యోగికి పదవి అనేది తాత్కాలికం కానీ, మనం చూపిన నిజాయితీ, మానవత్వం మాత్రం శాశ్వతంగా నిలిచిపోతాయి. పదవీ విరమణ తరువాత కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా నేను కృషి చేస్తాను" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అధికారులు, మిత్రులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం అందరినీ అలరించింది.

# వక్ఫ్ ఆస్తులను బీసీలకు పంచిపెట్టే దమ్ము రేవంత్ సర్కార్ కు ఉందా

**ఇందూర్ బీజేపీ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 31, (తెలంగాణ పత్రిక)**

కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్ పైన ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మీడియా పాయింట్ వద్ద కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన బీసీ కుల గణన లెక్కలు ఒక తప్పుల తడక అన్నారు. ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం హిందూ బీసీలు 46.25 % అని ముస్లిం బీసీలు 10.8% అని తేల్చి ముస్లింలను బీసీ వర్గంలో చేర్చి బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. బీసీ బిడ్డల రిజర్వేషన్లను ముస్లింలకు పంచి పెట్టె రేవంత్ సర్కార్ కు ముస్లింల వక్ఫ్ భూములను బీసీ బిడ్డలకు పంచె దమ్ము ఉందా అని ప్రశ్నించారు.. ఇది బీసీ డిక్లరేషన్ బిల్ కాదు ఇది ముస్లిం రిజర్వేషన్ బిల్ అన్నారు, మతపరమైన ఈ



రిజర్వేషన్లను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని స్పష్టం చేశారు. మతం ఆధారంగా ఇచ్చే రిజర్వేషన్‌ను ఎప్పటికీ అంగీకరించలెమని 42 శాతం మొత్తం రిజర్వేషన్ బీసీలకే రావాలని డిమాండ్ చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, నిజంగా ప్రేమ ఉంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా ఏ తుంగలో తొక్కారో సమాధానం చెప్పాలన్నారు.. ఏటా 20 వేల కోట్ల చొప్పున లక్ష కోట్ల సంక్షేమ నిధి ఎక్కడ..? పోయిన సంవత్సరం బడ్జెట్ లో కేవలం 9200 కోట్లు మాత్రమే పెట్టి బీసీలను మోసం చేసినందుకు క్షమాపణ చెప్పలన్నారు. బీసీలకు 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఎన్ని ఇచ్చారో ప్రభుత్వం లెక్కలు చెప్పాలి..? వెంటనే బీసీలకు వడ్డీ లేని 10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఫీ రియంబర్స్ మెంట్ విడుదల చేయక బీసీ బిడ్డలు చదువుకు దూరం అవుతున్నారని వెంటనే ప్రభుత్వం ఫీ రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ ఉంటే ముందు ముస్లింలను 10% బీసీ రిజర్వేషన్ నుండి తొలగించాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని లేదంటే ఏ స్థానిక ఎన్నికల కోసం కాంగ్రెస్ ఈ డ్రామాలు ఆడుతున్నారో అదే స్థానిక ఎన్నికల్లో బీసీ బిడ్డలు కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయం అని హెచ్చరించారు..

# మల్లికార్జున నగర్ కాలనీలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం



**పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక**

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు భక్తిశ్రద్ధల మధ్య మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్చారణలతో మహాగణపతి హోమం జరిగింది. అనంతరం మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేయగా వేలాది మంది



అన్నప్రసాదం స్వీకరించి గణనాథుడి కృపకు పాత్రులయ్యారు. రుద్ర సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు గత పదేళ్లుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ గణనాథుడిని వివిధ అవతారాల్లో అలంకరించడం, భజన బృందాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. భక్తుల సహకారం, కాలనీవాసుల భాగస్వామ్యంతోనే ఈ వేడుకలు విజయవంతంగా జరుగుతున్నాయని వారు అన్నారు. గణనాథుడి



ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం, సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించిన నిర్వాహకులు, సమాజంలో ఐక్యతను పెంపొందించే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# రహదారి మధ్యలో రైలింగ్ ను తొలగించిన హైడ్రా





**సంబరాలు చేసుకున్న స్థానికులు**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట31 తెలంగాణ పత్రిక :**

మధురానగర్లో మార్గం మెరుగైంది.దారి మధ్యన వేసిన రైలింగ్ ను హైడ్రా తొలగించడం తో రోడ్డువిశాలంగా మారింది.మధురానగర్ మధ్యన ఒకప్పుడు ఓపెన్ గా వున్న వరద నీటి కాలువను బాక్సు డ్రైన్ గా మార్చారు. కాలువ మీద ఉన్న స్లాబ్ పై రైలింగ్ ఏర్పాటు చేసారు.యిప్పుడు అదే ట్రాఫిక్ కు అంత రాయంగామారింది.రైలింగ్ మధ్యలో బైక్స్ పరికించేయడమే కాకుండా ఇరువైపులా బైకులు,కార్లు పార్కింగ్ చేయడంతో దారి పొడుగునా రాకపోకలకు ఆటంకంగా మారింది.ఇల్లకు,షాప్ లకు వచ్చిన వాళ్లు పెద్ద సంఖ్యలో వాహనాలు ఇరువైపులా పార్కింగ్ చేయడంతో విశాలమైన రహదారి ఇరుకుగా మారిపోయింది.బయట కాలనీ వాళ్ళు కూడా వాహనాలు అక్కడ పార్కింగ్ చేయడం, ట్యాక్సీ వాళ్ళు వాహనాలు అక్కడ నిలపడం తో కాలనీ వాసులకు ఆ మార్గంలో వెళ్ళడం ఇబ్బందిగా మారింది.ఇక పాఠశాలల వేళ స్కూల్ బస్సులు కూడా ఆ దారిన వెళ్లలేని పరిస్థితి..

**-హైడ్రా ప్రజావాణిలో కాలనీ వాసుల ఫిర్యాదుతో..**

ఈ అవస్థలను దశాబ్దాలుగా భరించిన కాలనీ వాసులు చాలా సార్లు ట్రాఫిక్ పోలీసులను ఆశ్రయించారు.హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. వాహనాల పార్కింగ్ తో ఇరుకుగా మారిన రహదారి ఫోటోలతో సహా అధికారులకు చూపించారు.ఫిర్యాదును పరిశీలించిన హైడ్రా అధికారులు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులను గమనించారు.స్లాబ్ దృఢంగా ఉన్నదని నిర్ధారించుకున్నారు.ఐదు అడుగుల వెడల్పుతో 900ల మీటర్ల మేర వేసిన రైలింగ్ ను తొలగించడంతో ఇరు వైపులా వాహనాల పార్కింగ్ కు అవకాశం లేకుండా అయ్యింది.దీంతో రోడ్డు వెడల్పు పెరిగింది..

**-సంబరాలు చేసుకున్న కాలనీ వాసులు..**

మధురానగర్ మధ్యలో ఉన్న బాక్సు డ్రైన్ పై రైలింగ్ ను హైడ్రా తొలగించడంతో రోడ్డు వెడల్పు పెరిగిందని కాలనీ వాసులు సంబరాలు చేసుకున్నారు.రోడ్డు మధ్యలో రైలింగ్ కి ఇరువైపులా వాహనాల పార్కింగ్ కు అవకాశం లేకపోవడంతో స్కూల్ బస్సులు, అంబులెన్సులు సులభంగా రాకపోకలు సాగించడానికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా అయిందని ఆనందం వ్యక్తం చేశారు. మధురానగర్లో ఉన్న పాఠశాలలకు సులభంగా వెళ్లడానికి వీలు పడిందని పలువురు పేర్కొన్నారు.హైడ్రాను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు.ఫిర్యాదు చేసిన వెంటనే క్షేత్రస్థాయిలో ఇబ్బందులను పరిశీలించి సమస్యను పరిష్కార చైనా హైడ్రా అధికారులకు అభినందనలు తెలిపారు..

# ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పదు



**మెదక్ జిల్లాచిన్న శంకరంపేట. ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )**

ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పదని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు. చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబు గా పనిచేసిన నరసింహారావు ఆదివారం పదవి విరమణ కార్యక్రమం స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగింది కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ 33 సంవత్సరాలు పోలీసు వ్యవస్థలో పనిచేసి అంకితభావంతో నిబద్ధతతో ఉద్యోగ ధర్మం పనిచేసే వారి సేవలు మరువలేమని తెలిపారు ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన నరసింహారావు దంపతులను ఘనంగా. శాలువాతో మెంటోళ్ళతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్ రామాయంపేట సిఐ. వెంకట్ రాజా గౌడ్ ఎస్సైలు నారాయణ గౌడ్ చైతన్య కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సేవ సంఘం ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 31:**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున గ్రామ పురహితులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు) ఆధ్వర్యంలో గణపతి హోమం సామూహిక కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్యాల రాజిరెడ్డి, లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి, నెవురి రాజేందర్ రెడ్డి, కామెడీ సంజీవరెడ్డి, లక్కిరెడ్డి జీవన్ రెడ్డి, ముత్యాల పోచిరెడ్డి, తోపాటు మహిళలు కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గంలో

# వినాయక మండపాల సందర్శన

**-అన్నదానంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి**



**పటాన్చెరు నియోజకవర్గం ఆగస్టు 31 తెలంగాణ పత్రిక**

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు ఈరోజు పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జయలక్ష్మి నగర్, కిష్టారెడ్డిపేట్, కృష్ణ నగర్, ఇక్రిశాట్ కాలనీ, సి.బి.ఆర్ కాలనీ, సాయి కాలనీ తదితర ప్రాంతాలను సందర్శించారు. అలాగే రామచంద్రపురం ప్రాంతంలోని స్నేహ అపార్ట్మెంట్, ఘనసేన, రామచంద్రపురం రెడ్డి నగర్, సండే మార్కెట్ ప్రాంతాల్లో ఏర్పాటైన వినాయక మండపాలలో గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, భక్తజనులతో కలసి భోజనం చేసి వారికి ఆశీర్వచనాలు అందించారు.

## లంబాడీలపై కాంగ్రెస్ కుట్రలకు పాల్పడుతోంది

## ఎల్.హెచ్. పి. ఎస్ అధ్యక్షులు బాదావత్ శ్రీనివాస్ నాయక్

**జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 31 తెలంగాణ పత్రిక :**



లంబాడీలపై కాంగ్రెస్ కుట్రలకు పాల్పడుతోందని లంబాడి హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీనివాస్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్నారంలో ఆయన మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తీసేయాలని సుప్రీం కోర్టు కు వెళ్ళిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, సోయం బాపురావు చర్యలను ఖండిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ కుట్రలను పార్టీలకు అతీతంగా ఎదుర్కొంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు అజ్మీర బద్రీ నాయక్, బాబూలాల్ నాయక్, శ్రీను నాయక్,సాయి కిరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## నూతన ఎంపీడీఓ గా భాద్యతలు చేపట్టిన శ్రీ. బి. రంజిత్ కుమార్



ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 31:

శ్రీ. బి. రంజిత్ కుమార్ పదోన్నతి లో భాగంగా ఏన్కూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి( ఎంపీడీవో), ఏన్కూర్ గా శనివారం భాద్యతలు చేపట్టారు, వీరు గతంలో వేంసూరు మండలంలో ఎంపీఓ గా పనిచేశారు వీరికి రిడిప్లాయిమెంట్ గా వీరికి పదోన్నతి పొందారు. ఈ కార్యక్రమం లో అందరూ పంచాయితీ కార్యదర్శులు, సూపరింటెండెంట్ కృష్ణ,కంప్యూటర్ ఆపరేటర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల




ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 31:

సెప్టెంబరు 10వ తేదీ నాటికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని ఆదేశిస్తూ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ సెప్టెంబరు 6 తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు ప్రచురించాలి సెప్టెంబర్ 6 తేదీన నుంచి 8 తేదీన వరకు అభ్యంతరాలు, వినతుల స్వీకరించాలి 8 తేదీన జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మండల స్థాయిలో ఎం పీ డీ వో లు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి 9 తేదీన అభ్యంతరాలు, వినతులు పరిష్కరించాలి 10 తేదీన తుది ఓటర్ల, తుది పోలింగ్ కేంద్రాల జాబితాలు ముద్రించాలి.

## చింతగూడెం,వినాయక కుడీవిగ్రహం వద్ద

**-మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన, దుర్గం నారాయణ,**

కన్నాయిగూడెం, తెలంగాణ పత్రిక ఆగస్టు 31.(జిల్లా బ్యూరో)



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల్ చింతగూడెం గ్రామ పంచాయతీలోని యాదవ్స్ కాలనీ లో వినాయకుడి బొమ్మ వద్ద మహా అన్నదాన కార్యక్రమం పెట్టించిన చింతగూడెం బి అర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ దుర్గం నారాయణ వినాయకుడికి దుర్గం నారాయణ /శ్రీదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు,

## ఎడ్ బిడ్ చెరువును పరిశీలించిన అధికారులు

ముధోల్,31ఆగస్టు(తెలంగాణ పత్రిక):



మండలంలోని ఎడ్ బిడ్ తోర్ చెరువును ఆదివారం ఇరిగేషన్ ఎఈ దేవేందర్, ఆర్ఐ నారాయణ్ రావు పటేల్, ఎంపీడీవో శివకుమార్ పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తోర్ చెరువు పూర్తిగా నిండిపోవడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో అధికారులు చెరువు పరిశీలించి తగు జాగ్రత్తలను తీసుకుంటామని గ్రామస్తులకు తెలియజేశారు. గతంలో మిషన్ కాకతీయ పనులతో నామమాత్రంగా చెరువు పనులను నిర్మించారని గ్రామస్తులు ఆవేదన చెందారు. దీంతో భారీ వర్షాలకు చెరువు గండి పడే అవకాశం ఉందని ఆరోపిం చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ కాకతీయ పేరిట నామాత్రంగా పనులను చేశారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి అన్నారు. తోర్ చెరువు గండి పడితే 100 ఎకరాల్లో పంటలు నష్టపోతార ని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా తో ర్ చెరువు పూర్తిగా నిండి ఉండడంతో గ్రామస్తులకు ముందస్తు సలహాలు ,సూచనలను అధికారులు అందజేశారు.

## శ్రీ సత్య సేన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా లక్ష్మి గణపతి హెూమం

భీమారం తెలంగాణ పత్రిక ఆగస్టు 31:



భీమరం మండల కేంద్రంలోని శ్రీ సత్య సేన యూత్ గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో భాగంగా ఘనంగా లక్ష్మి గణపతి హెూమాన్ని ఆదివారం గ్రామ ప్రజలకు అభ్యుదయాన్ని,సమృద్ధిని కలిగించాలని ఈ హెూమాన్ని ప్రత్యేకంగా యూత్ సభ్యులు నిర్వహించారు. గణపతులు మహాగణపతి,వాతాపి గణపతి,విద్యగణపతి,విజయగణపతి,ఇలా చాలా రకాలుగా ఉన్నారు.అందరికి అవసరమైన వానినందిస్తూ అందరి చేత పూజలందుకునే గణపతి లక్ష్మిగణపతి.చదువులు,వ్యాపారాలు,ఆరోగ్యాలు,ఆరాధనలు,అన్నదానాలు అన్ని ధనంతోనే ముడిపడి ఉన్నాయి.అందువల్ల లక్ష్మిగణపతిని ఆరాధిస్తే విద్యా,విజయం,ధనం అన్నీ చెందుతాయని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు...

## రైల్వే కాలనీలోనిగణనాధుని విగ్రహం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం..ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించిన మహిళలు

( తెలంగాణ పత్రిక ఆగస్టు 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





స్థానిక కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని గణనాథుని విగ్రహం వద్ద ఆదివారం ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాన్ని మహిళలు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.హాజరైన భక్తులు గణనాథునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి గణనాథుని యొక్క దీవెనలు ఆశీస్సులు తమపై మెండుగా దండుగా అందించాలని ఆకాంక్షించారు.గణనాథుని యొక్క విగ్రహం వద్ద మహిళా మణులు అధిక సంఖ్యలో హాజరై గణనాధుని కి ప్రత్యేక పూజలు నిర్వహించి కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.పిల్లలు పెద్దలు వృద్దులు వివిధ వర్గాల ప్రజలు కులాలు మతాలకు అతీతంగా అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రైల్వే కాలనీ గణనాథ నిగ్రహ కమిటీ సభ్యులు తోపాటు ప్రముఖులు పాల్గొన్నారు.

## నూకలమర్రి గ్రామంలో ప్రైమరీ స్కూల్ ఆవరణంలో బోరు మోటారుకు భూమి పూజ

వేములవాడ రూరల్, ఆగస్టు,31, తెలంగాణ పత్రిక.



ఈరోజు నూకలమర్రి గ్రామంలో నీ ప్రైమరీ స్కూల్ ఆవరణంలో బోర్ వెయ్యడం జరిగింది అని వేములవాడ రూరల్ మండలం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ అన్నారు.రోమాల ప్రవీణ్ మాట్లాడుతూ అందుకు ముఖ్య కారణమైన మా వేములవాడ నియోజకవర్గ శాసనసభ సభ్యులు ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి మా ప్రత్యేకమైన కృతజ్ఞతలు.అలాగే ఇందుకు సహకరించి దగ్గర ఉండి బోరు వేయించిన వేములవాడ రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకులాభరణం శ్రీనివాస్ కి, అలాగే గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురామ్ కి, అలాగే మాజీ ఎంపిటిసి బొడ్డు శంకరవ్వ రాములు కి, మరియు మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేశం కి,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొండి మల్లయ్య కి, సామల్ల రాజు కి, ఈర్య నాయక్,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యుడైన పొత్తూరి నరసయ్య కి, మరియు గూగులోతు భులమ్మ కి, సోమినేని బాలు కి, పాలకుర్తి సుమిత్ కి, రోమాల బక్కయ్య కి, దొంతుల మల్లేష్ కి, రోమాల ప్రశాంత్ కి, వేములవాడ రూరల్ మండలం యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ సామల్ల రజనీకాంత్ కి, అలాగే నూకలమర్రి కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు.

# అన్నదానం చేసిన మండల నాయకులు

మోతె , ఆగస్టు 31 తెలంగాణ పత్రిక





ఆదివారం మండల పరిధిలోని ఉర్లుగొండ రాఘవ పురం ఎక్స్ రోడ్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు , రామాలయం లో గల వినాయకుని మండపం లో వినాయకుని కి పూజలు చేసిన పి యస్ సి ఎస్ చైర్మన్ కొండపల్లి వెంకట్ రెడ్డి అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి , బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కారింగుల సత్యనారాయణ , బల్లు తండ మాజీ సర్పంచ్ గాంధీ , మాజీ ఉపసర్పంచ్ కమలాకర్ , మాజీ వార్డు మెంబర్లు మల్లయ్య , ఉప్పలయ్య , బిక్షం , భద్రయ్య , నారాయణ, కమిటీ సభ్యులు శ్రీమాన్ చారీ ,శ్రీకాంత్ , కిరణ్ కనకయ్య , రాము , నాగరాజు , శేఖర్ ,క్రాంతి , రవి , అన్నదాత కారింగుల వెంకన్న , భాను చందర్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



కామారెడ్డి ,ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన బాల్రాజ్ అనే రైతు వరదల్లో కొట్టుకుపోయి మృతి చెందాడు దానితో వ్యవసాయ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో 20 వేల రూపాయలు బాధిత కుటుంబానికి మండల ఏవో మణిదీపిక ఆదివారం అందజేశారు బాధిత కుటుంబాన్ని ఆమె ఓదార్చారు.

## కూలిపోయిన రెసిడెన్షియల్ పాఠశాల ప్రహరీని పరిశీలించిన మాజీ జెడ్పీటిసి

కామారెడ్డి ,ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ప్రహరీ ముంచెత్తిన వర్షంతో, కుంగిపోయి కూలిపోయింది. కూలిపోయిన ప్రహరిని ఆదివారం మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ ఐరేణి నరసయ్య, నాయకులు పరిశీలించారు. 20 గజాల మేర ప్రహరీ కూలిపోవడంతో, విద్యార్థినులు, గురుకుల పాఠశాల సిబ్బందికి రక్షణ లేకుండా, భయాందోళనగా ఉందని అన్నారు. తక్షణమే జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లి, ప్రహరీ బాగు చేయించేందుకు కృషి చేస్తామని అన్నారు . కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్,నాయకులు అబ్రబోయిన స్వామి, సీతారాం మధు, ఆబ్రబోయిన రాజు, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపుకు గుర్తైన బాధిత కుటుంబాలకు కిసాన్ క్లాత్ యాజమాన్యం చేయూత

కామారెడ్డి, ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలో ఇటీవల కురిసిన బారీ వర్షాలకు బతుకమ్మ కుంట, పక్క గల్లి లో నీట మునిగిన నష్టం జరిగిన 500 వందల కుటుంబాల వారికి ఒక వారం సరి పడ నిత్యవసర సరుకులు కామారెడ్డి కిసాన్ క్లాత్ ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎం ఎల్ ఏ.దన్పాల్ సూర్యనారాయణ ఆదేశాల మేరకు తనయుడు దన్పాల్ ఉదయ్ కుమార్ పంపిణీ చేశారు.

## నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక



మోతె , ఆగస్టు 31 తెలంగాణ పత్రిక

ఆదివారం నూతన మండల ప్రెస్ క్లబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు గా మాలోతు కోటి నాయక్ , ఉపాధ్యక్షులు గా కోల రవీందర్ , ప్రధాన కార్యదర్శి గా విప్లవ రాజు , సహాయ కార్యదర్శి గా ఇండ్ల పర్శరాములు , కోశాధికారి గా పల్లెల లక్ష్మణ్ , కమిటీ సభ్యులు గా చాంద్ పాషా , శ్రీకాంత్ , పి యస్ రాము లను కమిటీ ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు.

# గూడూరు మండలంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. దేశ ప్రధాని అని చూడకుండా వారి అమ్మను రాహుల్ గాంధీ అసభ్య పదజాలంతో దూషించాడని, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో..జిల్లా ఉపాధ్యక్షులు చెల్మూరి వెంకన్న, గిరిజన మోర్చా మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మేరుగు మల్లయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సోము నాయక్, మండల ప్రధాన కార్యదర్శి నల్గొండ అనిల్, ఉపాధ్యక్షుడు బద్రు నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు చెల్పూరి రాజు, శివరాత్రి రాజు, పాడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు... అన్నదానాల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి







(తెలంగాణ పత్రిక ఆగస్టు 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ అలముకుంది. గణనాథుని నామస్మరణతో వీధులు మార్మోగి, మండపాల వద్ద భక్తుల సందోహం ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండల కేంద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రభాత్ నగర్%-%1, సాయి ప్రభాత్ నగర్%-%2, కే బీ ఆర్ నగర్, పెద్ద తండా, సింహాద్రి నగర్, ఆర్ ఎస్ నగర్, సత్యనారాయణపురం, రాజీవ్ గృహకల్ప, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్ ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి, భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. మండపాల నిర్వాహకులు ముఖ్య అతిథిగా విచ్చేసిన దయాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గణపతి మండపాల నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదానం ఎంతో పవిత్రమైనది - గణేశునికి ఎంతో ప్రీతికరమైనది

-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని. పాల్వంచలో గణపతి నవరాత్రి మహోత్సవ మండపాల వద్ద అన్నదానాల్లో పాల్గొన్న కొత్వాల, మాట్లాడుతూ.అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో పవిత్రమైనదని, ఆదిదేవుడు గణేశునికి ఎంతో ప్రీతికరమైనదని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణేష్ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పాల్వంచలోని పలు మండపాల వద్ద ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో ,కొత్వాల, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని,పాలకోయ్య తండాలో, పాత పాల్వంచలో మైసమ్మతల్లి గుడి వద్ద, మంగబావి వీధిలో, హరిజన వాడ సాయి నగర్ లో, రజక వీధిలో, కేటీపీస్ 'ఏ ' కాలనీల్లో, జరిగిన,అన్నదాన కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించారు. ఆయా మండపాల వద్ద గణేశునికి పూజలు చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని, భగవంతుని సాక్షాత్కారం లభిస్తుందన్నారు. నిత్యం భగవంతుని కొలిస్తే శుభం జరుగుతుందని,కొత్వాల, అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు,కొత్వాల,ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో,పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, అలెక్స్, మండపాల నిర్వాహకులు మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్ కుమార్, చెరుకు అశోక్, వేణు, బొందిల బాలాజీ, అపరిచింతల సంతోష్, బండారు తేజ, గంగపురి శశి, పగిడిపెల్లి నాగేంద్రం, గంగపురి సతీష్, గౌరిశెట్టి గణేష్, గౌరిశెట్టి రంజిత్ కుమార్, జెల్ల ప్రన్నవ్ కాంత్, రాపెల్లి రాజేష్, నిమ్మల బ్రహ్మం, నిమ్మల మల్లిఖార్జున్, ఊటుకూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 31




సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.జగిత్యాల పట్టణంలో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ఆదివారం శాశ్వత బియ్యం దాతల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత చేతుల మీదుగా వాల్మీకి ఆవాసానికి 60 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచితంగా చక్కటి వసతి, భోజనం ఇతర సదుపాయాలు కల్పించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. వాల్మీకి ఆవాసానికి తమ వంతు సాయంగా ప్రతి సంవత్సరం పిల్లలకు అవసరం అయిన బియ్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన శాశ్వత బియ్యం దాతల సభ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తారని అలాంటి వారందరికీ సహాయం అందించడం ఏ ప్రభుత్వాల వల్ల కూడా సాధ్యం కాదన్నారు. సమాజంలోని అందరి అవసరాలను ప్రభుత్వాలు కొంతమేరకే తీర్చే అవకాశం ఉంటుందన్నారు. సామాజిక స్పృహ కలిగిన ఇలాంటి దాతలు ముందుకు వచ్చి వారిని ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్య ద్వారానే పేదరికంతోపాటు సమాజంలోని అనేక రుగ్మతలను రూపు మాపవచ్చున్నారు. గత 32 సంవత్సరాలుగా సామాజిక స్పృహ కలిగిన దాతల సహకారంతో గ్రామీణ నిరుపేద విద్యార్థులకు భారతీయ సంస్కృతి విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, ఆవాస కోశాధికారి సిరిపురం శ్రీనివాస్, ఎలగందుల కైలాసం, సభ్యులు అశోక్ రావు, సంపూర్ణాచారి, గౌరిశెట్టి హరీష్, గుండా సురేష్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ తో పాటు శాశ్వత బియ్యం దాతలు నూనె శ్రీనివాస్, వావిలాల శేఖర్, దువ్వ రాజు, ఉత్తూరి ఈశ్వర్,యాంసాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ సెంటర్ ను పరిశీలించిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్

కామారెడ్డి , ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో శనివారం రోజున పింఛన్ల పంపిణీ కేంద్రం ను మాజీ జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ సందర్శించారు అనంతరం మాట్లాడుతూ పోస్టుమాస్టర్ సురేష్ పంపిన పంపిందారులకు ఒకటి మిషన్ మంజూరు ఉండడం వల్ల ఇబ్బందులు పెన్షన్ దారులకు ఇబ్బంది ఉండడం వలన వారికి ఎటువంటి ఇబ్బంది కలగకూడదని మరో ఆరుగురు సిబ్బందితో పంపిణీ చేయించారు. ఈ ఒక్కరోజు కోసం పంపింణి చేయించారు. దోమకొండ మండలంలో 7291 పింఛన్ దారులు ఉండగా దోమకొండ గ్రామంలో 3270 పింఛన్లు దారులు ఉంటే ఒకటే మిషన్ ఉండడం వలన ఇట్టి విషయంలో కామారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దృష్టికి సమస్యను తీసుకు వెళ్లడం జరిగింది దానికి వారు స్పందిస్తూ మరో మిషన్ మంజూరుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు . గడికోట ట్రస్టు ఆధ్వర్యంలో పింఛన్దారులకు ఎటువంటి ఇబ్బందు లేకుండా పంపిణీ జరుగుతుంది. పోస్ట్ మాస్టర్ సురేష్ కు గడికోట ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అబ్రబోయిన రాజేంద్రర్ ఉన్నారు.

# సేవా కార్యక్రమాలతో యువ నాయకుడిగా ఎదుగుతున్న సాయి చరణ్ గౌడ్

పటాన్‌చెరు నియోజకవర్గం ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)



సామాజిక సేవలో ముందంజలో ఉన్న యువ నాయకుడు బాలగోని సాయి చరణ్ గౌడ్ తెల్లాపూర్ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. విద్యార్థుల సమస్యల పట్ల సున్నితంగా స్పందిస్తూ, పేదలకు అండగా నిలుస్తూ ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి. ఇటీవల కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కెసిఆర్ నగర్‌లోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను స్వయంగా పరిశీలించి, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు స్టడీ మెటీరియల్, అవసరమైన సామగ్రి పంపిణీ చేసి వారిలో నూతనోత్సాహాన్ని నింపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇక పటాన్‌చెరులో కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నారు. సామాన్య ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న సాయి చరణ్ గౌడ్ క్రమంగా స్థానిక ప్రజల్లో విశ్వాసాన్ని పొందుతున్నారు. ప్రజలతో కలిసిమెలిసి ఉండే స్వభావం, సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలనే సంకల్పం వల్లే యువ నాయకుడిగా సాయి చరణ్ గౌడ్ పేరు రోజురోజుకూ విస్తరిస్తోంది. విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి రంగాల్లో ఇలాగే కృషి చేస్తూ మరింత మందికి ఆదర్శంగా నిలవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఘనంగా వినాయకుని నిమజ్జనం

ముధోల్,31ఆగస్టు(తెలంగాణ పత్రిక )



ముధోల్ మండలం లోని అష్ట, వెంకటాపూర్, విట్టోలి,విట్టోలి తండా,తరోడ, మచ్కల్, కారే గాం, చింతకుంట తండా, రు వ్వి గ్రామాల్లో ఆదివారం వినా యక నిమజ్జనం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరిగింది. ఐదు రోజుల పాటు గణనాథుడు భక్తుల పూజలు అందుకున్నా డు. భక్తులు వినాయకుని ప్రతిష్టించి ఐదు రోజుల పాటు ఉదయం సాయంత్రం ప్రత్యేక హారతి కార్యక్రమాలతో పాటు పూజలు నిర్వహించారు. చివ రి నిమజ్జనం రోజు డీజే పాట లపై నృత్యాలు చేస్తూ వినాయ కున్ని నిమజ్జనం చేశారు. నిమ జ్జనం కొనసాగే మార్గంలో తమ గ్రామ ప్రజలతో కలిసి స్థానిక ప్రజాప్రతినిధులు అందరిలో ఉత్సాహన్ని నింపారు. నిమజ్జ న గ్రామాల్లో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుం డా ముధోల్ సిఐ మల్లేష్ ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## విద్యార్థి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కామారెడ్డి, ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో విద్యార్థి యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించారు విద్యార్థి యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపాల వద్ద నిత్యం పూజలు చేస్తున్నాడు ఇందులో భాగంగా శనివారం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు గణనాథుడు ప్రత్యేక ఆకర్షణ చోడవరంలో నిలిచింది. భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం ఈ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చేస్తుండడమే కాకుండా రోజు జానపద గీతలు భక్తి భావంతో గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని విద్యార్థి యూత్ సంఘ సభ్యులు వినాయకుని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు. కౌశిక్. సాయి వర్ధన్ రామ్ చరణ్ కే రాహుల్. ప్రశాంత్.నితీష్ గైని హర్షవర్ధన్. గైని రోహిత్

## భవిష్యత్తులో ఏఐటీయూసీలో భారీ చేరికలు

-ఏఐటీయూసి జిల్లా ఇంచార్జి వెన్న మహేష్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 31

ఏఐటీయూసి లో భవిష్యత్ లో భారీ చేరికలుంటాయని జగిత్యాల జిల్లా ఇంచార్జి వెన్న మహేష్ అన్నారు.జగిత్యాల్ జిల్లాలోని ఏఐటియుసి ఆధ్వర్యంలో పలు యూనియన్లకు చెందిన మహిళా నాయకురాళ్లు ఏఐటీయూసీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో టీఆర్ నగర్ కు చెందిన నాయకురాళ్లు ఆదివారం ఏఐటీయూసీ లో చేరారు.ఈ సందర్భంగా వనిత, పద్మ రాణిలు మాట్లాడుతూ ఇకముందు ఎక్కువ సంఖ్యలో ఏఐటియుసిలో చేరుతారని తెలిపారు.రాబోయే రోజుల్లో అధిక సంఖ్యలో ఏఐటీయూసీలో చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి భాగ్య, దయావతి, ఏఐటీయూసీ జగిత్యాల ఇంచార్జి వెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన రౌతు ఉపేందర్ రావు



మోతె , ఆగస్టు 31 తెలంగాణ పత్రిక :

ప్రభుత్వ ఉపాధ్యాయుడు గా మండల పరిధిలోని బోడ బండ్ల గూడెం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న రౌతు ఉపేందర్ రావు పదవి విరమణ కార్యక్రమం లో ఉపేందర్ రావు మాట్లాడుతు ముప్పై ఏండ్ల ఉద్యోగ జీవితం లో అనేక మంది మిత్రులను ఆత్మీయులను కూడగట్టుకొని ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే దిశగా శక్తి మేరకు కృషి చేయడం జరిగిందని ఎన్నో అనుభవాలను ఎదుర్కోవడం జరిగిందని తెలిపారు పిల్లల భవిష్యత్ కోసం ప్రతి ఉపాధ్యాయులు మార్గ దర్శకులు గా నిరంతరం కృషి చేయాలని కోరారు ఈరోజు కార్యక్రమం లో యం ఈ వో కె గోపాల్ రావు , జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభా భాయ్ , ఉపాధ్యాయులు ఆనంద కిషోర్ , సి ఆర్ పి లు లింగరాజు , కాంపాటి శ్రీను , ఉపాధ్యాయులు తోటి సహచరులు ఆత్మీయులు , బంధుమిత్రులు కుటుంబ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక

GENERAL NEWS

# పదవి విరమణ తప్పదు



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట ఆగస్టు 31.(తెలంగాణ పత్రిక )

చిన్న శంకరంపేట విద్యుత్ సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న దిగంబరు పదవి విరమణ పొందినాడు ఈ కార్యక్రమానికి పలువురు కార్మిక సోదరులు సెక్షన్ కాంట్రాక్టర్లు విచ్చేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో శంకరంపేట ఏఈ. దినకర్ పదవీ విరమణ పొందిన దిగంబరును మెమొంటోతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

-మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్.



ఎల్లారెడ్డి, ఆగస్టు31(తెలంగాణ పత్రిక):

భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని,తాను అండగా ఉంటానని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ భరోసా ఇచ్చారు.భారీ వర్షాలకు ముంపునకు గురైన సదాశివనగర్ మండలంలోని వజ్జెపల్లితండా,సజ్జానాయక్ తండా,పూర్యనాయక్ తండాలో పర్యటించి నీట మునిగిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు.కామారెడ్డి జిల్లాలో ఎక్కువగా నష్టపోయింది ఎల్లారెడ్డి నియోజకవర్గమని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యంతో ఇంతపెద్ద మొత్తంలో నష్టం సంభవించినా ఇప్పటివరకు ఎవరు పర్యటించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన పట్టణ బీజేపీ నాయకులు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 31

జగిత్యాల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ తల్లి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ పై నల్ల బ్యాడ్జి లతో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి సామాజిక విలువలు నేర్పిన మాతృమూర్తి మీద రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. విలువలు లేని వ్యక్తి కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అని తక్షణమే క్షమాపణ చెప్పాలని ఈ దేశం గురించి తెలియని అజ్ఞాని రాహుల్ గాంధీ అని ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్ ప్రధానకార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ ట్యాక్సీ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా రెడ్డబోయిన ప్రశాంత్

కోదాడ :ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ టాక్స్ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా రెడ్డబోయిన ప్రశాంత్ గెలుపొందారు. ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో మొత్తం పోలింగ్ అయిన ఓట్లు 151 కాగా ప్రత్యర్థి పై 21 ఓట్ల మెజారిటీతో ప్రశాంత్ గెలుపొందారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి సభ్యుడికి రుణపడి ఉంటానని అన్నారు.యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం అధ్యక్షుడిగా గెలుపొందిన ప్రశాంత్ కు కు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి. కోలేటి నాగేశ్వరరావు. ఉపసర్పంచ్ కుక్కల వీరబాబు. ఆవుల శీను. ఎండి అల్తాఫ్. వాసు. రమేష్. డ్రైవర్లు సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడారంగంలో యువతకు పెద్దపీట

-స్పోర్ట్స్ పై ప్రత్యేక చొరవ చూపిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటేల్

-అభినందనలు తెలిపిన -బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ : నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. నేషనల్ స్పోర్ట్స్ డే వారోత్సవాలు, ఫిట్ ఇండియా కాన్సెప్ట్ లో భాగంగా డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ వారు భారత జాతి ముద్దుబిడ్డ, హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ స్మారకంగా స్పోర్ట్స్ డే వారం రోజులపాటు వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఔత్సాహికులను ప్రోత్సహిస్తూ వివిధ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేస్తు, క్రీడల పట్ల చైతన్యం కలిగిస్తున్నారు. ఆదివారం ఉదయం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన సైక్లింగ్ పోటీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. యువత స్పోర్ట్స్ రంగాలలో మంచి భవిష్యత్తు ఉంటుందని, సైక్లింగ్ పట్ల ఆదరణ పెరగాలని, సైక్లింగ్ ఆరోగ్యకరమైన క్రీడగా, మరియు అభివృద్ధి చెందిన పట్టణాలు దేశాలలో దాని ప్రాధాన్యత ఎక్కువగా ఉందని, సైక్లింగ్ పట్ల ఆసక్తి ఉన్నవారికి అవకాశాలు కల్పించి, ప్రోత్సహించే విధంగా భవిష్యత్తు కార్యచరణగా సైక్లింకు అనువైన అభివృద్ధి కార్యక్రమాలు, మెగా సైక్లింగ్ ప్రోగ్రాం మరొకసారి ఘనంగా చేస్తామన్నారు. గ్రామీణ యువత తమ సామర్థ్యాలకు తగిన అవకాశాలు పొందేవిధంగా స్పోర్ట్స్ లో సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల స్పోర్ట్స్ మోడల్ స్కూల్స్ నుంచి విద్యార్థిని, విద్యార్థులు, హెడ్మాస్టర్, కోచ్ ల ప్రోత్సాహంతో పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ స్పోర్ట్స్ అసోసియేషన్స్ నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ. వెంకటేశ్వర్లు, ఎస్సై రమణారెడ్డి, జయసింహా రెడ్డి, ఎస్జీఎఫ్ సెక్రటరీ నరేష్ కుమార్, డి.ఓ.ఎస్.ఓ పరంధామ రెడ్డి, బాక్సింగ్, థైక్వాడ్, కరాటే అసోసియేషన్లు, ఆర్చరీ, సైక్లింగ్, రైఫిల్ షూటింగ్ తదితర అసోసియేషన్ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో విద్యార్థి ఉద్యమాకారులకే 'బి ఫామ్'కేటాయించాలి

- జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల్లో, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు పోటీకి సిద్ధం కావాలి..
- ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించిన విద్యార్థి నాయకులే, పాలకులు కావాలి...
- ఈ ఎన్నికల్లో అభ్యర్థి గుణ గణాలే ప్రజా సేవకు బలం%
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ అన్నం ప్రవీణ్

హుజురాబాద్ ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)



నాడు తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం, భవిష్యత్తు తరాల కోసం, నీళ్ల నిధుల నియామకాల కోసం, పోలీస్ నిర్బంధాలను, కేసులను, అరెస్టులను ఎదుర్కొని తమ చదువులను జీవితాలను, ప్రాణాలను పణంగా పెట్టి, కుటుంబాలకు దూరంగా ఉండి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏ ప్రయోజనం లేకుండా నిస్వార్ధంగా పోరాటం చేసిన వారు తెలంగాణ విద్యార్థులు. అంతటి త్యాగం చేసిన విద్యార్థి ఉద్యమకారులను రాజకీయ పార్టీలు వాడుకొని వదిలేయడంలో ముందంజలో ఉన్నాయి. ఈ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ప్రతి పార్టీకి తెలియజేస్తున్నాం. విద్యార్థి ఉద్యమాకారులను గుర్తించి, ప్రతి ప్రధాన పార్టీలన్నీ జైలు జీవితం గడిపిన, అరెస్టుల పాలైన, నిర్బంధాల పాలైన, విద్యార్థి ఉద్యమాకారులకే 'బి ఫామ్' కేటాయించి ఉద్యమ త్యాగాలను గుర్తించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులతోనే అవినీతి రహిత నాయకత్వం వస్తుంది. దాని వల్ల ప్రజలతో ఉన్న అనుబంధం పెరిగి, ప్రజా సంక్షేమం పెరుగుతుంది. యువతకు కొత్త స్ఫూర్తి లభిస్తుంది. ఉద్యమ స్ఫూర్తికి నిజమైన గౌరవం అందుతుంది.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో, క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలపై విద్యార్థి ఉద్యమాకారులకే ఎక్కువ అవగాహన ఉంది. తెలంగాణ సమాజం పట్ల అంకితభావంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి, రాష్ట్రాన్ని సాధించుకోవడం కోసం ఎనలేని కృషి చేసిన విద్యార్థి యువతకే క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉంటుంది. అటువంటి విద్యార్థి యువ నాయకులకే పాలించే అవకాశం ఇస్తే సంక్షేమాన్ని ప్రజలకు చేరుస్తూ, ప్రజల సమస్యల్లో కష్టసుఖాల్లో పాలుపంచుకునే నైపుణ్యత విద్యార్థి నాయకులకే ఉంటుంది. అందుకే, తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులకే ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకోసం రాజకీయ పునరుద్ధరణకు ఇదే సమయమని భావిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థుల పాత్ర అసమానమైనది. తమ స్వంత జీవితాన్ని, చదువులను, భవిష్యత్తును పక్కన పెట్టి, తెలంగాణ ప్రజా హక్కుల కోసం త్యాగం చేసిన వారే ఈ విద్యార్థి నాయకులు. వారిలో చాలామంది పాస్పోర్టులా విలువైన డిగ్రీలు మధ్యలో వదిలి ఉద్యమంలో నిమగ్నమయ్యారు. తమ కుటుంబ భవిష్యత్‌ను కూడా లెక్కచేయకుండా జైళ్లకు వెళ్లారు. పోలీసులు చేసిన అణచివేతలు, నిందలతో, లాఠీలతో పోరాడారే తప్ప! ఒక్క అడుగు కూడా వెనక్కి వేయకుండా తెలంగాణ ప్రజా ఉద్యమానికే అంకితమయ్యారు. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది విద్యార్థి నాయకులు ఉద్యమంలో తలమునకయ్యారు. కొందరు పోలీసులు పెట్టిన తప్పుడు కేసులతో ఇప్పటికీ కోర్టుల్లో న్యాయం కోసం పోరాడుతున్నారు. తెలంగాణ కోసం తాము నిలబడతామని ముందు వరసలో నిలబడ్డారు .ఈ త్యాగానికి న్యాయమైన గుర్తింపు కావాలి. ఇప్పటి రాజకీయ దశలో, ఉద్యమంలో నిబద్ధతతో పనిచేసిన విద్యార్థి నాయకులకు అవకాశం ఇవ్వకపోతే ఉద్యమ తత్వాన్ని అవమానపరిచినట్లే. పలు ప్రధాన రాజకీయ పార్టీలు, ఉద్యమాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటూ, నిజంగా ఉద్యమాన్ని నడిపిన వారిని విస్మరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. విద్యార్థి ఉద్యమ నాయకులకు ఇప్పటికైనా టికెట్లలో ప్రాధాన్యత ఇవ్వాలి స్థానిక సంస్థల నుండి శాసనసభ స్థాయి వరకు తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపిన వారికి ప్రత్యేక అవకాశం ఇవ్వాలి. అది ఉద్యమాకారుల త్యాగానికి గుర్తింపు.ఉద్యమమే ఊపిరిగా పోరాడిన వారికి రాజకీయ గుర్తింపు న్యాయబద్ధమైంది.2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ జరిగింది. ఈ అవతరణ ఎన్నో దశాబ్దాల ఉద్యమాల ఫలితం అని యావత్ భారతదేశం మొత్తానికి తెలిసిన విషయమే. ఎందరో కృషి అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటం అనేక ఉద్యమాల తోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. 1969 లో జరిగిన మహా ఉద్యమం స్ఫూర్తి 2009 ఉద్యమం రాష్ట్రం సాధించడానికి గొప్ప మార్గాలు చూపెట్టింది. తెలంగాణ సమాజమంతా తెలంగాణ జేఏసీగా ఏర్పడి, క్షేత్రస్థాయిలో ప్రజలందరిని చైతన్యం చేసి, తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు ఎనలేని కృషిచేసిన ఘనత తెలంగాణ ఉద్యమకారులదే. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పదేళ్లు అధికారంలో ఉన్నా కూడా తెలంగాణ ఉద్యమకారులను ముఖ్యంగా, విద్యార్థి ఉద్యమకారులను అత్యంత దారుణంగా నిర్లక్ష్యం చేసింది. ఉద్యమకారుల పక్షాన ఏమాత్రం ఆలోచించకుండా వారి సంక్షేమాన్ని చూడకుండా, వారికి రాజకీయపరమైన ఉద్యోగ పరమైన అవకాశాలు ఇవ్వకుండా, అత్యంత చిన్న చూపు చూసింది. 2023 ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల తిరుగుబాటుతో ఆ పార్టీ అధికారాన్ని సైతం కోల్పోవాల్సి వచ్చింది.2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో ఉద్యమాకారుల అంశాన్ని చేర్చి ఉద్యమకారులను గుర్తించింది. వెంటనే ఆ హామీలను అమలు చేసే ప్రకటన చేయాలని కోరుతున్నాం. అలాగే గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాల వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలంగాణ ఉద్యమకారులు ఎంతో కృషి చేయడం జరిగింది. రాజకీయపరంగా కూడా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కీలక భూమిక పోషించాలని కోరుతున్నాం. ఉద్యమాల తొలి పొద్దులు విద్యార్థులు. అలాంటి విద్యార్థులు లేని ఉద్యమం లేదు. విద్యార్థులు లేని పోరాటం లేదు. కానీ ప్రధాన పార్టీలు మాత్రం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నాయి. ఈ దశలో ప్రధాన పార్టీలను తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులను ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుర్తించి , జడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా, సర్పంచులుగా తెలంగాణ ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని కోరుతూ, అదే స్థాయిలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు స్వతంత్ర అభ్యర్థులుగా నైనా ఏ రిజర్వేషన్ వచ్చిన పోటీకి సిద్ధంగా ఉండాలని, సమాజ బాగు కోసం ముందు ఉండేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ఉంది.ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన విద్యార్థి యోధులు ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ముందుకు రావాల్సిన అవసరం ఉంది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం దాటినా, ఆ పునాది రాళ్లు వేసిన విద్యార్థి ఉద్యమకారుల బలిదానాలు, ఇప్పటికీ ప్రజల మనస్సుల్లో చెరగని గుర్తుగా నిలిచాయి. విశ్వవిద్యాలయాల్లో చదువుకునే వయసులో, ఉద్యమాలకు ప్రాణం పెట్టి, నిర్బంధాలు ఎదుర్కొని, క్షేత్రస్థాయిలో ఉద్యమించి, ఏ పదవులు లేకుండా స్వప్రయోజనం ఏది ఆశించకుండా, జైలు జీవితం గడిపిన వారు తెలంగాణ ఉద్యమ విద్యార్థి యోధులు..ఈ క్రమంలో ఇప్పుడు జరగనున్న జడ్పిటిసి,ఎన్నికలు విద్యార్థి ఉద్యమకారులకు ఒక చారిత్రాత్మక అవకాశం. పల్లెల్లో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్న వీరు, స్థానిక పాలనకు అనుకూలమైన నాయకులుగా సేవలు అందించే సమయం ఇది. ఉద్యమంలో చూపిన నిబద్ధతను ప్రజాసేవకు అంకితమిచ్చే సమయమిది.ప్రధాన రాజకీయ పార్టీలకు ఓ విజ్ఞప్తి ఈ ఉద్యమ యోధులను గుర్తించి, జడ్పిటిసి వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇచ్చి, వీరికి పాలనలో భాగస్వామ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రధాన రాజకీయ పార్టీలదే. ఉద్యమ సమయంలో విద్యార్థి ఉద్యమకారులు చేసిన పోరాటాన్ని గుర్తించి, ఇప్పుడు ప్రజల ముందుకు తీసుకురావడం ద్వారా నిజమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలి.వీరిపై ఉన్న కేసులు, త్యాగాలు, జీవితంలో ఆగిపోయిన అవకాశాలను గుర్తుంచుకొని, ఉద్యమ నాయకత్వాన్ని నమ్మిన ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలి.ఓ విద్యార్థి నాయకుడా, ఉద్యమంలో గెలిచినవాడివి. ఇప్పుడు ప్రజాస్వామ్యంలో నడిచే నాయకుడిగా మారు... ప్రజల మధ్యకి వెళ్ళి, మళ్ళీ ఉద్యమ జ్వాలను ప్రజాసేవగా మార్చు...నేడు ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని చూపించే సమయం ఇది...ప్రజల పక్షాన నినాదాలు చేసిన నాయకత్వ పటిమతోనే, ఇప్పుడు ప్రజల అభివృద్ధి కోసం మాట ఇచ్చి నిలబడే సమయం ఇది.ప్రత్యేక రాష్ట్ర సాధనలో పాలు పంచుకున్న విద్యార్థి నాయకులు ఎన్నికల బరిలోకి దిగాలని పిలుపునిస్తూ, ఈ యువ విద్యార్థి నాయకులను ప్రధాన పార్టీలు గుర్తించి, జడ్పిటిసి,ఎంపీటీసీ బీఫాంలు కేటాయించండి, పాలనలోకి తీసుకురండి, ఉద్యమ త్యాగాలకు గౌరవం ఇవ్వండి.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడుగా యారవ శ్రీనివాస్.
- ప్రధాన కార్యదర్శిగా షేక్ సత్తార్.
- కోశాధికారిగా గుంజ రవీందర్ ఏకగ్రీవ ఎన్నిక.

నేరేడుచర్ల: ఆగస్టు31 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) నూతన మండల అధ్యక్షుడిగా యారవ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా షేక్ సత్తార్, కోశాధికారిగా గుంజా రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ అధ్యక్షతన పూర్తి కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా పారేపల్లి శేఖర్ రావు,ముఖ్య సలహాదారులుగా షేక్ చిన్న ఖాజా వలి,నకిరేకంటి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా షేక్ షరీఫ్,తుడుం అజయ్ కుమార్,సహాయ కార్యదర్శులుగా షేక్ సైదా,పఠాన్ కరీముల్లా,గుంజ బిక్షం,సహాయ కోశాధికారిగా నీలా రామ్మూర్తి, ఆర్గనైజర్ గా బొమ్మ మట్టయ్య, సహాయ ఆర్గనైజర్ గా చింతల ఈశ్వరయ్య,కమిటీ సభ్యులుగా పటాన్ నాగుల్ మీరా,ఇంజమూరి వెంకన్న,సట్టు నాగరాజు,షేక్ రహీమ్ తుల్లా,షేక్ జానీ,మక్కల నాగమ్మ,జంపాల శ్రీనివాస్, నన్నేపంగ నరేష్,వేముల శివ,కుర్రి శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ మాట్లాడుతూ... భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులందరూ భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకొని జీవిస్తున్న కార్మికుల పెండింగ్ క్లైమ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు.55 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని,పనిముట్ల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా సంక్షేమ పథకాలను అందించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిత్యం కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన



కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు..

# పాత పెన్షన్ సాధన ధ్యేయంగా ఇందిరాపార్కుకు తరలిరండి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం అమలులోకి వచ్చిన సెప్టెంబర్ 1వ తేదీ పెన్షన్ విద్రోహ దినాన్ని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాదు నందలి ఇందిరాపార్క్ వద్ద రేపు నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు టి ఎస్. గూడూరు మండల శాఖ అధ్యక్షుడు సోనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సిపిఎస్. విధానం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్కువ సర్వీస్ తో రిటైర్డ్ అయిన ఉద్యోగులు రిటైర్మెంట్ పెన్షన్ లేనందువల్ల, అప్పటి వరకు జీతంతో కుటుంబాలను పోషించిన వారిని కుటుంబ సభ్యులు భారంగా





భావిస్తుండడం చాలా బాధాకరమని, ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనాలు స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టి, ఉద్యోగుల జీవితాన్ని స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులతో ముడి పెట్టి, ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతర జీవితాన్ని ఒడిదుడుకులకు గురి చేయడం ఎంతో బాధాకరం. ఇటువంటి స్టాక్ మార్కెట్ ఆధారిత కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి, ఎన్నికల్లో భాగంగా పాత పెన్షన్ పునరుద్ధరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని అమలు పరచాలని కోరారు. సిపిఎస్ విధానం వలన ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి 30 సంవత్సరాల పాటు సేవలందించి, అవసాన దశలో దుర్భర జీవితాలను గడుపుతుండడం అత్యంత ఆందోళనకర విషయమని, తక్షణమే పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ తో పి ఆర్ టి యు టి ఎస్. (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్) ఆధ్వర్యంలో, ఎం ఎల్ సి. పింగిలి శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో, ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు ఆర్. లక్షపతి, చింత బాలయ్య, పొనుక విజయ్, నీలం రమేష్, మనుగొండ రమేష్, తోగరు కమలాకర్ రెడ్డి, ఊక లక్ష్మయ్య, మనోహర్ జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు దశదిన కర్మల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం జరిగిన పలు దశదిన కర్మల్లో,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, సంతాపం తెలిపారు. పట్టణ పరిధిలోని,టీచర్స్ కాలనీ కి చెందిన యనగంటి చంద్రశేఖర్ (బాచి) తల్లి కీ.శే. యనగంటి ఉమా మహేశ్వరరావు భార్య యనగంటి కాంతమ్మలి ఇటీవల మరణించారు. ఆదివారం ఆమె దశదిన కర్మల సందర్భంగా,కొత్వాల, పాల్గొని, సంతాపం, సానుభూతి తెలిపారు. పట్టణ



పరిధిలోని,నెహ్రూ నగర్ నివాసి పొదిల ఉపేందర్ తండ్రి పొదిల సాంబయ్య, ఇటీవల మరణించారు. ఆదివారం ఆయన దశదిన కర్మల సందర్భంగా,కొత్వాల,పాల్గొని, సంతాపం, సానుభూతి



తెలిపారు. ఈ కార్యక్రమాల్లో,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, అలెక్స్, సిపిఎం,నాయకులు తులసీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్







సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):

జిల్లాలోని మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మద్దూరు ఏంపిడిఓ కార్యాలయం, కొమురవెల్లి మండలంలోని తపాస్ పల్లి రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టాఫ్ నర్సు సవిత మరియు అటెండర్ మాత్రమే విధుల్లో ఉన్నారు. మెడికల్ ఆఫీసర్లు మహేందర్, అర్జున్ రాజు మరియు అప్తమాలజిస్ట్ భాస్కర్ రెడ్డి యొక్క ఓ పి రిజిస్టర్ ను తనికి చేశారు. ఓపి రిజిస్టర్ తేదీల వారిగా లేనందున ఫార్మసీ రిజిస్టర్, మెడికల్ ఆఫీసర్ ఓపి రిజిస్టర్ మ్యాచ్ కావట్లేదని అసలు డాక్టర్లు క్రమం తప్పకుండా విధులకు వస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ ఆఫీసర్ రాసే ఓపి రిజిస్టర్ ఎవ్వరికీ అర్థం కాకుండా రాస్తే ఏం ఉద్యోగం చేస్తున్నట్లు డిఎంఅండ్ఎచ్ఓకు రిజిస్టర్లు చూపించి కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు. పి ఎచ్ సి మేజర్ మైనర్ రిపేర్లు పనులను పరిశీలించారు. స్లాబ్ పైన నీరు నిలవకుండా చెయ్యాలని ప్లంబింగ్ ఇతరత్ర పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఎక్కువకాలం ఉండాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. మద్దూరు ఏంపిడిఓ కార్యాలయంలో మండలం లోను మరియు గ్రామాల్లో పబ్లిష్ చేసిన ఓటరు జాబితా పైన అభ్యంతరాలు స్వీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు 40 కి పైగా అభ్యంతరాలు వచ్చాయని వాటిని తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్ పోర్టల్ లో అప్లోడ్ చేసే చేసే విధానాన్ని పరిశీలించారు. కొమురవెల్లి మండలంలోని తపాస్ పల్లి రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. నర్మేట దగ్గర బొమ్మకురు నుండి వాటర్ లిఫ్ట్ చేసి రిజర్వాయర్ లో నీరు నింపుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ముందుగా ప్రాజెక్ట్ ఎఫ్టిఎల్ పరిధి పరిశీలించి ప్రాజెక్ట్ భూమిని కబ్జా కాకుండా మానిటర్ చెయ్యాలని అధికారులకు తెలిపారు. అనంతరం కట్టపైన నడుస్తూ వాటర్ లిఫ్ట్ పంపులు, వాటర్ ఓవర్ ఫ్లో సిస్టమ్ ను పరిశీలించారు. రిజర్వాయర్ మెయింటెన్ కట్టపైన చెట్లు తొలగించడం, శుభ్రం చేయడం చెయ్యాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

# రైతుల దరఖాస్తుల వేగవంతం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట.ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )

చిన్నశంకరంపేట మండలంలో రెవెన్యూ సభల్లో వచ్చిన రైతు దరఖాస్తులను ఆదివారం చిన్నశంకరంపేట తాసిల్దార్ మాలతి, తాసిల్దార్ కార్యాలయం సిబ్బందితో పరిశీలించారు. భూ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు దరఖాస్తుల వెరిఫికేషన్ చేపడుతున్నట్లు తాసిల్దార్ మాలతి తెలిపారు. అవసరమైతే భూ సమస్యల వాటికి నోటీసులు ఇంతకుముందే అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ను సన్మానించిన తెలిగాండ్ల సంఘం నాయకులు



వాంకిడి, ఆగస్టు 31.(తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని లోని తెలిగాండ్ల సంఘం నాయకులు ఆదివారం వాంకిడి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం మహేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. వాంకిడి కలాన్ మాజీ సర్పంచ్ బండే తుకారం మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల వర్గాల వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని నూతన ఎస్సై దుర్గం మహేందర్ ని కోరారు. తెలజి కుల పెద్దలు,బండే నాందేవ్,ఇటంకర్ తుకారాం, మాజీ ఎంపీటీసీ బండే బాలేశ్, ఏఎస్సై పోశెట్టి ఉన్నారు.

# ఘనంగా కుంకుమ పూజ



నేరేడుచర్ల: ఆగస్టు 31 తెలంగాణ పత్రిక

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జాన్ పహాడ్ రోడ్డులోని ఎస్ఆర్కే రెసిడెన్సి అపార్ట్మెంట్లో ఐదవ గణేష్ నవరాత్రి ఉత్సవాలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. నిత్య పూజా కార్యక్రమాల అనంతరం ఆదివారం నాడు వేద పండితులు శ్రీపాద శాస్త్రి, సంతోష్ లచే లక్ష్మీదేవి కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతికి ప్రతిరూపమైన గణనాధున్ని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేసిన

-పూజలు చేసి దేవాలయంలో మొక్కలు నాటిన
-ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజు విద్యానగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కదంబ మొక్కలు నాటారు.అనంతరం ప్రతి ఇంట్లో ప్రప్రథమ పూజలు అందుకునే ప్రకృతికి ప్రతిరూపమైన విద్యను సకల భోగభాగ్యాలను ప్రసాదించే గణనాథున్ని దర్శించుకుని ప్రత్యేకమైన పూజలు చేశారు. ఒక కార్యక్రమంలో. ప్రకృతి ప్రేమికులు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

గుండాల, తెలంగాణ పత్రిక:



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారంమండలంలోని అంబాల, అనంతారం, గుండాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ ర సరపు యాదగిరి గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బండారి వెంకటేష్,జోగు రమేష్, మధు, చైతన్య,ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక



## గణనాథులను దర్శించుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 31(తెలంగాణ పత్రిక)

గణేష్ ఉత్సవాల సందర్భంగా ఈ రోజు పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ వెంకటరమణ కాలనిలో సరస్వతీ గణేష్ యూత్ ఆద్వర్యంలో ఏర్పాట్లు చేసిన వినాయకుడుని మరియు పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన మార్కండేస్వర పర్యావరణ గణనాథుడుని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై నరోత్తం ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్ పి.జి.ఈశ్వర్ దాస వెంకట్ దండి విఠల్ బాను చందర్ చెంగల్ జైపాల్ అప్పం సంతోష్,అప్పం శ్రీకాంత్ సంతోష్ జి. వంశీ నవీన్ అరవింద్ చ్యారి నితీష్ నాయక్ ప్రవీణ్ భరత్ రమేష్ క్రిష్ణ వంశి క్రిష్ణ గురు పాదం భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పట్టణంలోని పలు కాలనీలో వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి

-మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్



జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 31(తెలంగాణ పత్రిక) :

జహిరాబాద్ పట్టణం లోని పలు కాలనిల్లో గణేష్ ఉత్సవ కమిటీ వారీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు అనంతరం వారిని ఉత్సవ కమిటీ నిర్వహకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ప్రతాప్ రెడ్డి కౌన్సిలర్లు యునూస్ రాములు నేత జహంగీర్,కాశీనాథ్,మాజీ యం.పి.టి.సిలు నాగిశెట్టి మల్లారెడ్డి మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి సీనియర్ నాయకులు అశ్విన్ పాటిల్ నథానెయల్ జి కిరణ్ కుమార్ గౌడ్ హర్షద్ పటేల్ నర్సింహా యాదవ్ మల్లికార్జున్ రాజు నాయక్ నరేష్ బబ్లూ ఇమామ్ పటేల్ సునీల్ జహీర్ అరబ్బీ జగదీశ్ గుప్తా అక్రమ్ పాండు యాదవ్ మోహీన్ పవన్ యాదవ్ సుధాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ యన్ యస్ యూ ఐ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ఘన స్వాగతంపలికిన

-జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 31(తెలంగాణ పత్రిక)



ఈ రోజు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ప్రతిపక్ష ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి ఘన స్వాగతం లభించింది జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారు ఇతర ఎంపీలూ మల్లు రవి బలరాం నాయక్ రాజ సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ప్రోటోకాల్ చైర్మన్ హరకర వేణుగోపాల్ కార్పొరేషన్ చైర్మన్ ఫెయిమ్ కలిసి ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, ఓటాయి ఆదివాసి ఉద్యోగ సంఘం తరఫున, మృతుడు అలెం పాపయ్య దశదిన కర్మలకు ఆర్థిక సహాయంగా, ఎంచగూడెం దొర పటేల్ ల కుల పెద్దల సమక్షంలో, వాసం సమ్మక్క కు పదివేల ఐదు వందల రూపాయలు అందజేశారు. వారి కుటుంబానికి ఓటాయి ఆదివాసీ ఉద్యోగ సంఘం తరఫున, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు మేము ఉన్నామంటూ ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ధనసరి సాంబయ్య, ధనసరి కృష్ణ మూర్తి, ధనుసరి అంజయ్య, దనసరి రమేష్, గట్టి సత్యనారాయణ, గట్టి శోభన్, ధనసరి ప్రసాద్, దనసరి లక్ష్మణ్ కుమార్, ధనసరి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకొనుటకు ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుంది

-ఎమ్మెల్సీ విజయశాంతి

కామారెడ్డి, ఆగష్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో వరద ముంపుకు గురైన బాధితులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని శాస మండలి సభ్యురాలు సినీనటి విజయశాంతి అన్నారు ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ముంపు కాలనీలను ఆమె స్వయంగా కలెక్టర్ తో కలిసి పర్యటించి వారి బాధలను తెలుసుకున్నారు సర్వం కోల్పోయామని, ప్రాణాలతో బయట పడ్డామని చెప్పుకున్నారు. తమ విలువైన వస్తువులు, సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు తడిసి ముద్దయ్యాయన్నారు. వరదల సమయంలో డాబాలు, ట్యాంకులపై ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నామని ఆవేదన వెలిబుచ్చారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం ఆదుకుంటుందని విజయశాంతి బాధిత కుటుంబాలను ఓదార్చారు. జీఆర్ కాలనీలో దాదాపు రెండు గంటల పాటు విజయశాంతి పర్యటించారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్?ను వరద నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందిస్తున్న వసతులు, సహాయంపై ఆరా తీశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడారు.

**అత్యధిక ప్యాకేజీ ఇవ్వాలని కోరతాం**

2018 ఎన్నికల సమయంలో కామారెడ్డికి ప్రచారం నిమిత్తం వచ్చానని, అప్పుడున్న కామారెడ్డి, ఇప్పుడున్న కామారెడ్డిని చూస్తే బాధేస్తుందని ఎమ్మెల్సీ విజయశాంతి తెలిపారు. ఒక్కో ఆడబిడ్డ వారి పరిస్థితి చెబుతుంటే ఏం మాట్లాడాలో అర్థం కాలేదన్నారు. కాలనీ వాసుల పరిస్థితి చూసి కన్నీళ్లు వచ్చాయన్నారు. ఈ పరిణామం ఎవరూ ఊహించనిదని పేర్కొన్నారు. ప్రజల బాధ కళ్లారా చూశాక వారు అనుకున్న దానికన్నా ఎక్కువే ప్రభుత్వం ఇచ్చేలా చూస్తామన్నారు. ప్రజలు ఇంతలా అల్లాడుతుంటే బీజేపీ ఏం చేస్తోందని విజయశాంతి ప్రశ్నించారు.

**కేంద్రం కూడా స్పందించాల్సింది..**

తెలంగాణలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలను ఇక్కడి ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో కేంద్రమే ముందుకు వచ్చి నష్టపరిహారం ఇస్తామని చెప్పాల్సిందని విజయశాంతి పేర్కొన్నారు. బీజేపీ ప్రతినిధులను ప్రజలు గెలిపించింది జాలీగా కూర్చోవడానికి కాదని ఫైర్ అయ్యారు. స్థానిక ఎమ్మెల్యే తమకు ఇప్పటివరకు కనిపించలేదని కాలనీవాసులు చెబుతున్నారన్నారు.

## పద్మశాలి సంఘం పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మాజీ అధ్యక్ష దంపతులు

-గణనాథుని ఆరాధనతో మార్మోగిన పూజా స్థలం

కొడిమ్యాల, ఆగస్టు 30 . తెలంగాణ పత్రిక.





కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘ భవనంలో వినాయక చవితి సందర్భంగా అధ్యక్షులు అంకం రాజేశం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు చెన్న దేవేందర్ తన కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.దేవేందర్, ఆయన సతీమణి లావణ్య, కుమార్తె పూజిత గణేశుడి పూజలో పాల్గొని ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ పూజలో కుల సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా మండలంలోని పద్మశాలి కుల పెద్దలు, యువతీ యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.పూజా స్థలం మొత్తం గణనాథుని నామస్మరణలతో మార్మోగి భక్తి వాతావరణాన్ని సృష్టించింది. భక్తులు వినాయకుని ఆశీర్వాదాలు తమ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.కార్యక్రమాన్ని స్థానిక పద్మశాలి సంఘ అధ్యక్షులు కార్యవర్గం కులసభ్యులు, యువత కలిసి సమన్వయపరిచి విజయవంతం చేశారు.గణేశ్ నవరాత్రుల నేపథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించినదిగా కుల సభ్యులు గ్రామస్థులు పేర్కొన్నారు.

## కోహిర్ మండలంలోని మద్రి గ్రామంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాజుల పండుగ

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 31(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం లోని కిహీర్ మండలం లోని మాద్రి గ్రామానికి చెందిన మహిళలకు జహిరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా చేతులకు గాజులను వేసి ఇలాంటి సాం0ప్రదాయంతో కుటుంబ అనుబంధం పెంచడం మహిళలందరు సంతోషంతో ఉండాలని ఆకాంక్షించారు ఈ సమావేశంలో శ్రీమతి అస్మా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కావాలి గాజుల చేతులు అంటూ ప్రభుత్వం మహిళల నిమిత్తం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మహిళల అత్యున్నతకు కృషి చేస్తుందన్నారు రానున్న స్థానిక ఎన్నికలలో మహిళలందరూ కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం ఇవ్వాలని కోరుతూ కోహిర్ మండలంలోని అన్ని గ్రామాలలో కమిటీలు పూర్తయ్యాయని ఇంకెవరైన మహిళా కాంగ్రెస్ లో ఆసక్తి ఉన్నవారు చేరాలని కోరారు. ఈ కారి(క్రమంలో రేణుక సురేఖ అనుషమ్మ, పద్మ పెంటమ్మ, శంకరమ్మ, మొగులమ్మ జయమ్మ అంజమ్మ, సువర్ణమ్మ, మానెమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గానికి స్పెషల్ ప్యాకేజీ నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే

కామారెడ్డి, ఆగష్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అసెంబ్లీ సమావేశాల ప్రారంభ సందర్భంలో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తోభేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని భారీ వర్షాలు, వరదలు తాకిన విధానం, వాటి కారణంగా వచ్చిన నష్టం గురించి – ప్రస్తుత పరిస్థులు గురుంచి సీఎం కి వివరించారు. ముఖ్యంగా వరదల వల్ల రైతులకు వచ్చిన పంట నష్టం వివరించి, నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. రోడ్లు, బ్రిడ్జిలు, చెరువులు ధ్వంసమైన ప్రాంతాలకు పునర్నిర్మాణ పనుల కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. 103 సంవత్సరాల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్ట్ మరమ్మతుల కోసం తగిన నిధుల్ని మంజూరు చేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో భారీ వర్షాలు మరియు వరదల కారణంగా ధ్వంసమైన గృహాలకు 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా నూతన గృహాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగింది ఈ సందర్భంగా సీఎం శ్రీ రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం వరదల వల్ల ఎదురైన పరిస్థితులపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్పందిస్తుందని, అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాలు మరియు వరదల పరిస్థితుల్లో ఎల్లారెడ్డి ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, అధికారులు సహాయ బృందాలతో సమన్వయం కొనసాగించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. వరదల్లో ఇరుక్కున్న ప్రజలను సురక్షితంగా బయటకు రప్పించడంలో ఆయన పాత్ర కీలకమైందని సీఎం పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ప్రజలతోపాటు నిలిచిన ప్రభుత్వ అధికారులను కాంగ్రెస్ పార్టీ నాయకులను సీఎం అభినందించారు.

## పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక



పినపాక, ఆగష్టు 31(తెలంగాణ పత్రిక)

జిల్లా పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల మణుగూరు సమితిని జిల్లా అధ్యక్షులు పులి కంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. మణుగూరు సమితి అధ్యక్షులుగా ఎస్.కె ముసుబ్, ప్రధాన కార్యదర్శిగా తోకల వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులుగా బాలు, సహ కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా వరలక్ష్మి, ఓ ఆప్షన్ సభ్యులుగా కుర్షిత ఖాన్ ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి తోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగుల సమస్య సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మణుగూరు సమేత పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న నాలుగో తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు సాధన కోసం ప్రత్యేక సమావేశం త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి సేవలు మరువలేనివి

-డీ టీ డీ ఓ జనార్దన్

లక్షెట్టిపేట, ఆగష్టు31( తెలంగాణ పత్రిక ):



మల్లారెడ్డి సేవలు మరువలేనివని డీ టీ డీ ఓ జనార్దన్ అన్నారు.ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహ సంక్షేమాధికారి మల్లారెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ మల్లారెడ్డి ఎంతో బాధ్యతగా విధులు నిర్వర్తించడన్నారు.గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి, సంక్షేమానికి హెచ్ డబ్ల్యూ ఓ కీలక పాత్ర వహించాల్సి ఉంటుందన్నారు.ఎన్నో ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత మల్లా రెడ్డి కి దక్కుతుందన్నారు.ఇప్పటి వార్డెన్స్ కు మల్లా రెడ్డి ఆదర్శం గా నిలిచారన్నారు. అంతకుముందు పలువురు వక్తలు మల్లా రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం పలువురు మల్లారెడ్డి దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వసతి సంక్షేమాధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 31:

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గం లోని కొల కాలనీలలో ముఖ్యతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గణనాథుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గాజులరామారం డివిజన్ మహాదేవపురం, షిరిడిహిల్స్, బాలయ్య నగర్, వైఎస్ఆర్ అపార్టుమెంట్, సాంస్కృతి ఎంక్లేవ్ డివిజన్ జగద్గిరిగుట్టలో కెకెఎం ట్రస్ట్ చైర్మన్,కాంటెస్ట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ గణపతి మండపాల



వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ని అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు భక్తి, శ్రద్ధలతో నవరాత్రులు పూజలు చేసి గణనాథుడి ఆశీస్సులు పొందాలని కోరారు. గణనాథుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు సిఎచ్ బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాధాకృష్ణ, ప్రసాద్, సత్య, నరేష్ గౌడ్, యాదవరావు, నాగేష్, అరుణ్, అభిలాష్ గౌడ్, గురువారెడ్డి, పవన్, సుజీత్ రెడ్డి, యామ్ పాటు తదితరులు పాల్గొన్నారు.

# నాలాల అక్రమణాలతోనే ప్రజలకు వరద కష్టాలు

**-అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలి**

కామారెడ్డి ,ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిజాంసాగర్ చౌరస్తా రహదారిలో మేధావులు విలేకరులతో మాట్లాడారు. మాస్టర్ ప్లాన్?లో ఉన్న విధంగా 40 ఫీట్ల రోడ్డు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం సందర్శించి 40 ఫీట్ల నాలాలలో ఎలాంటి ఆక్రమణలు జరిగాయో చూడాలని కోరారు. వర్షాలు పడ్డప్పుడు మాత్రమే స్పందించే యంత్రాంగం దీనికి కారకులైన వారి పైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పట్టణ వాసులు వాపోయారు. ప్రత్యక్ష నిదర్శనంగా నాలాపైన పెద్ద పెద్ద భవనాలు



కట్టినట్టుగా కనిపిస్తున్నప్పటికీ ఆ వైపు తొంగి చూడటానికే అధికార యంత్రాంగం భయభ్రాంతులకు గురవుతోందన్నారు. కోట్లాది రూపాయల ఆస్తి నష్టానికి ప్రత్యక్ష, పరోక్ష కారకులు అధికార యంత్రాంగమేనని పట్టణవాసులు ఆరోపించారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో మాస్టర్ ప్లాన్ లో ఉన్న విధంగా నాలాలను సరిచేయాలన్నారు. నాలాలను ఆక్రమించిన వారి భవనాలను తొలగిస్తే కామారెడ్డికి ముప్పు రాకుండా ఉంటుందన్నారు. బాలు, ముత్యపు చక్రపాణి, కస్వ రమేష్, గంప ప్రసాద్, కృష్ణమూర్తి, రాజశేఖర్ తదితరులున్నారు.

# వెలమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):

లోకేశ్వరం మండల కేంద్రంలో ఆదివారం వెలమ సంఘం ఆధ్వర్యంలో రావూస్ యూత్ గణేష్ మండపం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ ఎముకల వైద్య నిపుణుడు అరుణ్ రెడ్డి మరియు బృందంతో వచ్చి మండల ప్రజలకు వారి అమూల్యమైన సేవలను అందించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు తరలి వచ్చారు. బీపీ, షుగర్, నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పులు, జ్వరం, దగ్గు,తలనొప్పి, కడుపునొప్పి,ఆయాసం, రక్తహీనత వంటి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి తేజస్ డిఫెన్స్



అకాడమీ సౌజన్యంతో ఉచిత మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన మండల ప్రజలకు నిర్మల్ పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త దివ్య గార్డెన్స్ యజమాని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం తాము పిలవగానే మండల కేంద్రానికి విచ్చేసి తమ సేవలను అందించిన వైద్య



బృందానికి వెలమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా.కావ్యరెడ్డి, డా.రోషిని,డా.శృతి,డా.అమరే శ్వర్,డా.అరుణ్ రెడ్డి,డా.రణీత్ కుమార్,డా.శశాంక్ రెడ్డి, డా.సాయికృష్ణ, డా.వెంకటరమణ, వైద్య సిబ్బంది మరియు వెలమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ భద్రత కోసం గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు - పోలీసు శాఖ సూచన



**-స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కొడిమ్యాల,నాచుపల్లి, చెప్యాల గ్రామాల గణేష్ మండప నిర్వాహకులు**

**-యువతకు పోలీస్ శాఖ అభినందనలు**

కొడిమ్యాల, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరిపేందుకు జగిత్యాల ఎస్పీ నేతృత్వంలో జిల్లాలోని అన్ని గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలుగా సీసీ టీవీ కెమెరాల ఏర్పాటును తప్పనిసరి చేశారు.ఈ మేరకు ఎస్పీ, డీఎస్పీ, సీఐలు మండలాల్లోని మండప నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు.కొడిమ్యాల మండలంలోని చెప్యాల, నాచుపల్లి, పుడూర్, రామకృష్ణపూర్, నల్గొండ, తిప్పయ్యపల్లి, హిమ్మత్



రావుపేట తదితర గ్రామాల్లో గణేష్ మండప నిర్వాహకులతో సమావేశమై భద్రతా చర్చలు నిర్వహించారు.మండపాల వద్ద కాకుండా, గ్రామంలోని కీలక కూడళ్లలోనైనా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సూచనలపై స్పందించిన కొడిమ్యాల, నాచుపల్లి, చెప్యాల గ్రామాల గణేష్ మండప నిర్వాహకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తమ సొంత నిధులతో సీసీ కెమెరాల ఏర్పాటుకు నడుం బిగించారు. గ్రామ అభివృద్ధికి, భద్రతకు ఇది కీలకమైన చర్యగా పోలీసులు కొనియాడుతున్నారు.ఈ సందర్భంగా కొడిమ్యాల ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ, “ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులకూ సమానంగా పని చేస్తుంది. గ్రామ భద్రతకు ఇది గొప్ప దోహదం



చేస్తుంది. ప్రజలు చూపుతున్న సహకారం అభినందనీయం” అని తెలిపారు.గణేష్ చతుర్థి తర్వాత మండలంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వివరాలు, మండపాల సంఖ్యలు, విరాళాల వివరాలు పోలీస్ శాఖ అధికారికంగా ప్రకటించనుంది.ఈ మహోన్నత కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేసేందుకు స్థానిక పత్రికల విలేకరులు కూడా తమ వంతుగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు సహకరించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.ఈ సదుద్దేశానికి తోడ్పడిన యువత, గ్రామస్తులకు పోలీస్ శాఖ తరఫున ప్రత్యేకంగా శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలిపినట్లు కొడిమ్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు.

# పెన్షన్లు పెంచకుంటే ప్రభుత్వంపై పోరాటం



**-జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు.**

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 31

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆసరా, ఒంటరి మహిళలు,వికలాంగుల పెన్షన్లు పెంచకుంటే మాత్రం ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వికలాంగుల హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు అన్నారు. దండోరా జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నందం, ఎంఆర్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షులు పల్లెపాటి మాధవి, వీఎచ్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షులు స్వరూపతో కలిసి ఆదివారం వీఎచ్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు బాసంపల్లి స్వామిగౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల ఇంచార్జి పల్లెపాటి మాధవి మాట్లాడుతూ ఎన్నికలలో వికలాంగులకు పెన్షన్ల పెంపు హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కి 20 నెలలు కావసున్న ఇంతవరకు అమలు చేయకపోవడం దారుణమని ఆమె మండిపడ్డారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుకూలంగా, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పెంపును ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఆమె సూచించారు. చేద్దాం.. చూద్దాం అంటూ ప్రభుత్వం కాలయాపన చేస్తే ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల సంఘం నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టడం ఖాయమని ఆమె హెచ్చరించారు. ఏది ఏమైనా, ప్రభుత్వం మెడలు వంచైనా సరే వికలాంగుల పెన్షన్లు పెంపును సాధించి తీరుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కుమ్మరి కుమార్, కోశాధికారి సందిగల్ల భూమయ్య, మహిళా అధ్యక్షులు స్వరూప, మండల అధ్యక్షులు స్వామిగౌడ్,కౌడిపల్లి గొల్ల మల్లేష్, చెంది గువ్వల కుమార్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్,పాంబండ ఎర్పుల మైసయ్య, జానకీ, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గం సిఆర్ఆర్ కింద బిటి రోడ్స్ మంజూరు,

**- పేరువంచ గ్రామానికి 7 కోట్లు బిటి రోడ్ మంజూరు,**

**70 సంవత్సరాల గ్రామ ప్రజల రైతుల చిరకాల కోరిక కి నేడు మోక్షం,**

**సుమారు 3000 ఎకరాల రైతు పంట పొలాలకి మధ్యలో బిటి రోడ్డు అనందంలో రైతులు,**



కల్లూరు, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని పేరువంచ టు కుప్పెనకుంట్ల రూ. 7 కోట్లు, నారాయణపురం కొత్త నారాయణపురం ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ రూ. 2 కోట్లు నారాయణపురంలో నారాయణపురం టూ పేరువంచ గ్రామం రూ. 2 కోట్లు, నారాయణపురంలో నారాయపురం టూ కోర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్ టూ రామకృష్ణపురం రూ 4 కోట్లు మొత్తం రూ 15 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి, రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, పంచాయతీ రాజు మంత్రి సీతక్క కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి,రాష్ట్ర నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గ్రామ నాయకులు, ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

దుబ్బాక, ఆగస్టు31(తెలంగాణ పత్రిక):



విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన తొగుట మండలం చందాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చందాపూర్ గ్రామానికి చెందిన చంద నర్సయ్య వాగు పెద్ద మత్తడి వద్ద పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి మోటార్ అన్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విపత్కర పరిస్థితిలో రాజకీయమా?

**-కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**

కామారెడ్డి, ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రకృతి విపత్తు వల్ల రైతులతో పాటు, ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొని, ఎన్నో రకాలుగా నష్టాన్ని చవిచూసిన వారికి మనోధైర్యాన్ని అందించి, వెన్నంటి ఉండవలసిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వారిపై రాజకీయం చేయడం సరైనది కాదని ఆదివారం కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చైనా నుండి రావలసిన యూరియా రాకపోవడంతో కొంత ఇబ్బందులు ఉన్నాయని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ప్రకృతి విపత్తు వల్ల యూరియా సరఫరాకు కొంత ఆలస్యం కావడం జరిగింది. రాత్రి, పగలు అనకుండా సొసైటీ వ్యవస్థ రైతులకు యూరియా అందించాలని కష్టపడి రాత్రివేళ అందిస్తే ప్రతిపక్షాలు రాజకీయం చేయడం సరైనది కాదని పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రామారెడ్డి లో కూడా చెప్పుల లైను పెట్టి రైతులు రసాయన ఎరువులు తీసుకున్న సందర్భాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఏది ఏమైనా రైతులకు యూరియా సరఫరా కొంతమేరకు ఆలస్యమైన పూర్తిస్థాయిలో సరఫరా చేసే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటాయి. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి కానీ, రైతులను రెచ్చగొట్టి, వారిని ఇబ్బందుల పాలు చేయవద్దని సూచించారు.

# గణపతి విగ్రహాల వద్ద ఝాన్సీ రెడ్డి ఘనంగా ప్రత్యేక పూజలు



దేవరుప్పుల, ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం పిసిసి ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీరెడ్డి గణేష్ మండపాల వద్ద నెలకొల్పిన విఘ్నేశ్వరుడి విగ్రహాలకు ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్దమడూరు, ధరావత్ తండా, సీతారాంపురం, కామారెడ్డి గూడెం, దేవరుప్పుల గ్రామాలలో ఆమె పర్యటించారు. ఆయా గ్రామాలలో నెలకొల్పిన గణేశుడు మండపాల వద్ద గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, విజయ డైరీ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, నాయకులు తోటకూరి పాండు కృష్ణ, రెడ్డి రాజుల రమేష్, నాగరాజు, ఉప్పల సురేష్ బాబు, ఓడ పెళ్లి రవీందర్ బోనగిరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఆపద్బాంధవుడు.
## కొప్పు రామకృష్ణ నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు





నేరేడుచర్ల ఆగస్టు 31 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో వైష్ణవి రైస్ మిల్ పక్కన ఎర్రటి ఎండలో వృద్ధురాలు రోడ్డు పక్కన చెట్లలో కూర్చొని దారి తెలియక అటు ఇటు తిరుగుతూ అల్లాడిపోతున్న ఆ వృద్ధురాలు ను రోడ్డు పక్కనుండి వెళుతున్న వ్యక్తి కొప్పు రామకృష్ణ విషయాన్ని గమనించి ఆమె దగ్గరకు వెళ్లి వివరాలు కనుక్కొని ఆమె ఊరు రామగిరి అని తెలుసుకొని తన సొంత ఖర్చుతో ఆటోలో తీసుకువెళ్లి రామగిరి ఆమె సొంత ఇంట్లో తీసుకువెళ్లి దింపి రావడం జరిగింది. ఆయన చేసిన మంచి పనికి అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న

-రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు

శివంపేట/తెలంగాణ పత్రిక 31



మెదక్ జిల్లా. శివంపేట మండల మున్నూరుకాపు సమాజాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కల్లూరి హనుమంత్ రావు శివంపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు శివంపేట మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి, స్వయంగా గణపతి మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంఘ సభ్యులు, యువత, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర మున్నారు కాపు సంఘం ఉపాధ్యక్షులు హనుమంత్ రావు గారికి ఘన స్వాగతం పలికారు.

## చెట్ల పొదల్లో అప్పుడే పుట్టిన మగ శిశువు

మునగాల : ఆగస్టు 31 (తెలంగాణ పత్రిక)



అప్పుడే పుట్టిన మగ శిశువును కన్న తల్లి కనికరం లేకుండా కర్కశంగా చెట్ల పొదల్లో వదిలేసిన సంఘటన. ఆదివారం మునగాల మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామంలోని వడ్డెర కాలనీలో ఓ ఇంటి వద్ద చెట్ల పొదల్లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన పసికందును వదిలేసి వెళ్లారు. చుట్టుపక్కల ఇండ్ల వారు శిశువు ఏడుపును విని శిశువు దగ్గరకు వెళ్లి చూసి మట్టి పట్టి ఉండటాన్ని గమనించి వెంటనే స్థానిక ఆర్ఎంపి సహాయంతో ప్రథమ చికిత్స అందిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గురువుకు ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

కామారెడ్డి ,ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో ఉద్యోగ విరమణ సందర్భంగా ఉపాధ్యాయునికి ఆదివారం పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు విద్యార్థులు 36 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి వారికి మార్గదర్శకులుగా నిలిచి విద్యారంగంలో అంకితభావంతో సేవలు అందించి ఆదివారం ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఏశాల సత్య నారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించారు.

## ఘనంగా కుంకుమ పూజ




ఆగస్టు 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జిల్లా కేంద్రంలో ఆర్టీసీ కాలనీలో నెలకొల్పిన గణేశుని విగ్రహం వద్ద ఆదివారం కుంకుమ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విఘ్నాలను తొలగించే వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్సాని. పద్మ నాగరాజు, గోనె. రజిత సతీష్, మద్దెల. కళమ్మ మల్లయ్య, ఏనిగె. నవ్య సంతోష్, మమత గణేష్,దంపతులు మరియు ఉపేందర్, శివారెడ్డి, సంతోష్, సాయి కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.భక్తులందరికీ ఆచార్యులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# కాంగ్రెస్ పేదల ప్రజా ప్రభుత్వం

-తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఇందిరమ్మ ఇల్లు పేదోడి కల కాంగ్రెస్ పార్టీ బరోసా ప్రజలతో మేము..

చిగురుమామిడి,ఆగస్టు31 (తెలంగాణ పత్రిక):



చిగురుమామిడి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండాపూర్,ఉల్లంపల్లి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడియాల సుధాకర్ రెడ్డి ఉల్లంపల్లి కాశవేణి శివకుమార్ వీళ్ళ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అంగన్వాడీలు స్కూల్ కిచెన్ షెడ్లు అదనపు భవనాలు,సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి కుత్బుద్దీన్,మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్ ,అందే సురేష్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే మేకల పరిశరాములు ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి షాబోద్దీన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వంగ కనకయ్య, వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, సందబోయిన సంపత్ యాదవ్,ఎలగందుల లక్ష్మణ్ , రమణయ్య, ఏంట్రా అనిల్, రాజయ్య ,తాజా మాజీ ప్రతినిధులు వంగర మల్లేశం, సుద్దాల ప్రవీణ్, మండల సీనియర్ నాయకులు, వడియాల సంతోష్ రెడ్డి, గజ్జల రాములు, కవ్వంపల్లి సంజీవ్, మార్కరాజు,పోలు శ్రీనివాస్, బొమ్మగాని వెంకటేశ్వర్లు,జైపాల్ రెడ్డి,కొండల్ రెడ్డి , సత్యనారాయణ, రాజు,ఠాగూర్ దిలీప్ సింగ్ ,సంపతి , బోల్రా కుమార్ యాదవ్,యాదగిరి యాదవ్ , మురగాల ఐలయ్య,మండల యువజన నాయకులు గొట్టే రఘుబాబు బోయిని ప్రశాంత్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు,మాతంగి సతీష్ గ్రామ సోషల్ మీడియా వడియాల సందీప్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూబీ ఫంక్షన్ హాల్లో అవార్డు కమిటీ కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 31




జగిత్యాల పట్టణంలోని రూబీ ఫంక్షన్ హాల్ లో అమరత్ మిలాత్ ఈ ఇస్లామియా ఎడ్యుకేషన్ కమిటీ జగిత్యాల మిలాద్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను విద్య ఉద్యోగ అవకాశాలలో ముందుకు తీసుకెళ్లాలి.మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి.విద్య లేని మహిళలు బయటకు వచ్చి పని చేసుకోలేని వారికి ఇంటి వద్దనే ఇలాంటి ఉపాధిని కల్పిస్తమనే ఆలోచన చేయాలి.జగిత్యాల పట్టణంలో 8 మైనార్టీ స్కూల్స్ ఏర్పాటు చేశాను వాటి అన్నిటికి సొంత భవనాలు నిర్మించను జగిత్యాల పట్టణంలో స్వంత భావనాలలో విద్య బోధనను అందింపచేసుకోగలుగుతున్నాం స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ మతపరమైనది కాదు రాజకీయ పార్టీలు కొన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయి.కొన్ని రాజకీయ పార్టీలు ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని మాట్లాడుతున్నారు కానీ ముస్లింలకు 4 శాతం, నూతనంగా వచ్చేది 1.8 కలిపితే కేవలం 5.8 శాతం మాత్రమే వస్తుంది అని అన్నారు.అందులో కూడా గ్రామాలలో ముస్లింలు సర్పంచ్ గా ఎంపీటీసీగా ఉన్నది నేను చూడలేదు.విద్య ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే మాత్రమే ముస్లిములకు 5.8 శాతం రిజర్వేషన్ వస్తుందని అన్నారు. జగిత్యాల పట్టణ అన్ని మతాల వారికి అన్ని కులాల వారికి అందుబాటులో ఉంటానని పేదల అభ్యున్నతికి ఎల్లప్పుడూ సేవ చేస్తానని అన్నారు

## సౌజన్య కాలనీ వినాయకుని సందర్శించిన

-మర్రి లక్ష్మారెడ్డి,మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్31 తెలంగాణ పత్రిక :




వినాయక నవరాత్రులు పురస్కరించు కొని న్యూ బోయిన్ పల్లి సౌజన్య కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సౌజన్య కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మర్రి లక్ష్మారెడ్డి,మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సౌజన్య కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎల్ ఎన్ ఎల్ రెడ్డి,రాయల కుమార్, సుభాష్ రెడ్డి,నరేందర్ రెడ్డి,శివారెడ్డి,వెంకటేష్ గౌడ్,నూతి శ్రీనివాస్,గూడా శ్రీనివాస్ రెడ్డి, సునీల్ రెడ్డి,సంతోష్,పూర్ణ చందర్ రావు, వివేక్,రాము తదితరులు పాల్గొన్నారు..

## కరీంనగర్ డెయిరీ పాడి రైతులకు నగదు ప్రోత్సాహకం

ఇల్లంతకుంట ఆగస్టు 31 తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని అనంతారం, ఓబులాపూర్, వేల్జి పూర్, గుడెపుపల్లి ,వల్లపట్ల ,కంది కట్కూర్, వంతడుపుల, రంగం పేట గాలిపల్లి, తాళ్ల పల్లి, పత్తికుంట పల్లి, రేపాక, సోమారం పేట ఇల్లంతకుంట, పెద్దలింగాపూర్. గ్రామాలకు చెందిన కరీంనగర్ డెయిరీ పాడి రైతులకు డెయిరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా నగదు ప్రోత్సాహకం అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అగ్రహారం మేనేజర్ జి.రవీందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతి కోసం కరీంనగర్ డెయిరీ పలు సంక్షేమ పథకాలు అందిస్తుందని దానిలో భాగంగా మేలు రకమైన సంకరజాతి పశువుల నుండి వచ్చిన సార్టడ్ సెమన్ ద్వారా పుట్టిన ఆడ దూడలకు 135 మంది రైతులకు ఒక్క పాడి రైతుకి 50 కిలోల దూడల దాన,500 చొప్పున వివిధ గ్రామాలకు చెందిన పాడి రైతులకు 67,500 రూపాయలు నగదు అలాగే పాడి రైతు భరోసా స్కీంలో చేరిన పిల్లలకు స్కాలర్ షిప్ 29 మంది విద్యార్థులకు గాను ఒక్కరికి 800 రూపాయల చొప్పున 23,200 రూపాయలు,బహువార్షిక పశు గ్రాసం సాగు చేసుకున్న 36 మంది పాడి రైతులకు 61500 పారితోషకం అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.సి.సి అసిస్టెంట్ మేనేజర్ రాజిరెడ్డి,రూట్ సూపర్వైజర్లు సి.హెచ్ వెంకట్ రాంరెడ్డి,కత్తి బాలయ్య,గుర్రం సతీష్ రెడ్డి,వెటర్నరీ అసిస్టెంట్లు ఎం.డి ఆరిఫ్,ఎం.వంశి,బి.సి.యు ఇల్లంతకుంట పరిది లోని వివిధ గ్రామాల అధ్యక్షులు,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని శోభాయాత్ర

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 31



ఖమ్మం నగరంలోని శ్రీరామ్ నగర్ రోడ్ నెంబం-5లో బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శోభాయాత్ర కార్యక్రమం వైభవంగా జరిగింది. గణనాథుడి నామస్మరణతో ప్రాంతమంతా భక్తి వాతావరణం నెలకొంది. శోభాయాత్రలో భక్తులు పాల్గొని గణపతి బప్పా మోరియా నినాదాలతో ఊరంతా మార్మోగించారు. డప్పులు, డీజే సాంగ్స్, నృత్యాలతో యువత ఉత్సాహంగా అలరించారు. మహిళలు, చిన్నారులు శోభాయాత్రలో ఆటపాటలతో నృత్యాలు అలరించారు. ప్రయాణమంతా భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతులు సమర్పించారు. రోడ్డు పక్కన స్థానికులు గణపయ్యకు నైవేద్యాలు సమర్పిస్తూ భక్తులపై పూల వర్షం కురిపించారు. శోభాయాత్ర ముగింపుని పురస్కరించుకుని ఉత్సవ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణను నిర్వహించి భక్తులకు అందించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ, “ప్రతి సంవత్సరం శ్రద్ధాభక్తులతో గణనాథుడి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతోంది. ఈ సారి ప్రజలంతా అద్భుతంగా సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు” అని తెలిపారు.

## ఉత్సహంతో యెల్లో డే వేడుకలు



ఇల్లంతకుంట ఆగస్టు 31 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ ప్రైమరీ స్కూల్ యెల్లో డే ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. పసుపు రంగు బెలూన్లు, పువ్వులు, చిత్రాలతో తరగతి గదులు అలంకరించబడ్డాయి.విద్యార్థులు పసుపు రంగు పండ్లు, కూరగాయలు, పూలతో చేసిన నమూనాలను ప్రదర్శించారు. చిన్నారులు పాటలు పాడి, నృత్యాలు చేసి కార్యక్రమాన్ని ఆనందభరితంగా మార్చారు. ఉపాధ్యాయులు పసుపు రంగు ప్రాధాన్యత, అది సూర్యుడు, శక్తి, ఉత్సాహానికి ప్రతీక అని విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, థెరిస్సా, లావణ్య, షాలు, చిన్మాయ్, సంధ్య, స్వప్న, ప్రీతి లు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com